సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం | 24 ఆగస్టు 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 304
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం శుద్ధ పాడ్యమి ఉ.11.12 వరకు, పుబ్బ రా.2.34 వరకు వర్జ్యం ఉ.9.58 నుంచి 11.38 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.46 నుంచి 5.37 వరకు

# భారత్‌తో సమస్య ఉంటే ఉత్పత్తులు కొనకండి



- అమెరికా సుంకాల బెదిరింపులపై స్పందించిన జైశంకర్
- దేశప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు ఉంటాయని వెల్లడి
- గతంలో ఇలా ఏ అమెరికా అధ్యక్షుడిని చూడలేదు
- రష్యాతో వాణిజ్యం పెంచుకుంటామని స్పష్టీకరణ

వివరాలు-6లో

# అమెరికాకు పోస్టల్ సేవలను నిలిపివేసిన భారత్



- 25 నుంచి అమలులోకి
- అమెరికా కొత్త కస్టమ్స్ నిబంధనలే ఈ నిర్ణయానికి ప్రధాన కారణం
- ఉత్తరాలు, 100 డాలర్లలోపు విలువైన గిఫ్ట్‌లకు మినహాయింపు
- ఇప్పటికే బుక్ చేసుకున్న వారికి పోస్టేజ్ రీఫండ్ ఇస్తామన్న తపాలా శాఖ

వివరాలు-6లో

## భారత్ ఆకాంక్షలకు
# రెక్కలనివ్వండి

## యువతకు ప్రధాని పిలుపు



6 లో

- దైనందిన జీవితాలను మార్చడంలో అంతరిక్ష సాంకేతికత గొప్ప భూమిక
- భారత్ సాధించిన విజయాలతో ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో మనకు ఓ ప్రత్యేక స్థానం
- ఏటా 50 రాకెట్లను ప్రయోగించే స్థాయికి చేరుకోవడానికి వీలుగా ప్రణాళికలు చేయాలి
- వ్యవసాయ పథకాలకు ఉపగ్రహ ఆధారిత అంచనాలు జరగాలి
- నేషనల్ స్పేస్‌డేలో విద్యార్థులు, శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించిన మోడీ

## 40 పేజీల తీర్పును
# షా చదవాలి



- సల్వాజుడుం తీర్పుపై షా వ్యాఖ్యలను ఖండించిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి
- అది తన వ్యక్తిగత తీర్పు కాదని, సుప్రీం కోర్టు ఇచ్చినదని స్పష్టీకరణ
- దేశంలో రాజ్యాంగం సవాళ్లను, ప్రజాస్వామ్యం ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని ఆందోళన
- ప్రస్తుత ఉపరాష్ట్రపతి ఎన్నికను రెండు భావజాలాల మధ్య పోరుగా వర్ణన

వివరాలు-6లో

## వైసీపీ ఓ
# విషవృక్షం

- మున్సిపల్ కార్మికులకు రూ. కోటి బీమా
- అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత మున్సిపాలిటీలు
- మునిగింది అమరావతి కాదు... వైసీపీ
- దివ్యాంగ పింఛన్లపై అపోహలొద్దు... అర్హులందరికీ ఇస్తాం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం చంద్రబాబు



2 లో

సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## దేశంలో ఏకైక
# మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్

- ధర్మవరంలో ఏర్పాటు
- 22,000 మందికి ఉపాధి అవకాశాలు
- రాజధాని అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తే సహించం
- మంత్రి సత్యకుమార్ యాదవ్



2 లో

దేశంలోనే ఏకైక మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం రామ్‌నగర్ ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనులకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డితో కలసి శంకుస్థాపన చేశారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో
# తగ్గిన సీజనల్ వ్యాధులు



3 లో

- పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి
- బొద్దన్నపల్లిలో వీధులను శుభ్రం చేసి, డ్రైన్లలో పూడిక తీసిన మంత్రి పార్థసారధి

# సొసైటీల వద్ద యూరియా నో స్టాక్ బోర్డులు

- యూరియా కొరతకు సీఎం సమాధానం చెప్పాలి
- బ్లాకులో యూరియా ధర రూ.500
- రైతుల మెడపై కత్తి పెట్టిన కూటమి ప్రభుత్వం
- విజిలెన్స్ దాడులు చేయాలి : వైఎస్ షర్మిల

రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఎందని, దీనిని కొనుగోలు చేయడానికి రైతులు అనేక కష్టాలు పడుతున్నారని ఏపీ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ వైస్ షర్మిలా ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో యూరియా కొరత, రైతులు పడుతున్న బాధలు, బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న పరిస్థితులను ఆమె వివరించారు.



7 లో

## త్వరలో
# చంద్రయాన్-4

- జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వ్యోమగామి శుభాంశు శుక్లా
- ఇది భారత్‌కు స్వర్ణయుగం : ఇస్రో చీఫ్



6 లో

దిల్లీలో జరిగిన జరిగిన జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో ఇస్రో చీఫ్ వి.నారాయణన్, వ్యోమగామి శుభాంశు శుక్లా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ చంద్రయాన్ 4 మిషన్‌ను చేపడుతుందని వి.నారాయణ్ వెల్లడించారు. అందులో వీనస్ ఆర్బిటర్ మిషన్ ఉంటుందని తెలిపారు. అదే సమయంలో అంతరిక్ష పరిశోధనలో మన దేశానికి ప్రస్తుత కాలం స్వర్ణ యుగంగా శుభాంశు శుక్లా అభివర్ణించారు.

## అంతా ఇంతే!




మీకంటే వీడే నయం కష్టపడి టాప్ ర్యాంక్ తెచ్చుకున్నాడు

## ఉత్తరాఖండ్‌లో మరోసారి
# క్లౌడ్ బరస్ట్



6 లో

- పలువురు గల్లంతు
- ముమ్మరంగా సహాయక చర్యలు

ఉత్తరాఖండ్‌ను మరోసారి భారీ వరదలు చుట్టుముట్టాయి. చమోలీ జిల్లాలో ధరలీలో భారీ వర్షం కారణంగా వరదలు సంభవించాయి. దీంతో అనేక నివాసాలను వరద నీరు ముంచెత్తింది. వాహనాలు బురదలో కూరుకుపోయాయి. విద్యాసంస్థలను మూసివేశారు. వరదలు కారణంగా పలువురు గల్లంతైనట్లు తెలుస్తోంది.

## రాష్ట్రానికి వస్తున్న ఎరువులు
# ఏమవుతున్నాయి..?

- దారి మళ్ళిన ఎరువులు మళ్లీ గోడౌన్‌కు చేరాలి
- ఎవరినీ ఉపేక్షించవద్దు
- అక్రమార్కులు దొరికితే కేసులు నమోదు చేయండి
- ఎరువులు అందక ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదు
- వ్యవసాయ మంత్రి, అధికారులను ఆదేశించిన సీఎం
- కేంద్ర పెద్దలను బ్రతిమాలి తెచ్చిన ఎరువులను పక్కదారి పట్టిస్తారా?

రాష్ట్రంలో యూరియా వంటి ఎరువుల కొరత తీవ్రంగా ఉంది. రైతులు ఏరువుల కోసం రోడ్డు ఎక్కుతున్నారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఘోష పెట్టి అక్కడ పెద్దలను బ్రతిమాలి తెచ్చుకున్న యూరియాను పక్కదారి పట్టించడం నేతల ఎవరు? వాళ్ళ లెక్కలు తేల్చాల్సిందే? ఈ విషయంలో చర్యలు తీసుకోండి. అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చే న్నాయుడిని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది.



3 లో

## యువతకు గ్లోబల్ వేదికగా
# యువ సంకల్ప్ 2025

- యువత ప్రతిభను ప్రపంచానికి చూపండి
- క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



2 లో

అంతర్జాతీయ యువ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో యువత కోసం ఒక అద్భుతమైన వేదిక సిద్ధమైంది. యువత ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ యువతను వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా చేసుకొని మన రాష్ట్ర యువతను, కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర యువ సంకల్ప్ 225 పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం తెలిపారు.

# వైసీపీ ఓ విషవృక్షం

**● మున్సిపల్ కార్మికులకు రూ. కోటి బీమా ● అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత మున్సిపాలిటీలు ● వైసీపీ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్ ● మునిగింది అమరావతి కాదు... వైసీపీ ● దివ్యాంగ పింఛన్లపై అపోహలొద్దు... అర్హులందరికీ ఇస్తాం ● స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● సభలో వైసీపీ కుట్రలపై ముఖ్యమంత్రి విసుర్లు**



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వారి ఆరోగ్యాలను పణంగా పెడుతున్న మున్సిపల్ కార్మికుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. కొత్త వేతన అకౌంట్ల ద్వారా రాష్ట్రంలో పని చేస్తున్న 55,686 మంది కార్మికులకు అదనపు ప్రయోజనం చేకూరుస్తున్నామని చెప్పారు. ప్రమాదవశాత్తూ మరణించిన రెగ్యులర్ కార్మికులకు రూ.1 కోటి, ఔట్‌సోర్సింగ్ వర్కర్లకు రూ.20 లక్షల చొప్పున వారి కుటుంబాలకు బీమా సొమ్ము అందజేస్తామని అన్నారు. శాశ్వత వైకల్యం పొందినా ఇంతే మొత్తాన్ని అందిస్తామని ప్రకటించారు. అదేవిధంగా వారి పిల్లలకు రూ. 8 లక్షల వరకు విద్యా సాయం చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వైద్య విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ప్రసంగించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో సీఎం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసిందే కానీ చెత్తను తొలగించలేదు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తతో రాష్ట్రాన్ని చెత్తమయం చేశారు. అక్టోబర్ 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో నూటికి నూరు శాతం చెత్తను తొలగిస్తాం. గ్రామాలు, పట్టణాలే కాదు.. మన ఆలోచనలూ స్వచ్ఛంగా ఉండాలి. మంచి మనసున్న వ్యక్తులు ఉండే తూర్పుగోదావరి జిల్లాలో కూడా గడిచిన ఐదేళ్లలో రౌడీయిజం చేశారు. చెత్త నుంచి సంపద సృష్టించే ఆలోచన చేస్తున్నాం. చెత్త నుంచి కంపోస్ట్ తయారు చేయడం, ప్లాస్టిక్ నియంత్రించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాం. అని ముఖ్యమంత్రి తెలిపారు. వైసీపీ విష ప్రచారాలు, ఫేక్ రాజకీయాలు చేస్తోందని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీ రాజకీయాలు, తప్పుడు విధానాలే సిద్ధాంతంగా వైసీపీ పనిచేస్తోందని ధ్వజమెత్తారు. గడిచిన 10 ఏళ్లలో జరిగిన విష ప్రచారాలను, వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించారు. మేము ప్రజల కోసం మంచి పనులు చేస్తుంటే వైసీపీ విషం చిమ్ముతోంది. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అరాచకాలు సృష్టించి మాపై విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధితో ముందుకెళ్తున్నాం. ఒక్కో ఇటుకా పేర్చుకుంటూ... ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రయాణం చేస్తున్నాం. దేశ, విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకొస్తుంటే రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధికి అడుగడుగునా అడ్డంకి సృష్టిస్తున్నారు. అని ధ్వజమెత్తారు. వైసీపీ చేసిన అత్యంత విష ప్రచారాలైన పది అంశాలను సీఎం వివరించారు. రాష్ట్రంలో ఎలాంటి రాజకీయ పార్టీ ఉందో, వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరే అర్థం చేసుకోవాలని పిలువునిచ్చారు.




**వివేకా హత్య కేసు...**
బాబాయి హత్య అనేది దేశంలోనే క్రిమినల్ పాలిటిక్స్‌కు కేస్ స్టడీ... అవునా, కాదా? తప్పుడు ప్రచారం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందారా లేదా?

**కోడి కత్తి డ్రామా :** ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నాడు కోడి కత్తి డ్రామా ఆడారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆ కేసు ఎటుపోయిందో మీరే చూశారు. దీన్ని మిస్టరీగా మార్చారు.

**గులకరాయి డ్రామా :** సీఎంగా ఉండి గులకరాయితో హత్యాయత్నం అంటూ కట్టు కట్టుకుని ఎన్నికల డ్రామా ఆడారు.

**దయాఫ్రమ్ వాల్ :** అసమర్థతో, నిర్లక్ష్యంతో, అహంకారంతో పోలవరం ప్రాజెక్టు దయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి కారణమై... ఆ నెపాన్ని మాపైనే నెట్టారు.

**పింఛన్ల నిలిపివేత :** 2024 ఎన్నికల సమయంలో వాలంటీర్లతో పింఛన్లు ఇవ్వొద్దంటే ఏకంగా ఇంటికి వెళ్లి పింఛను ఇవ్వడమే ఆపేశారు. అక్కడికి రా.. ఇక్కడికి రా.. అంటూ వాళ్ల రాజకీయం కోసం వృద్ధులను ఎర్రటి ఎండలో తిప్పారు. 16 మంది వృద్ధుల ప్రాణాలు తీసి... దానికి చంద్రబాబు కారణం అని సొంత మీడియా ద్వారా ఊదర గొట్టారు.

**సింగయ్య మృతి :** 2024 ఎన్నికల తీర్పు తరువాతా వాళ్లు మారలేదు. పరామర్శల పేరుతో యాత్రలు చేస్తున్నారు. ఈ రాజకీయ ఉనికి యాత్రల కోసం అమానుషంగా తమ వెహికల్‌తో తొక్కించి సింగయ్య అనే కార్యకర్త ఉసురు తీశారు. వీడియో బయటపడే వరకు అసలు ఏం జరిగిందనే విషయాన్ని దాచిపెట్టారు. వీడియో బయటిక వచ్చాక.. సింగయ్య భార్యను ప్రలోభపెట్టి... అంబులెన్సులో చంపేశారని మన పైనే విమర్శలు చేయించారంటే వాళ్లు ఏ స్థాయి క్రిమినల్స్ అనేది అర్థం చేసుకోవాలి.

**మునిగింది రాజధాని కాదు...వైసీపీ :** రాజధాని అమరావతిపై ఎప్పుడూ విషం కక్కే వైసీపీ... అమరావతి మునిగింది అంటూ తప్పుడు ప్రచారం చేస్తోంది. అమరావతిపై విషం చిమ్మాలనే ప్రయత్నంలో రాష్ట్ర బ్రాండ్ ను కూడా దెబ్బ తీస్తున్నారు. రాజధాని మునగలేదు... విష ప్రచారంలో వైసీపీ మునిగింది. రాజకీయంగానూ పూర్తిగా మునిగిపోతుంది. పెట్టుబడులు వద్దంటూ లేఖలు తాము అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో కంపెనీలను వెళ్లగొట్టిన వైసీపీ పాలకులు... ప్రతిపక్షంలోనూ కుట్రలు కంటిన్యూ చేస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రానివ్వకుండా సంస్థలకు లేఖలు రాస్తున్నారు. పింఛన్లపై తప్పుడు ప్రచారాలు ఇప్పుడు మళ్లీ పింఛన్లపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. వాళ్ల హయాంలో వేలు, లక్షల మంది అనర్హులకు, పార్టీ కార్యకర్తలకు పింఛన్లు ఇచ్చారు. వీటిపై వెరిఫికేషన్ జరుగుతుంటే... 4 లక్షల పింఛన్లు తీసేశారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఒక్క పింఛను కూడా ఇప్పటికి తీయలేదు. అర్హులైన వారి ఏ ఒక్క పింఛను కూడా తీసేది లేదు. అనర్హులకు తప్పుడు పత్రాలతో పింఛన్లు ఇప్పించారు. అనర్హులకు ఫించన్లు ఇచ్చి.. అర్హులను వైసీపీ పక్కన పెట్టింది. కూటమి ప్రభుత్వం అలా చేయదు. అనర్హులను పక్కన పెడుతుంది.. అర్హులకు పింఛన్లు ఇస్తుంది. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఏపీలో బొమ్మాళీ భూతం...**
ఈ సందర్భంగా అరుంధతి సినిమా గుర్తుందా అంటూ ముఖ్యమంత్రి సభికులను అడిగారు. సభికుల నుంచి వదల బొమ్మాళీ అంటూ సమాధానం వచ్చింది. దీంతో మీరే ఆ విషయం చెప్పండంటూ ముఖ్యమంత్రి సభికులకే మైక్ ఇచ్చారు. వదల బొమ్మాళీ.. వదల అంటూ అరుంధతి సినిమాలో పశుపతి పాత్రధారి చెప్పిన డైలాగును సభికులు చెప్పడం ఆసక్తిని రేకెత్తించింది. అలాంటి భూతం మళ్లీ దుష్ప్రచారం చేస్తూ వస్తోందని.. ఆ భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సీఎం చెప్పారు. పెళ్లి చేయాలంటే అటు ఏడు తరాలు.. ఇటు ఏడు తరాలు చూస్తాం.. ఏదైనా ఊరిలో పరిస్థితులు సరిగా లేకుంటే ఆ ఊరిలో ఉండేవారికి పిల్లను ఇచ్చేందుకు వెనుకాడతాం.. అలాగే ఓటు వేసేటప్పుడు కూడా మంచి, చెడు ఆలోచించి ఓటేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

**మనది విజన్ రాజకీయం...వైసీపీది క్రిమినల్ రాజకీయం**
ఈ క్రమంలో వైసీపీ తీరును ముఖ్యమంత్రి తీవ్రంగా ఎండగట్టారు. వైసీపీ చేసేవన్నీ నీచ రాజకీయాలే. మనది అభివృద్ధి రాజకీయం. వైసీపీది రాష్ట్రానికి అనర్థం రాజకీయం. మనది సంక్షేమ రాజకీయం... వాళ్లది సంక్షోభ రాజకీయం. మనది విజన్ రాజకీయం అయితే వైసీపీది క్రిమినల్ రాజకీయం. తప్పుడు పోస్టు సోషల్ మీడియాలో పెట్టడం, దాన్ని తీసుకుని సాక్షి, ఇతర బ్లూ మీడియా ప్రచారం చేయడమే వైసీపీ రాజకీయం. ఇలాంటి రాజకీయాలు, ఇలాంటి రాజకీయ పార్టీలు మనకు అవసరం లేదు. నా రాజకీయ జీవితంలో వైసీపీ లాంటి రాజకీయ పార్టీని చూడలేదు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా సొంత టీవీ ఛానల్, పేపర్ ఉన్నాయా..? తప్పుడు వార్తలు వేయడానికి పేపర్, టీవీ పెట్టుకున్నారు. నేర చరిత్ర కలిగిన వారు రాజకీయాల్లోకి వచ్చి అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర ర్యాలీలో సీఎం చంద్రబాబు




ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : కాకినాడ జిల్లా, పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా స్వచ్ఛతా ర్యాలీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పాల్గొన్నారు. సీఎంతో పాటు ర్యాలీలో ప్రజాప్రతినిధులు, మెడికల్ విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం అక్కడి మ్యాజిక్ డ్రెయిన్లను సీఎం పరిశీలించారు. వాటి నిర్మాణం, ఉపయోగం గురించి పారిశుధ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వీటి ద్వారా భూగర్భ జలాల పెరుగుదలతో పాటు పారిశుధ్య నిర్వహణ భారం కూడా తగ్గుతుందని కార్మికుల వివరించారు. దీనిలో భాగంగా సీఎం చంద్రబాబు పారిశుధ్య కార్మికులు వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.

### వంగవీటి మోహన్‌రంగా విగ్రహంపై దుశ్చర్య

## సీఎం చంద్రబాబు ఆగ్రహం



అమరావతి :- కైకలూరులో వంగవీటి మోహన్‌రంగా విగ్రహం పట్ల గుర్తు తెలియని దుండగులు దుశ్చర్యకు పాల్ప డటాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం, కలిదిండిలో మోహన్ రంగా విగ్రహాన్ని అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. అభిమానుల మనోభావాలు దెబ్బతినేలా, శాంతి భద్రతలకు విఘాతం కలిగి ంచేలా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో నిందితులను వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. నేతల విగ్రహాల పట్ల అవమానకర చర్యలకు పాల్పడేవారికి గట్టి గుణపాఠం చెప్పేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు.

## స్వచ్ఛత సాధనతోనే స్వర్ణాంధ్ర



మచిలీపట్నం ఆగస్టు 23 : స్వచ్ఛత సాధన ద్వారా స్వర్ణాంధ్ర సాధించవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం మచిలీపట్నం మండలంలోని పోతేపల్లి గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో పరిశుభ్రత అనే ఇతివృత్తంతో జరిగిన అవగాహన కార్యక్రమంలో మంత్రి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తో కలసి పాల్గొని గ్రామంలోని మురికి కాలవల్లో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీ ఆంజనేయస్వామి గుడి సమీపంలో ఏర్పాటుచేసిన సభా కార్యక్రమంలో మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారులు అందరూ కలిసి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో 1994 నుండి 2004 వరకు పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యమ స్ఫూర్తితో చేపట్టి పారిశుధ్య కార్యక్రమాలను, పచ్చదనం పెంచే కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేశారన్నారు. అంతకుమునుపు సరైన మరుగుదొడ్లు లేక రహదారుల పక్కనే బహిరంగ మలవిసర్జన చేసేవారన్నారు. దేశం మొత్తం మీద ఏ గ్రామంలోనూ మరుగుదొడ్లు లేవన్నారు. నేడు మరుగుదొడ్లు లేని ఇల్లు లేదంటే ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. ఇదివరకు ఎక్కడ చూసినా సిమెంటు రహదారులే కనపడుతుందేవని, చాలావరకు చెట్లు తగ్గిపోయాయని దాంతో భూగర్భ జలాలు తగ్గిపోయి ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు. ఆ సమయంలో తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడంతో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయన్నారు. చెట్లు నాటడం వలన అందరికీ ఆక్సిజన్ లభించడమే కాకుండా ఉష్ణోగ్రతలు తగ్గుతాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గత సంవత్సరం అక్టోబరు 2 వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా నగరంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. నగరంలోని జాతీయ కళాశాల సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ వలన విపరీతమైన దుర్గంధం వస్తు చాలా మంది ప్రజలు అనారోగ్యం పాలయ్యారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ డంపింగ్ యార్డ్ లో ఇప్పటివరకు దాదాపు 75 శాతం శుభ్రం చేశామన్నారు. ఇంకా 25 శాతం వచ్చే అక్టోబర్ గాంధీ జయంతి నాటికి శుభ్రం చేసి అక్కడ ఒక పార్కును అభివృద్ధి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మూసివేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వునరుద్ధరిస్తామన్నారు. నగరపాలక సంస్థకు 2 కోట్ల రూపాయల వ్యయంతో 2 కాంప్యాక్టర్లను కొనుగోలు చేశామని, వాటితో రోజుకు 90 టన్నుల చెత్తను తొలగించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఒక్కో బండిలో 30 టన్నుల చెత్తను గుంటూరు, విజయవాడ పవర్ ప్లాంట్లకు తరలిస్తున్నామన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం సమీపంలో 13 ఎకరాల స్థలము గుర్తించి పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. వర్షాకాలంలో జ్వరాలు విపరీతంగా ఉన్నాయని, డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలు రాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. మన ఇంటిలో గాని, మన పరిసర ప్రాంతాల్లో గాని నీరు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జాగ్రత్తలు పాటించకపోతే దగ్గు, జలుబు వంటి కాలానుగుణ వ్యాధులు వ్యాధులు వస్తాయన్నారు.

## పట్టా పాస్ బుక్ లేకున్నా లోన్స్

అమరావతి :. ఉచితంగా పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు. ఈ కొత్త పాస్‌బుక్‌లపై కేవలం ప్రభుత్వ లోగో మాత్రమే ఉంటుందని, ఎటువంటి రాజకీయ పార్టీల చిహ్నాలు ఉండవని ఆయన స్పష్టం చేశారు. తప్పులకు ఆస్కారం లేకుండా, అత్యంత జాగ్రత్తగా పరిశీలించి ఈ పాస్‌బుక్‌లను ముద్రించామన్నారు. ప్రస్తుతం 21 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన తొందరపాటు రీ-సర్వే కారణంగా భూ రికార్డులలో అనేక తప్పులు వచ్చాయని మంత్రి సత్య ప్రసాద్ ఆరోపించారు. వాటిని సరిచేయడానికి ప్రస్తుత ప్రభుత్వం పూర్తి దిద్దుబాటు చర్యలు చేపట్టిందని తెలిపారు. రైతుల ఫిర్యాదులను పరిష్కరించడానికి 6,688 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించామని.. అక్కడ వచ్చిన 2.79 లక్షల దరఖాస్తులను పరిష్కరించామని చెప్పారు. అదేవిధంగా 17,600 గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా 1.85 లక్షల ఫిర్యాదులు పరిష్కరించినట్లు చెప్పారు. రైతులకు భూ రికార్డులలో మార్పులు కోసం నాలుగు నెలల సమయం ఇచ్చామని, వాటిని లైవ్ వెబ్‌ల్యాండ్ డేటాబేస్‌లో అప్‌డేట్ చేశామని మంత్రి వివరించారు. కొత్తగా ముద్రించిన పాస్‌బుక్‌లలోని డేటా నేరుగా లైవ్ వెబ్‌ల్యాండ్ నుండి వస్తుందని.. ప్రింటింగ్ తర్వాత కూడా జాయింట్ కలెక్టర్ స్థాయిలో మరో రౌండ్ క్రాస్-వెరిఫికేషన్ జరుగుతోందని మంత్రి తెలిపారు. దాదాపు 50 శాతం పాస్‌బుక్‌లలో తప్పులు ఉన్నాయనే వార్తలను ఆయన ఖండించారు. ఇప్పటివరకు తప్పులతో కూడిన ఒక్క పాస్‌బుక్ కూడా జారీ చేయలేదు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని భరోసా ఇచ్చారు. కొత్తగా జారీ చేసిన పాస్‌బుక్‌లలో రైతులు ఏవైనా మార్పులు కోరితే, వాటిని నిబంధనల ప్రకారం ఉచితంగా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అస్పష్టమైన ఫోటోలు లేదా పేర్లు, జెండర్ వంటి వాటిలో ఉన్న చిన్నపాటి సమస్యలను కూడా పంపిణీకి ముందే సరిచేస్తున్నట్లు చెప్పారు.పంట రుణాలు తీసుకోవడానికి కొత్త పాస్‌బుక్ తప్పనిసరి కాదని మంత్రి తెలిపారు. బ్యాంకులు లైవ్ వెబ్‌ల్యాండ్‌లోన్ ఛార్జ్ మాడ్యూల్‌ను ఉపయోగించి నిజమైన భూ యజమానిని గుర్తిస్తాయన్నారు.

# దేశంలో ఏకైక మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ధర్మవరంలో ఏర్పాటు

**● 22,000 మందికి ఉపాధి అవకాశాలు ● రాజధాని అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తే సహించం ● మంత్రి సత్యకుమార్ యాదవ్**



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ : దేశంలోనే ఏకైక మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం రామ్‌నగర్ ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనులకు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రసంగిస్తూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా ధర్మవరం పట్టణానికి మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోబోతున్నామన్నారు. ఇప్పటికే స్థల సమీకరణ కూడా పూర్తయిందని ఢిల్లీ నుంచి సంబంధిత ప్రతినిధులు వచ్చి పరిశీలించగానే త్వరితగతిన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. త్వరలోనే టెండర్లు కూడా పిలవడం జరుగుతుందన్నారు. మెగా క్లస్టర్ ఏర్పాటు వల్ల దాదావు 22,000 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక వైసీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలకు దిగుతోందన్నారు. అమరావతి రాజధాని వర్షాలకు నిండిపోతుందని తప్పుడు ప్రచారాలు వైసీపీ నాయకులు చేస్తున్నారన్నారు. తప్పుడు ప్రచారాలు చేసే వైసిపి నాయకులను క్షమించే ప్రసక్తే ఉండదన్నారు. ధర్మవరం అభివృద్ధికి అనేక చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. దాదావు రూ.123 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైప్‌లైన్ వంటి వివిధ మౌలిక సదుపాయాలు ప్రజల దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. గతంలో పట్టణంలో కబ్జాకు గురైన ప్రదేశాలను గుర్తించి, వాటిని తిరిగి స్వాధీనం చేసుకొని పార్కులు, వాకింగ్ ట్రాక్లు ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తామన్నారు. దేశంలో ఈ ఏడాది మంజూరైన ఏకైక హ్యాండ్లూమ్ క్లస్టర్ ధర్మవరంకు చెందినదే కావడం గర్వంగా ఉందన్నారు. గతంలో ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ధర్మవరం ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకపోవడం వల్ల పట్టణం అభివృద్ధి అవకాశాలు కోల్పోయిందన్నారు. కానీ కొంతమంది రాజకీయ నాయకులు ప్రజల సమస్యలు పక్కనబెట్టి తప్పుడు ప్రచారాలు చేయడం దురదృష్టకరం. అలాగే, పెన్షన్ల విషయానికొస్తే, గతంలో అనేక నకిలీ పెన్షన్లు ఇవ్వబడిన విషయం బయటపడింది. ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి రీ-వెరిఫికేషన్ చేసి, ఎలాంటి అన్యాయం జరగకుండా పెన్షన్ అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో , మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, టిడిపి నాయకులు సందా రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

**● కేంద్ర కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని**

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీ.ఎం.జె.వి.కె సూర్య ఘర్ అమలు, సంబంధిత సమస్యలు పరిష్కారాలు అంశాలపై కలెక్టరేట్ లోని శంకరన్ హాల్లో శనివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసా ని మాట్లాడుతూపీ.ఎం. జె.వీ.కే సూర్యఘర్. ఈ పథకాలు ప్రధాని మోదీ ఆలోచన నుంచి ఆవిర్భవించాయని చెప్పారు. ఈ పథకాలు ఎలా అభివృద్ధి చేయాలి, అమలు చేయాలి, అడ్డంకులను ఎలా అధిగమించాలి అనే అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పీఎంజేవికే పథకం మైనారిటీలకు సంబంధించినది. దీనికి సంబంధించిన అంశంపై గతంలోనూ ఒకసారి తాము మాట్లాడామన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేయని పనులను చేశామని చెప్పి సర్టిఫికెట్లు తీసుకొచ్చారు. అవి కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆడిట్ లో బయటపడిందన్నారు. తీసుకున్న సొమ్మును వెనక చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలనుకుంటే 25% మైనారిటీలో ఉన్న ప్రాంతాల్లోనే సాధ్యమవుతుందన్నారు. గుంటూరు ఈస్ట్ ప్రాంతంలో పలు ప్రాంతాలు ఈ పథకానికి సెలెక్ట్ అయ్యాయి. అందులో నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు ప్రతిపాదించారన్నారు. ఏడు ఎకరాల్లో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జిజిహెచ్ విస్తరణ కోసం బొంగరాల బీడు హాస్పిటల్ ల్యాండ్ వినియోగం చేస్తామన్నారు. ఆటో నగర్ కార్మికుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి చెప్పారు. అంజుమన్ ల్యాండ్‌లో మల్టీ పర్పస్ స్కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. మనకు అందుబాటులో ఉన్న ఏడు ఎకరాల ప్రాంతంలో మైనార్టీ స్కూల్స్ ఏర్పాటుకు, బొంగరాల బీఈడి లోని సుమారు 5 6 ఎకరాలలో హాస్పిటల్ నిర్మాణం, ఆటోనగర్ లోని ఒక ఎకరంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయం ఏర్పాటుకు, ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంజుమన్ మల్టీ పర్పస్ కి ఏర్పాటు కోసం ఈ నాలుగు సౌకర్యాలు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇవన్నీ పీఎం చెవికే పథకం కింద డీపీఎల్ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే సూర్యగ్రహ పథకం ప్రకారం గుంటూరు పార్లమెంటు పరిధిలో లక్ష 16 వేలమంది సూర్యధర్ పథకం కావాలని ఇప్పుడు దాకా రిజిస్టర్ అయ్యారనీ. వెల్లడించారు. అయితే అందులో 3600 మందికి మాత్రమే ఇంప్లిమెంటేషన్ జరిగిందన్నారు. బ్యాంకు లోన్లు, దీనికి సంబంధించి



పోర్టల్ లో ఉన్న ఇబ్బందులు, అధికారులు లబ్ధిదారుల మధ్యన సమన్వయ లోపాలు తదితర అంశాల వల్ల కొంత ఆలస్యం జరుగుతోందన్నారు. ఆయా సమస్యలన్నింటినీ పరిష్కరించి ఈ పథకాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , డిఆర్ఓ ఎస్. కే. ఖాజావలి , అలాగే టూరిజం విద్యుత్ మైనారిటీ వెల్ఫేర్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు గ్లోబల్ వేదికగా ఆంధ్ర యువ సంకల్ప్ 2025

**● యువత ప్రతిభను ప్రపంచానికి చూపండి ● క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అంతర్జాతీయ యువ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో యువత కోసం ఒక అద్భుతమైన వేదిక సిద్ధమైంది. యువత ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ యువతను వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా చేసుకొని మన రాష్ట్ర యువతను , కొత్త ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర యువ సంకల్ప్ 225 పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిందని యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..మన రాష్ట్ర యువతలోని సృజనాత్మకత, ఆవిష్కరణ, ప్రతిభ ప్రపంచ స్థాయిలో ప్రతిధ్వనించేందుకోసం యువనాయకులు నారా లోకేష్ యూట్యూబ్ అకాడమీతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం ఆధారంగా డిజిటల్ మారథాన్‌ను నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సులభమని ఆయన పేర్కొన్నారు. . సంబంధిత పోస్టర్లలో ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి,లేదా వెబ్ సైట్ లో పేరు నమోదు చేసి, వీడియో లింక్ రూపంలో మీ ప్రతిభను అప్‌లోడ్ చేయాలని చూచించారు. ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 10 వరకు ఈ క్యాంపెయిన్ కొనసాగుతుందని ఆయన చెప్పారు. . యువత తమ ప్రతిభను మూడు విభిన్న థీమ్‌లలో ప్రదర్శించవచ్చునీ చెప్పారు. దీనిలో యువత సామాజిక బాధ్యత , కుటుంబ సంబంధాలు కుటుంబ విలువలు. ఉంటాయన్నారు. దీంతోపాటు మైండ్, బాడీ, హెల్త్, పౌష్టిక ఆహారం వివరాలు కూడా ఉంటాయని వెల్లడించారు. టెక్నాలజీ వినియోగంలో అర్థవంతమైన మార్గాలు తెలుస్తాయని చెప్పారు. తప్పనిసరిగా ఉపయోగించాల్సిన హ్యాష్‌ట్యాగ్స్ ను కూడా వెల్లడించారు.

ప్రతి థీమ్ లో టాప్ 3 వీడియోలు ఎంపిక చేస్తారు. విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులతో పాటు ప్రతిష్టాత్మక సర్టిఫికేట్ ప్రదానం చేస్తారు. అంతేకాక, . ఆంధ్ర యూత్ బ్రాండ్ అంబాసిడర్ 2025గా ఎంపిక చేస్తామని మంత్రి చెప్పారు., ఆంధ్రా యువ సంకల్ప్ 225 డిజిటల్ మారథాన్ ద్వారా యువత ఆలోచనలు, కలలు, క్రియేటివిటీ ప్రపంచానికి తెలిపేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి యువతకు ఆహ్వానం పలికారు.

## ప్రజల భాగస్వామ్యంతో

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర సాధన విజయవంతం సీఎం చంద్రబాబు



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : శనివారం పెద్దాపురం ఆంజనేయ స్వామి విగ్రహం సెంటర్ సమీపంలో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, పి-4 కార్యక్రమాలకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులకు జిల్లా యంత్రాంగం తరపున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడచిన 7 మాసాలుగా కాకినాడ జిల్లాలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ప్రజా భాగస్వామ్యంతో అన్ని మండలాల్లో, గ్రామాల్లో విజయవంతంగా నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రికి తెలిపారు. జిల్లాలో పెద్దాపురం ప్రతిభకాలకు కేంద్రంగా ఉందని, ప్రభుత్వ లక్ష్యాల కనుగుణంగా ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దాపురం వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేసారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తే నారా చంద్రబాబు నాయుడునే కన్వీనర్ గా పెట్టి రూపకల్పన చేయించారని, నేడు దేశం అంతటా మన రాష్ట్రంలో ఈ కార్యక్రమం అమలౌతోందన్నారు. అలాగే ముఖ్యమంత్రి రాష్ట్రంలో విసృతంగా ప్రవేశ పెట్టిన పి4 కార్యక్రమం పేద ప్రజల జీవితాలలో వికాసం తేనున్నదన్నారు. పెద్దాపురం నియోజక వర్గంలో 2500 బంగారు కుటుంబాలను గుర్తించామని, మార్గదర్శుల సహకారంతో వారిని ఆదుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి అందించిన సహకారం, ప్రోత్సాహంతో పెద్దాపురం నియోజక వర్గంలో దాదాపు 1000 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు నిర్వహించగలిగామని, అందుకే నియోజక వర్గ ప్రజలు తనను మూడు సార్లు వరుసగా ఎన్నుకున్నారని ఆదరించారన్నారు. అలాగే గత సంవత్సరం రెండు నెలల కాలంలో మరో 100 కోట్ల నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెద్దాపురం నియోజక వర్గానికి సంబంధించి 4 ప్రధాన సమస్యలను ఆయన ముఖ్యమంత్రి వివరించి పరిష్కరించాలని కోరారు. వాటిలో పెద్దాపురం, సామర్లకోట పట్టనాల త్రాగునీటి అవసరాల కోసం గోదావరి, ఏలేరు నీటిని నేరుగా సరఫరా చేయాలని కోరారు. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని, ఆనూరు, కొండపల్లి గ్రామాలకు మంచినీటి కాలువ తవ్వించాలని, సామర్లకోటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. తానేటి అడిగినా లేదనకుండా ఇస్తున్నారని, పెద్దాపురం, సామర్ల కోట పట్టనాల అభివృద్ధికి మున్సిపల్ శాఖ మంత్రి 5 కోట్లు మంజూరు చేసారని సంతోషం వ్యక్తం చేసారు. ఒక్కటికి 20 లక్షలు అంచనాతో పెద్దాపురం పట్టనంలో 10, సామర్లకోట పట్టనంలో 7 కళ్యాణ మండపాలను నిర్మించేందుకు పనులు ప్రారంభించామని ఎమ్మెల్యే చినరాజప్ప తెలియజేశారు. అనంతరం మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గడచిన 8 నెలలుగా ప్రజాభాగస్వామ్యంతో నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర మంచి ఫలితాలను అందిస్తోందన్నారు. 2024 నాటికి రాష్ట్రంలో 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ చెత్త పేరుకు పోయిందని, దీన్నంతటిని వచ్చే అక్టోబరు 2వ తేదీనాటికి పూర్తిగా తొలగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ఇప్పటికే 72 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామన్నారు. రాష్ట్రంలోని పట్టనాలు, పల్లెలన్నిటిలో ప్రతి ఇంటి నుండి సేకరించి నూరు శాత రిసైక్లింగ్ చేసేందుకు ప్రణాళిక చేపట్టడం జరిగిందని, దీనికి ప్రజలందరి సహకారం అవసరమన్నారు. రాష్ట్రంలో రోజూ 1000 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ అవుతోందని, సర్క్యులర్ ఎకానమీ పార్క్ ద్వారా ఈ చెత్త నుండి సంపద సృష్టించేందుకు మెగా ప్లాంటులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే విశాఖపట్నం, గుంటూరులలో ఇటువంటి ప్లాంటు ఏర్పాటయ్యాయని, కాకినాడ జిల్లాలోని పట్టనాలు, 250 గ్రామ పంచాయితీల నుండి సేకరించిన చెత్త నుండి 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్ధ్యంతో ఇటువంటి ప్లాంటును పెద్దాపురంలో ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో తగ్గిన సీజనల్ వ్యాధులు

- పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి
- బొద్దన్నపల్లి లో వీధులను శుభ్రం చేసి, డ్రైన్లలో పూడిక తీసిన మంత్రి పార్ధసారధి

ఏలూరు, సూర్య బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు తగ్గాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లాలోని ఆగిరిపల్లి మండలం శోభనాపురం శివారు బొద్దానపల్లి పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో వీధులను శుభ్రం చేసి, డ్రైన్లలో పూడికను తొలగించారు. అనంతరం జిల్లాపరిషత్ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి పార్ధసారధి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్ధసారధి మాట్లాడుతూ వ్యాధులకు మూలం అపరిశుభ్ర వాతావరణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏటా 25 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తున్నదన్నారు. వ్యాధుల మూలంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక, శారీరకంగా కూడా బలహీనులవుతారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాధులు వచ్చిన తరవాత చికిత్స కన్నా వ్యాధులు రాకుండా నివారణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యే లు అందరూ స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలలో పరిశుభ్రతపై చైతన్యం తీసుకువస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిలుపు మేరకు ప్రతీ నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా గత జనవరి నెల నుండి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ చేపడుతున్నారని, మార్పు ఎప్పుడూ ఒక్క రోజుతో రాదని, ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంతో రాష్ట్రంలో ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు గతంలో తక్కువగా నమోదయ్యాయని, ఇది ఒక మంచి శుభ పరిణామన్నారు. పరిసరాల అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగంగా కావాలని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించినప్పుడే వ్యాధులు మన దరిచేరవని, అనారోగ్యానికి గురికానివారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. వ్యక్తిగత, పరిసర పరిశుభ్రల గురించి కరోనా మనకు ఒక గుణపాఠం నేర్పిందన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మంది విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్లు అందిస్తున్నామని, కొంతమంది దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్లు పొందుతున్నారని, వారిని గుర్తించేందుకు పరిశీలన కార్యక్రమం చేపట్టామన్నారు. రెండవసారి పరిశీలనకు ఇప్పటివరకు 5.10 లక్షల మందికి నోటీసులు జారీ చేయగా 4.75 లక్షల మంది పరిశీలనకు హాజరయ్యారని, మిగిలినవారు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ హాజరుకావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తున్నదని, గతంలో ఎన్నడూ లేనివిధంగా, దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే తమ ప్రభుత్వం సంక్షేమానికి అధిక మొత్తం ఖర్చు చేస్తున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీద నమ్మకంతో ఎంతో మంది పెట్టుబడిదారులు రాష్ట్రంలో లక్షల కోట్లతో పరిశ్రమల స్థాపనకు ముందుకు



వస్తున్నారన్నారు. వీటి ద్వారా రాష్ట్ర అభివృద్ధి పథంలో నిలవడమేకాక, రాష్ట్రంలోని యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతీ నెల 3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. పాఠశాలల్లోని విద్యార్థులను వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగం కారణంగా కలిగే దుష్పరిణామాలను తెలియజేస్తున్నామన్నారు. అనంతరం బొద్దన్నపల్లి లోని పారిశుధ్య కార్మికులు సీతారాంబాబు, పేరంటమ్మ లను మంత్రి దుశ్శాలువా, పూలమాలతో సన్మానించి, తన స్వంత నగదు 7 వేల రూపాయలను బహుమతిగా అందించారు. వాటితో పాటు పండ్లను అందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేతుల పరిశుభ్రత విధానంను ప్రదర్శించారు. తొలుత మంత్రి జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబసభ్యులకు ప్రమాద భీమా సొమ్మును మంత్రి అందించారు. చివరిగా సభికులతో పారిశుధ్య ప్రతిజ్ఞను మంత్రి చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపిడిఓ భార్గవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యామిని కృష్ణప్రియ, స్థానిక ప్రముఖులు వేణు, పాల్గొన్నారు.



# రాష్ట్రానికి వస్తున్న ఎరువులు ఏమవుతున్నాయి..?

- దారి మళ్ళీన ఎరువులు మళ్లీ గోడౌన్‌కు చేరాలి
- ఎవరినీ ఉపేక్షించవద్దు
- అక్రమార్కులు దొరికితే కేసులు నమోదు చేయండి
- ఎరువులు అందక ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదు
- వ్యవసాయ మంత్రి, అధికారులను ఆదేశించిన సీఎం
- కేంద్ర పెద్దలను బ్రతిమాలి తెచ్చిన ఎరువులను పక్కదారి పట్టిస్తారా?

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : రాష్ట్రంలో యూరియా వంటి ఎరువుల కొరత తీవ్రంగా ఉంది. రైతులు ఏరువుల కోసం రోడ్డు ఎక్కుతున్నారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఘోష పెట్టి అక్కడ పెద్దలను బ్రతిమాలి తెచ్చుకున్న యూరియాను పక్కదారి పట్టించడం నేతల ఎవరు? వాళ్ళ లెక్కలు తేల్చాల్సిందే? ఈ విషయంలో చర్యలు తీసుకోండి. అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చే న్నాయుడిని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన ఎరువులను పంపించినప్పటికీ ఇంకా రైతులు ఎందుకు ఎరువుల కోసం పడిగాపులు కాస్తున్నారు. అంటూ మంత్రిని అడిగినట్లు తెలి సింది. అయితే దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు విషయాలను ముఖ్యమంత్రి పరిగణలోకి తీసుకోవడం లేదు. కారణం ఏమిటంటే రైతులు అవసరానికి మించి ఖరీఫ్ పంటలకు కూడా ముందుగానే యూరియా కొనుగోలు చేస్తున్నారని ఒక వాదన వినిపించడం విశేషం. యూరియా ఎక్కువగా కుంటున్నారని రైతులపై నెపం వేస్తున్నారు. ఇప్పుడున్న పంటలు దెబ్బ తింటుంటే.. దాన్ని కాపాడుకోవడం కోసం యూరియా అడుగుతున్నాం,. ఇప్పుడున్న పంటకే యూరియా ఇవ్వలేని అధికారులు.. ఆ తర్వాత పంటకు ఎందుకు ఇస్తారు? అంటూ రైతులు మండిపడుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు చేస్తున్న వాదన విచిత్రంగా ఉందని అంటున్నారు. అయితే రాష్ట్ర వాటా రాష్ట్రానికి కేంద్రం ఇచ్చినప్పుడు ఈ కొరత ఎందుకు వస్తోంది అంటున్నారు. ఇక్కడికి వస్తున్న ఎరువులు పక్క దారి పడుతున్నాయా? దీని వెనుక ఎవరి హస్తముంది? అంటూ కొంతమంది రైతులు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎరువు వ్యవహారంపై ఇటీవల వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడారు. దీనిపై సీఎంకు అధికారులు చెప్పిన వివరణ సంతృప్తి మీద లేదు. పలు వ్యాఖ్యలు కూడా ఆయన చేసినట్టు చెబుతున్నారు. రాష్ట్రంలో రైతుల కోసం కేంద్రాన్ని బతిమాలి.. తెచ్చిన ఎరువులు మనోళ్లే దారి మళ్లించారు. ఈ విషయంలో నా వరకు ఎలాంటి అనుమానాలు లేవు. ఎరువుల దారి మళ్లింపు పై ఎవరిదైనా హస్తముంటే విచారణ జరపాలి. చర్యలు కూడా తీసుకోవాల్సిందే అంటూ ముఖ్యమంత్రి కొంత కటువుగా ఒకింత ఘాటుగా హెచ్చరించినట్లు చెబుతున్నారు. ఒక ప్రక్క ప్రైవేటు పురుగు మందులకి ఎరువులు ఇవ్వలేం అని అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ కొన్ని ఎరువులు షాపుల్లో యూరియా, బ్లాక్ మార్కెట్లో దర్శనమిస్తోంది. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని ఇష్ట రాజ్యాంగ అధిక ధరకు ఎరువులు విక్రయిస్తున్నారని తెలిసింది. ఒక ప్రక్క వచ్చిన ఎరులను సొసైటీలకు, ఆర్బికెలకు ఇస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అక్కడికి వెళ్లినా ఎరువులు దొరకడం లేదని రైతులు వాపోతున్నారు. ఒక బస్తా ఎరువు కోసం రోజంతా పడిగాపులు కాయాల్సి వస్తోందని అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రైతులకు ఎంతో చేస్తున్న మనం ఆపద కాలంలో ఎరువులు కూడా ఇవ్వలేకపోతున్నారనే అపవాది వస్తోంది. మీ వల్ల నేను చెడ్డపేరు తెచ్చుకోను. వారెవరో.. ఎందుకు దారి మళ్లించారో.. తెలు సుకుని.. నాకు ఒక్క రోజులోనే నివేదిక ఇచ్చి తేల్చేయండి.%--% అని సీఎం చంద్రబాబు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయు డుకు తేల్చి చెప్పారు. ఎవరినీ వదిలి పెట్టొద్దని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా రైతులు డీఏపీ, ఎరువుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇటీవల కేంద్రం కూడా.. ఇతర రాష్ట్రాల కంటే కూడా.. ఎక్కువగానే ఏపీకి ఎరువులు ఇచ్చింది. అయితే.. వచ్చిన పాయింట్ నుంచే ఎవరులు సగానికిపైగా దారి మళ్లాయి. దొంగ పేర్లతో.. నకిలీరైతుల పేర్లతో డీఏపీని దారి మళ్లించారన్న ఆరోపణలు వస్తున్నాయి. అయితే.. ఇది జరిగి మూడు లేదా నాలుగు రోజులు అవుతోంది. ఎరువులు దారి మల్లుతున్నాయి అనే అంశమై పెద్ద ఎత్తున సమాచారం కూడా అందుతోంది. డి ఎ పి, యూరియా ఆంటీ ఎరువులు దారి మళ్లటం పై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత మంత్రిని విచారణ చేయాలని ఏదో బలమైన కారణం ఎరువుల దారి మళ్లింపు పై ఉండటంవల్లే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలాంటి కీలక నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. ఆయన ఇటీవల వీడియో కాన్ఫరెన్సు ద్వారా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయు డు, సీఎస్ విజయానంద్తో మాట్లాడారు. రైతుల కోసం అనేక పనులు చేస్తున్నామని.. ఇటీవలే అన్నదాత సుఖీభవ నిధులు కూడా ఇచ్చామని చంద్రబాబు చెప్పారు. ఇప్పుడు వారు ఆ సొమ్ముతో ఎరువులు కొనుగోలు చేసుకునేందుకు రెడీ అయితే.. దారి మళ్లించడం ఏంటని నిలదీశారు. ఎక్కడెక్కడ దారి మళ్లాయో.. అక్కడ విస్తృతంగా తనిఖీలు చేసి.. తిరిగి గోడౌన్లకు చేర్చాలని. సీఎం చెప్పారంటే కచ్చితంగా కొంతమంది ఈ ఎరువులని దారి మళ్లించారనే వాదనకు బలం చేకూరిందనే చెప్పాలి. అంతేకాదు దారి మళ్లీ పోయిన ఎరువులు మళ్లీ తిరిగి గోడౌన్లకు చేరాలని కూడా సీఎం ఘాటుగా ఆదేశించారు ఎరువులు బొక్కేసిన ఘనులు ఎంతటి వారైనా క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించారు. ఉపేక్షిస్తుంటే.. ఆటగా ఉంది. సహించేది లేదు. రైతులకు మేలు జరగాలి. రైతులకు వాటిని అందించాలి.%--% అని తేల్చి చెప్పారు. దీంతో అధికారుల్లో చలనం కలిగింది. శుక్రవారం నుంచే రాష్ట్రస్థాయిలో అన్నిచోట్ల ఇరువుల షాపులు, రైతు కేంద్రాలు, సొసైటీలలో తనిఖీలు చేసేందుకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, పోలీస్, వ్యవసాయ శాఖ సమాయత్తమవుతున్నారు. ఈ మేరకు ప్రకటనలను కూడా విడుదల చేశారు. ఇక పెద్ద ఎత్తున సోదాలు జరగబోతున్నాయి. విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కూడా దాడులు చేసేందుకు సిద్ధమయ్యారు. వ్యవసాయ శాఖ ఆధీనంలో ఉండాల్సిన ఎరువుల వ్యవహారం ఎలా దారి మళ్ళింది అనే విషయమై కోపి లాగుతున్నారు.


**AU SMALL FINANCE BANK LIMITED** (A Scheduled Commercial Bank)

AU SMALL FINANCE BANK — A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23660000469226, గొల్లపల్లి స్వామి, గొల్లపల్లి దుర్గా దేవి | 13-నవంబర్-24 Rs. 8,96,751/-14-అక్టోబర్-24 నాటికి ఎనిమిది లక్షల తొంబై ఆరు వేల ఏడు వందల యాభై ఒక్క రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా రాజనగరం మండలం రాజనగరం సబ్ రిజిస్టర్స్ ఆఫీస్ పరిధిలో రాధేయపాలెం గ్రామ పంచాయతీ పాత తంగపాడు రెవెన్యూ గ్రామం ఆర్ఎస్. నం. 73/1 సిట్ పూర్తి విస్తీర్ణం Ac 8-94 సెంట్లు దాని మధ్యలో 125-6 చదరపు గజాలు లేదా 105-01 చదరపు మీటర్ల ఖాళీ స్థలం రెండు అంశాలుగా సరిహద్దులు 1వ ఐటం 125-6 చదరపు గజాలు దానిలో తూర్పు వైపు 93-29 చదరపు గజాలు ఖాళీ స్థలం సరిహద్దులు 2వ అంశం 125-6 చదరపు గజాలు దానిలో పశ్చిమ వైపు 32-31 చదరపు గజాలు ఖాళీ స్థలం సరిహద్దులు 32-31 చదరపు గజాలు పైన పేర్కొన్న రెండు అంశాలను కలిగి ఉన్న ఖాళీ స్థలం మొత్తం 125-6 చదరపు గజాలు మరియు నీటి వనరులు సాధారణ మార్గాలు మరియు అన్ని సాధారణ సౌలభ్య హక్కులతో **తూర్పు: 1) షేక్ యొక్క 37-3 అడుగుల స్థలం అమీన్ సాహెబ్ 2) అందులో 32-3 అడుగుల 1వ ఐటం, పశ్చిమం: 1) 32-0 అడుగులు 2వ ఐటం, అందులో 2) 31-9 అడుగుల పంచాయతీ రోడ్, ఉత్తరం: 1) 24-3 అడుగుల 2వ పంచాయతీ రోడ్డు 2) 0-0 అడుగుల పంచాయతీ రోడ్డు 2) 0-0 అడుగుల పంచాయితీ రోడ్డు, గొల్ల శ్రీపల్లి ఎఫ్‌టీ-3 దక్షిణం: 2) గొల్లపల్లి శ్రీను 18-3 అడుగుల స్థలం**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000061905, యేపుగంటి దుర్గా రావు, యేపుగంటి అంజలీ దేవి | 31-డిసెంబర్-24 Rs. 10,16,471/-12-డిసెంబర్-24 నాటికి పది లక్షల పదహారు వేల నాలుగు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, ఆత్రేయపురం సబ్-డి పరిమితిలో, లోల్ల పంచాయతీ ప్రాంతం, లోల్ల గ్రామం, జిరోయిట్ మెరక రివిజన్ సర్వే నం.217-16, దీనిలో పూర్తి విస్తీర్ణంలో 0-18 సెంట్లు దక్షిణం వైపున 0-09 సెంట్లు ఉత్తరం వైపున 0-07 సెంట్లు, దక్షిణం వైపున 95-5 చదరపు గజాల విస్తీర్ణం మరియు దానిలో డోర్ నెం.4-162 ఎ.సి.సి. షీట్ల షెడ్ సరిహద్దులు, కొలతలు: పై సరిహద్దులలో 95-5 చదరపు గజాలు లేదా 79-84 చదరపు మీటర్ల స్థలం, మరియు దానిలో ఇనుప షీట్లు షెడ్ మరియు అన్ని గృహోపకరణాలు, విద్యుత్ సేవ, సాధారణ మార్గ మార్గాలు మరియు అన్ని సాధారణ సౌలభ్య హక్కులతో. తూర్పు: 31-06 అడుగులు. ఇల్లు కల్లూరి చిన సుబ్బారావు & ఇతరులకు చెందినది, పశ్చిమం: : 31-06 అడుగులు పంచాయతీ రోడ్డు, ఉత్తరం: 26-00 అడుగులు కలిగానిది సత్యవేణికి చెందిన ఇల్లు, దక్షిణం: 30-00 అడుగులు కల్లూరి పెద సుబ్బారావుకు చెందిన ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660002365507, గుడిసె శ్రీను, గుడిసె పోసి కుమారి | 31-డిసెంబర్-24 Rs. 6,40,806/-12-డిసెంబర్-24 నాటికి ఆరు లక్షల నలభై వేల ఎనిమిది వందల ఆరు రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా. దేవరపల్లి మండలం, అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ధునతునిగూడెం గ్రామం & పంచాయతీ, R.S.No.30/3 పరిధిలో 338.8 చదరపు గజాల విస్తీర్ణంలో 169.4 చదరపు గజాల స్థలం, RCC భవనం D.No.1-94తో సరిహద్దుల్లో ఉంది. అందులో: పైన ఉన్న సరిహద్దుల్లో 169.4 చదరపు గజాల స్థలం, RCC భవనం D.No.1-94తో, పాసేజ్ మార్గం, డ్రైనేజీ మార్గం మరియు అన్ని ఉపయోగ మరియు సౌలభ్య హక్కులతో తూర్పు: రాజవీధి, పశ్చిమం: ఉల్లి రామన్న భూమి, ఉత్తరం: గుడిసె పోసి వెంకటరాముడి ఇల్లు & స్థలం, దక్షిణం: బాలం భద్రయ్య ఇల్లు మరియు స్థలం

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23630000025053, అనిశెట్టి పెద్దకాపు, అనిశెట్టి కృష్ణవేణి | 25-ఫిబ్రవరి-25 Rs. 10,21,148/-24-ఫిబ్రవరి-25 నాటికి పది లక్షల ఇరవై ఒక్క వేల నూట నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం, శ్రీ అనంతపల్లి సబ్ రిజిస్ట ఆఫీస్ పరిధిలో, ధుమంతునిగూడెం పంచాయతీ, ధుమంతునిగూడెం గ్రామం రివిజన్ సర్వే నెం. 80-4, 2వ బ్లాక్‌లో 285 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు స్క్.నెం. 2-106 అసెస్మెంట్ నం. 289 ఆర్‌సిసి డాబా ఇంటి కొలతలు, పైన పేర్కొన్న సరిహద్దుల్లో 285 చదరపు గజాలు లేదా 238-297 చదరపు మీటర్లు. **తూర్పు: 45-0 అడుగులు అనిశెట్టి కుమారి స్థలం, పశ్చిమం: 42-0 అడుగుల ఇల్లు, వాసిరెడ్డి వెంకట్రావు స్థలం, ఉత్తరం: 59-0 అడుగుల వెడల్పు గల ప్రయాణ మార్గం, దక్షిణం: 59-0 అడుగుల వాసిరెడ్డి చంద్రమౌళి ఇల్లు స్థలం**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000175461, గల్లా వినోద్, గల్లా వీర లక్ష్మీ | 29-ఏప్రియల్-25 Rs. 8,49,327/- 25-ఏప్రియల్-25 నాటికి ఎనిమిది లక్షల నలభై తొమ్మిది వేల మూడు వందల ఇరవై ఏడు రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు సబ్ రిజిస్ట్రీ దేవరపల్లి మండలం బందపురం గ్రామం 1వ వార్డ్ R S నెం 271/1 దానిలో 151'A చదరపు గజాలు ఉన్న స్థలం, పాత D నెం 8-187 = ప్రస్తుత D నెం 2-202 ఉన్న డాబా ఇల్లు ఈ క్రింది సరిహద్దులలో తూర్పు: పంచాయతీ రోడ్డు 40.0 అడుగులు, పశ్చిమం: ఇంటి స్థలం రత్నాల రమేష్ కు చెందినది 38.0 అడుగులు, ఉత్తరం: ఇంటి స్థలం యర్రంశెట్టి వరలక్ష్మికి చెందినది 35.6 అడుగులు, దక్షిణం: ఇంటి స్థలం ముత్యాల వీర్రాజు కు చెందినది 34.6 అడుగులు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000765891, 23660001992913, సురంపూడి పట్టాభి రామారావు, సురంపూడి లీలావతి | 29-ఏప్రియల్-25 Rs. 8,15,735/- 25-ఏప్రియల్-25 నాటికి ఎనిమిది లక్షల పదిహేను వేల ఏడు వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుత కోనసీమ జిల్లా ఆలమురు సబ్ డివిజన్, ఆలమూరు మండలం, జొన్నాడ శివారు అగ్రహారం మూల స్తాన గ్రామ పంచాయతీ, జొన్నాడ శివారు మూల స్తాన అగ్రహారం గ్రామం, గతంకాంతం 2వ నెంబరు 2.6 నెంబరు 2.6 నెంబరు 2.6 నెం. ఆ సైట్‌లోని స్క్వేర్ యార్డ్‌లు క్రింది సరిహద్దులలో D.No.2-30/1తో నేను కొత్తగా నిర్మించిన Rcc భవనం (G+1). **తూర్పు: 9 అడుగుల వెడల్పు సాధారణ వీధి ....30.0 చ. అడుగులు, పడమర: అందె రాముడు ఇల్లు మరియు స్థలం 30.6 చదరపు అడుగులు, ఉత్తరం: రాముడు సుందరరావు ఇల్లు 15.2 చదరపు అడుగులు, దక్షిణం: అరిగెల సూర్యనారాయణ ఇల్లు కొంత విస్తీర్ణం మరియు కొంత సాధారణ మార్గం ....16.10 చదరపు అడుగులు.**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001793948, సీరం నాగరాజు, స్రీరం మంగ, సీరం సిహాచలం | 13-నవంబర్-24 Rs. 8,47,411/-14-అక్టోబర్-24 నాటికి ఎనిమిది లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల పదకొండు రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా గండేపల్లి మండలం రాజానగరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిమితులు మురారి పంచాయతీ బోర్డు మురారి గ్రామం గ్రామకంఠం R S నం. 570 కలిగి ఉన్న స్థలం పూర్తి విస్తీర్ణం ACR. మధ్యలో 2-40 సెంట్లు ACR. 0-09 1/2 సెంట్లు దానిలో పడమర వైపు ACR. 0-04 సెంట్లు లేదా 195 చదరపు గజాలు లేదా 163-03 చదరపు మీటర్లు ఖాళీ స్థలం. పై సరిహద్దుల లోపల 195 చదరపు గజాలు ఖాళీ స్థలం మరియు సాధారణ మార్గాలు నీటి మార్గాలు మరియు అన్ని సాధారణ సౌలభ్య హక్కులతో. **తూర్పు: 51-0 అడుగులు బేతా టాటబ్బాయి ఇల్లు, పశ్చిమం: 49-0 అడుగులు రిమ్మలపూడి జిమ్మయ్య ఖాళీ స్థలం, ఉత్తరం: 34-0 అడుగులు పంచాయతీ రోడ్డు, దక్షిణం: 36-0 అడుగులు కమ్మ సుబ్బారావు ఇంటి కాంపౌండ్ వాల్**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660000353604, పటి నాగ దుర్గా భవానీ, పటి చంద్ర శేఖర్ శ్రీనివాస్ | 04-ఏప్రియల్-25 Rs. 8,05,299/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల ఐదు వేల రెండు వందల తొంబై తొమ్మిది రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట సబ్ డి లిమిట్స్ పలివెల పంచాయతీ పలివెల గ్రామం గ్రామకంఠం సర్వే నెం 701/5 పలివెల పంచాయతీకి సమానం 4వ బ్లాక్ 146 చదరపు గజాలు లేదా 122-07 చదరపు మీటర్ల స్థలం మరియు దానిలో డోర్ నెం 4-94 విస్తీర్ణం 350 చదరపు అడుగుల RCC డాబా సరిహద్దులు పైన ఉన్న సరిహద్దులలో 146 చదరపు గజాలు ఖాళీ స్థలం మరియు దానిలో డాబా హౌస్ లావటరీ బాత్రూమ్ గోడలు మరియు సాధారణ మార్గ మార్గాలు నీటి మార్గాలు మరియు అన్ని సాధారణ సౌలభ్య హక్కులతో **తూర్పు: 82-0 అడుగుల స్థలం పితాని వెంకటరావుకు చెందినది, పశ్చిమం: 82-0 అడుగుల స్థలం చోల్లంగి ముసలయ్యకు చెందినది, ఉత్తరం: 17-0 అడుగులు పంచాయతీ చెరువు, దక్షిణం: 15-0 అడుగులు పంచాయతీ రోడ్డు**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000706303, 23660001099394, ఉప్పిన సత్యనారాయణ, ఉప్పిన లీలా కృష్ణవేణి | 16-ఆగస్టు-25 Rs. 8,57,985/- 13-ఆగస్టు-24 నాటికి ఎనిమిది లక్షల యాభై ఏడు వేల తొమ్మిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి బేరింగ్ సంఖ్య. ఒక విస్తీర్ణం 145.2 చదరపు గజాల స్థలం మరియు Rcc భవనం దానిలో D.No.8-99 కలిగి ఉన్న R.S. నెం. 122/1 కింద చేబ్రోలు గ్రామం, ఉంగుటూరు మండలం, భీమడోలు SRO, పశ్చిమగోదావరి ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ఈ క్రింది ఉత్తర సరిహద్దులలో **తూర్పు: పంచాయిత్ రోడ్, పశ్చిమం: పంచాయిత్ రోడ్, పశ్చిమగోదావరి ఇల్లు: పంచాయిత్ రోడ్, పశ్చిమం దక్షిణం: ఆరిమిల్లి అమ్మాజీ ఇంటి స్థలం**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000516491, తాడిపల్లి రవి కుమార్, తాడిపల్లి పుష్పలత | 13-నవంబర్-24 Rs. 9,59,370/- 14-అక్టోబర్-24 నాటికి తొమ్మిది లక్షల యాభై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
146 చ.గజాల విస్తీర్ణం స్థలం మరియు అక్కడ బేరింగ్ డోర్ నెం 15-102 తణుకు మండలం తణుకు మండలం సజ్జాపురం ఎస్ఆర్‌వో పశ్చిమ గోదావరి జిల్లా ఆర్‌డి నెం. 506/8 కింద కింది సరిహద్దుల్లో **తూర్పు: టైల్డ్ హౌస్ ఆఫ్ పొనుగుమాటి వెంకాయమ్మ, పశ్చిమం: పూబ భీమేశ్వరారావు బిల్డింగ్, ఉత్తరం: పంచాయత్ రోడ్, దక్షిణం: టైల్డ్ హౌస్ ఆఫ్ కొరిమి ప్రకాశం**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000957160, మర్రిపుడి బెనర్జీ, మర్రిపూడి సుభమణి | 24-డిసెంబర్-24 Rs. 8,26,355/- 12-డిసెంబర్-24 నాటికి ఎనిమిది లక్షల ఇరవై ఆరు వేల మూడు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చేబ్రోలు గ్రామం చేబ్రోలు మేజర్ గ్రామపంచాయతీ ఏరియా భీమడోలు సబ్ డివిజన్ ఉంగుటూరు మండలం పశ్చిమగోదావరిలో కింది సరిహద్దుల్లోని 0-05 సెంట్లు 242 చదరపు గజాల స్థలం మరియు Rcc భవనం D No 9-5 మరియు రూ. 122/1 కింద. **తూర్పు: రోడ్డు, పడమర: గంథం అమ్మాజీ ఇల్లు, ఉత్తరం: నీరుకొండ సత్యవతి ఇంటి స్థలం, దక్షిణం: రోడ్డు**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 21660000591149, మద్దిపాటి వెంకట రామకృష్ణ, మద్దిపాటి సరోజ | 21-జనవరి-25 Rs. 8,10,270/-16-జనవరి-25 నాటికి ఎనిమిది లక్షల పది వేల రెండు వందల డెబ్బై రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్థిలోని అన్ని బేరింగ్ పార్సిల్ RCC రూఫ్ డాబా హౌస్ బేరింగ్ డోర్ నెం.1-40, పశ్చిమ వైపున 306 చదరపు గజాల విస్తీర్ణంలో 255-85 చదరపు మీటర్లు రూ. 76తో కప్పబడి ఉంది. పశ్చిమ చోడవరం గ్రామంలో, నల్లజర్ల మండలంలో, పశ్చిమ గో అవారి జిల్లాలోని అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్ లోపల, ఈ క్రింది సరిహద్దుల లోపల ఉంది: **తూర్పు: మద్దిపాటి నిర్మల దేవి ఇల్లు మరియు స్థలం 75'-6", పశ్చిమం: గడ్డె సాయి కుమార్ ఇల్లు మరియు స్థలం ...75%6", ఉత్తరం: కంద్రౌత్ర విజయ లక్ష్మీ ఇల్లు మరియు స్థలం " విజయ లక్ష్మి 36-6', దక్షిణం: పంచాయతీ రోడ్డు ...36'-6"**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000164012, 22660001439728, కొలుకులూరి శ్రీనివాసు, కొలుకులూరి వెంకట సత్యవతి | 21-జనవరి-25 Rs. 11,22,773/-16-జనవరి-25 నాటికి పదకొండు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
1వ అంశం: చదరపు గజాల విస్తీర్ణం మరియు నిర్మాణంలో ఉన్న R.C.C. భవనం సమీపంలోని D.No.4-86 మరియు R.S.No.237/I కింద సరిహద్దులు: తూర్పు: : బాదిరెడ్డి సోములు స్థలం, 36'00", దక్షిణం: కొలుకులూరి సావిత్రి మరియు ఇతరులు ఎడమవైపు ఉన్న స్థలం, 39'00". పశ్చిమం: . మండేపూడి వెంకట్రావు స్థలం, 3500". ఉత్తరం: 2వ ఐటం, 38'00". 2వ ఐటం: చదరపు గజాల విస్తీర్ణం మరియు నిర్మాణంలో ఉన్న R.C.C భవనం సమీపంలోని D.No.4-86 మరియు R.S.No.237/I కింద సరిహద్దులు: తూర్పు: రాయమండ్రి రామకృష్ణ స్థలం. దక్షిణం: 1వ ఐటం. పశ్చిమం: కొలుకులూరి వెంకట రమణ ఉన్న ప్రదేశం. ఉత్తరం: రాజా వీధి. రెండు వస్తువుల మొత్తం విస్తీర్ణం మాముడూరు గ్రామం యొక్క 296 చదరపు గజాల. మాముడూరు గ్రామ పంచాయతీ పరిధి, అత్తిలి S.R.O., పెనుమంట్ర మండలం, పశ్చిమగోదావరి జిల్లా. తూర్పు: బదిరెడ్డి సోములు సైట్, 36'00" పశ్చిమం: మండెపూడి వెంకట్రావు, హనుమంత రావు, 35'00", ఉత్తరం: 2వ ఐటం, 38'00% దక్షిణం: కొలుకులూరి సావిత్రి మరియు ఇతరులు వదిలివేసిన స్థలం, 39'00".

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23630000023336, ఉప్పటి ప్రసాద్, ఉప్పటి నాగమణి | 25-ఫిబ్రవరి-25 Rs. 8,58,076/- 24-ఫిబ్రవరి-25 నాటికి ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి బేరింగ్ డో.నెం. 7-144, రూ. నెం. 56/1A3, 56- 1B1A అక్కుపల్లి గోకవరం గ్రామం , భీమడోలు సబ్ డివిజన్ ఉంగటూరు మండలం, ఏలూరు జిల్లా కింది సరిహద్దులు మరియు కొలతలు **తూర్పు: చిలుకూరి పుల్లయ్య సైట్ మరియు చిలుజూరి బాపన్న సైట్ , దేవుడు పడమర: వెంకట్ కుమార్తి రోడ్డు, ఉత్తరం: వెంకట్ కుమార్తి రోడ్డు, ఉత్తరం:**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000943006, నెక్కంటి నవీన్, నెక్కంటి నాగ మౌనిక | 27-మార్చి-25 Rs. 8,86,293/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల రెండు వందల తొంబై మూడు రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
242 చదరపు గజాల స్థలం మరియు Rcc భవనం దానిలో డో. నం. 5-78/1 కలిగి ఉంది, దీనిలో కార్యనిర్వాహకుల 2/3వ విస్తీర్ణం మరియు R.S కింద దరఖాస్తుదారు యొక్క 1/3వ వంతు వాటా. నెం. 249/1 యర్రమిల్లిపాడు గ్రామం H/O నల్లమడుగు యర్రమిల్లిపాడు గ్రామ పంచాయితీ ప్రాంతం H/O నల్లమడుగు భీమడోలు S R 0 పశ్చిమ గోదావరి జిల్లా కింది సరిహద్దులలో **తూర్పు: రోడ్డు, పశ్చిమం: నెక్కంటి శ్రీనివాసరావు స్థలం, ఉత్తరం: నెక్కంటి చిన్నయ్య ఇల్లు దక్షిణం: నెక్కంటి సుబ్బారావు ఇల్లు,**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000041273, కొజులూరి వీర వెంకట ఫణి రాజు, కొజులూరి సువర్ణరత్నం | 29-ఏప్రియాల్-25 Rs. 8,51,215/- 25-ఏప్రియల్-25 నాటికి ఎనిమిది లక్షల యాభై ఒక్క వేల రెండు వందల పదిహేను రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఆ మొత్తం భాగం మరియు స్థిరాస్తి పార్సిల్ చదరపు గజాల విస్తీర్ణంలో 153 చదరపు గజాలు లేని స్థలం మరియు ఆర్.సి, సి. భవనం దానిలో ఆర్.ఎస్.నెం. 447/5 కింద సమీప డి.నెం. 5-11 అనంతపల్లి గ్రామం, గ్రామ పంచాయతీ ప్రాంతం, నల్లజర్ల మండలం, అనంతపల్లి ఎస్.ఆర్.ఓ., పశ్చిమ గోదావరి జిల్లా ప్రస్తుతం తూర్పు గోదావరి కింది సరిహద్దులు మరియు కొలతలు **తూర్పు: రోడ్డు 27'0", పడమర: నల్లజర్ల దేవానందం ఇల్లు 27'0", ఉత్తరం: పాసేజ్ వే 51'0", దక్షిణం: మోడెపల్లి విష్ణు మూర్తి ఇల్లు 51'0"**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22630000057923, ధనుకోటి సాయి రాజు, ధనుకోటి లక్ష్మీ సరస్వతి | 29-ఏప్రియాల్-25 Rs. 8,80,034/- 25-ఏప్రియల్-25 నాటికి ఎనిమిది లక్షల ఎనభై వేల ముప్పై నాలుగు రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
1వ ఐటం చదరపు గజాల విస్తీర్ణం 248 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు Rcc భవనం R S No 682 కింద D No 1-166 2వ ఐటం సరిహద్దులో ఉంది చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు Rcc భవనం D No 1-166 కింద R S No 682 సరిహద్దులో ఉంది పైన పేర్కొన్న మొత్తం విస్తీర్ణంలో రెండు ఐటంలు S Q Y 364 స్థలం Rs No 682లో నారాయణపురం రెవెన్యూ గ్రామం నారాయణపురం గ్రామ పంచాయతీ ప్రాంతం భీమడోల్ స్రో ద్వారకాతిరుమల మండలం ఏలూరు జిల్లా **తూర్పు: 1) జోగి కొండయ్య ఇల్లు మరియు స్థలం 2) జోగి కొండయ్య మరియు ధనుకోటి అంజలి మరియు మరొకటి ఉమ్మడి మార్గం, పశ్చిమం: 1) శనివరపు భాస్కరరావు ఇల్లు మరియు స్థలం 2) శనివరపు భాస్కరరావు ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: 1) 2వ అంశం స్థలం 2) వెద్రుపముల భవనం జజ్జియ్య, దక్షిణం: 1) లాయి సూర్యారావు సైట్ 2) 1వ అంశం**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 24660001425991, పాక శివరామకృష్ణ, పాక విజయ భారతి | 29-ఏప్రియాల్-25 Rs. 10,49,424/- 25-ఏప్రియల్-25 నాటికి పది లక్షల నలభై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే | 20-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఒక విస్తీర్ణం 186 చదరపు. డోర్ నెం. 2-58 తిమ్మరాజు పాలెం గ్రామం మరియు గ్రామపంచాయతీ నిడదవోలు మండలం నిడదవోలు సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం నిడదవోలు సబ్-డివిజన్ తూర్పుగోదావరి జిల్లాకు సమీపంలో R S నెం. 55/1తో కూడిన Rcc బిల్డింగ్ గజాలు ఈ క్రింది హద్దుల్లో **తూర్పుగోదావరి జిల్లా: గుంటు నరసయ్య ఎసిసి షెడ్ 34 అడుగులు, పశ్చిమం: ఎల్లి యాకోబు ఇల్లు 34 అడుగులు, ఉత్తరం: పం,చాయతీ రోడ్, దక్షిణం: మరపాపట్ల అర్జియ్య ఇల్లు 49 అడుగులు.**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000520142, గార చంటి బాబు, గార రాజు | 20-జనవరి-24 Rs. 9,93,277/- 15-జనవరి-24 నాటికి తొమ్మిది లక్షల తొంబై మూడు వేల రెండు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి మున్సిపాలిటీ రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసర్ రాజమండ్రి మున్సిపాలిటీ ఏరియా ఆర్ ఎస్ నెం. 146/2 118.1 చదరపు గజాల విస్తీర్ణంతో 98.743 చదరపు మీటర్లు ఉత్తరం వైపు భవనం భాగం కింది సరిహద్దులలో ఉంది, **తూర్పు: 18.0 అడుగుల ముత్తటి నూకాలమ్మ ఇంటి స్థలం, పశ్చిమం: 18.0 అడుగుల మున్సిపల్ రోడ్, ఉత్తరం: 36.0 అడుగులు బంగం మంగ ఇంటి ఆస్తి, దక్షిణం: 35.0 అడుగులు A—షెడ్యూల్ ఆస్తి**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23250000017553, రావూరి ప్రవీణ్ కుమార్, రావూరి రంగమ్మ | 15-మార్చి-25 Rs. 12,97,004/-14-మార్చి-25 నాటికి పన్నెండు లక్షల తొంబై ఏడు వేల నాలుగు రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
గుంటూరు రీ-డిస్ట్రిక్ట్. తాడికొండ సబ్-డిస్ట్రిక్ట్. తాడికొండ రెవెన్యూ మండలం లాం గ్రామ పంచాయతీ ప్రాంతం లాం గ్రామం డి. నెం. 346/1లో 120 చదరపు గజాల స్థలం, అసిస్టెంట్ నెం. 998 బ్లాక్ నంబర్ 5 మరియు డోర్ నంబర్ 198 ఉన్న ఆర్‌సిసి డాబా ఇల్లు, అంటే ఒపీనియన్ షెడ్యూల్ ఆస్తి సరిహద్దులుగా ఉన్నాయి. **తూర్పు: పంచాయతీ బజార్ 18.00 అడుగులు, పశ్చిమం: పంచాయతీ బజార్ 18.00 అడుగులు, ఉత్తరం: రావూరి మరియదాసు ఆస్తి అంటే, బి-షెడ్యూల్ 160.00 అడుగులు, దక్షిణం: రావూరి దీనమ్మ మరియు ఇతరులకు చెందినది ఆస్తి అంటే బి-షెడ్యూల్.**

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23250000014588, ఆరాద్యుల రాజ్యలక్ష్మి, ఆరాద్యుల వెంకటేశ్వరరావు | 7-మార్చి-25 Rs. 15,72,142/- 24-ఫిబ్రవరి-25 నాటికి పదిహేను లక్షల డెబ్బై రెండు వేల నూట నలభై రెండు రూపాయలు మాత్రమే | 19-ఆగస్టు-25 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
గుంటూరు జిల్లా నల్లపాడు ఉప జిల్లా న్యూ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెద్దపలకలూరు గ్రామం డో. నెం 222/1 లో 67 చదరపు గజాల స్థలం డోర్ నెం 9-18-120 తారకరామ నగర్-1 I E అప్షన్ షెడ్యూల్ ఆస్తి ఈ సరిహద్దుల లోపల RCC డాబాతో పాటు 67 చదరపు గజాల స్థలం సరిహద్దుగా ఉంది తూర్పు: మున్సిపల్ రోడ్డు, పశ్చిమం: ఆస్తి సుధాకర్‌కు చెందినది, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ఆస్తి మల్లయ్యకు చెందినది

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు." ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

సం/-

తేదీ : 22/08/2025 స్థలం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

## చైనాకు ద్వారాలు తెరుస్తున్న భారత్!

దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత భారత్%–%చైనా మధ్య సరిహద్దు వాణిజ్య మార్గాలు తిరిగి తెరుచుకోవడం రెండు దేశాల మధ్య కొత్త దశకు నాంది పలుకుతున్న పరిణామంగా భావించబడుతోంది. 2020లో గాల్వాన్ లోయలో జరిగిన ఘర్షణ తర్వాత హిమాచల్ ప్రదేశ్లోని షిప్కి లా, ఉత్తరాఖండ్లోని లిపులేఖ్, సిక్కింలోని నాథులా మార్గాలను భద్రతా కారణాలతో మూసివేశారు. ఆ సమయంలో సరిహద్దు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఆర్థికంగా కష్టాలను ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఈ మార్గాలు తిరిగి తెరుచుకోవడం స్థానిక వ్యాపారాలకు, పర్యాటకానికి, రెండు దేశాల వాణిజ్యానికి కొత్త ఊపును ఇస్తోంది. ఈ మార్గాల ద్వారా ఆపిల్, అక్రోట్, సేంద్రీయ టీ, ఔషధ మొక్కలు వంటి ఉత్పత్తులు చైనాకు చేరతాయి. రవాణా ఖర్చు తగ్గడం, వస్తువులు వేగంగా చేరడం వంటి ప్రయోజనాలు నేరుగా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతాయి.

ఈ పరిణామాల మధ్య మరొక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, కొందరికి టిక్టాక్ యాప్ మళ్లీ అందుబాటులోకి వస్తోందని వార్తలు రావడం. 2020లో చైనా యాప్లను నిషేధించిన తర్వాత, ముఖ్యంగా టిక్టాక్ మూసివేతతో వేలాది మంది కంటెంట్ క్రియేటర్లు తమ ఆదాయం కోల్పోయారు. ఇప్పుడు అది మళ్లీ వస్తే డిజిటల్ వినోద రంగం, సోషల్ మీడియా మార్కెటింగ్ రంగం మళ్లీ ఉత్సాహం పొందే అవకాశం ఉంది. ఇది కేవలం వినోదం మాత్రమే కాదు, రెండు దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంపొందించే సాఫ్ట్ డిప్లమసీ రూపంగా కూడా భావించవచ్చు. ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో చైనా పర్యటనకు వెళ్లనుండటం ఈ వాతావరణాన్ని మరింత బలపరుస్తోంది. ఈ పర్యటనలో వాణిజ్య పెంపు, సరిహద్దు సమస్యల పరిష్కారం, పెట్టుబడుల పెంపు, పర్యాటక సౌకర్యాల విస్తరణ వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. గత కొన్నేళ్లుగా ఉద్రిక్తతలతో కొనసాగిన సంబంధాలను సడలించడానికి ఇది ఒక కీలక దశ. చైనా పెట్టుబడులు భారతీయ మౌలిక సదుపాయాల్లోకి రావడం, భారత్ నుంచి చైనాకు అధిక నాణ్యత గల వ్యవసాయ మరియు పరిశ్రమ ఉత్పత్తులు ఎగుమతి కావడం రెండు దేశాలకు కూడా లాభదాయకం.

ఈ మార్పులు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కావు. భౌగోళిక రాజకీయ పరంగా కూడా ఇవి ప్రాధాన్యం కలిగినవే. ఈ పరిణామాల వల్ల ఆసియా ఖండంలో శక్తి సమీకరణ మారే అవకాశం ఉంది. ఇప్పటివరకు రెండు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతలు ఆసియాలోని ఇతర దేశాలపై కూడా ప్రభావం చూపించాయి. ఉదాహరణకు, దక్షిణాసియా దేశాలు భారత్, చైనా మధ్య సమతుల్య సంబంధాలు ఉండాలని కోరుకుంటాయి, ఎందుకంటే ఈ రెండు దేశాల సహకారం పెరిగితే ప్రాంతీయ వాణిజ్యం, మౌలిక సదుపాయాలు, రవాణా నెట్వర్క్ అన్నీ వేగంగా అభివృద్ధి చెందుతాయి. గ్లోబల్ మార్కెట్లో కూడా ఇది సానుకూల ప్రభావం చూపిస్తుంది. పెట్టుబడిదారులు ఈ రెండు దేశాలు సహకారం పెంచుకుంటున్నాయని చూస్తే, స్థిరత్వంపై నమ్మకం పెరుగుతుంది, ఫలితంగా పెట్టుబడులు పెరుగుతాయి. సరిహద్దు వాణిజ్య మార్గాలు తిరిగి తెరుచుకోవడం వల్ల ఆర్థిక లాభాలు ఎంత విస్తృతంగా ఉంటాయో అర్థం చేసుకోవాలంటే మొదట ఈ మార్గాల ప్రాముఖ్యతను సులభంగా చూడాలి. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కింలాంటి రాష్ట్రాలు భౌగోళికంగా పర్వత ప్రాంతాలు కావడం వల్ల ఇక్కడి ప్రజలు ప్రధానంగా వ్యవసాయం, పశుపోషణ, హస్తకళల మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే ఆపిల్, అక్రోట్, యాలకులు, టీ, కుంకుమపువ్వు, ఔషధ మొక్కలు వంటి వస్తువులు అంతర్జాతీయ మార్కెట్లో, ముఖ్యంగా చైనాలో అధిక డిమాండ్ కలిగినవే. ఈ ఉత్పత్తులు సరిహద్దు మార్గాల ద్వారా నేరుగా చైనాకు చేరితే రవాణా సమయం తగ్గుతుంది, ఖర్చు తగ్గుతుంది, రైతులకు ఎక్కువ లాభం వస్తుంది. ఈ మార్గాల ద్వారా కేవలం భారత ఉత్పత్తులు మాత్రమే కాకుండా, చైనా ఉత్పత్తులు కూడా భారత్కు తక్కువ ధరలో చేరే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు, ఎలక్ట్రానిక్ వస్తువులు, యంత్ర పరికరాలు, సౌరశక్తి ప్యానెల్లు, మెడికల్ పరికరాలు చైనాలో తక్కువ ఖర్చుతో తయారవుతాయి. ఇవి భారత్కు చవకగా చేరితే, దేశీయ పరిశ్రమల ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది, ఫలితంగా వినియోగదారులు కూడా తక్కువ ధరలకు వస్తువులు పొందగలరు. సరిహద్దు వ్యాపారం మళ్లీ మొదలవ్వడం వల్ల రవాణా రంగం, లాజిస్టిక్స్ రంగం, గిడ్డంగి సదుపాయాలు, ప్యాకేజింగ్ పరిశ్రమలన్నీ చురుకుగా పనిచేస్తాయి. కొత్తగా ఉద్యోగాలు వస్తాయి. స్థానిక యువతకు డ్రైవింగ్, గైడింగ్, అనువాదం, గిడ్డంగి నిర్వహణ వంటి రంగాల్లో ఉపాధి లభిస్తుంది. పర్యాటక రంగం కూడా దీని ద్వారా లాభపడుతుంది, ఎందుకంటే ఈ మార్గాల పక్కనే ఉన్న పట్టణాలు, గ్రామాలు కొత్తగా అభివృద్ధి చెందుతాయి, హోటళ్లు, రెస్టారెంట్లు, హస్తకళల దుకాణాలు పెరుగుతాయి. వాణిజ్యం పెరగడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుంది. ఈ ఆదాయం తిరిగి రహదారులు, పాఠశాలలు, ఆసుపత్రులు, విద్యుత్ సదుపాయాల అభివృద్ధికి ఉపయోగపడుతుంది. దీర్ఘకాలంలో ఇది ఆ ప్రాంతాల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుంది. సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి జాతీయ భద్రతకూ ఉపయోగపడుతుంది, ఎందుకంటే ఆ ప్రాంతాల్లో జనాభా స్థిరంగా ఉండటం, ఆర్థిక స్థిరత్వం పెరగడం వల్ల సరిహద్దు రక్షణ మరింత బలపడుతుంది. ఇక టిక్టాక్ మళ్లీ అందుబాటులోకి రావడం డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపును ఇస్తుంది. కంటెంట్ క్రియేటర్లకు మళ్లీ ఆదాయం వచ్చే అవకాశాలు పెరుగుతాయి. స్థానిక బ్రాండ్లు చైనీస్ మార్కెట్లో డిజిటల్ ప్రమోషన్ ద్వారా తమ ఉత్పత్తులను పరిచయం చేయగలవు. చైనాలో కూడా భారతీయ కంటెంట్, సంగీతం, సినిమాల మీద ఆసక్తి పెరుగుతుంది. ఇది సాంస్కృతిక మార్పిడికి దారితీస్తుంది, దాని ద్వారా పర్యాటక రంగానికి కూడా పరోక్ష లాభం కలుగుతుంది. రాజకీయ దృక్కోణంలో భారత్%–%చైనా సంబంధాలు కొత్త దశలోకి ప్రవేశించడం ఒక ముఖ్యమైన మలుపు. గత ఐదేళ్లుగా గాల్వాన్ ఘటన, డోక్లామ్ ఉద్రిక్తత, లడఖ్ ప్రాంతంలో సైనిక స్థితిగతులు వంటి అంశాలు రెండు దేశాల మధ్య నమ్మకాన్ని బలహీనపరిచాయి. ఈ కాలంలో భారత్ తన విదేశాంగ విధానంలో అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో క్వాడ్ ద్వారా సన్నిహిత సంబంధాలు పెంచుకుంది. చైనా కూడా పాకిస్తాన్, రష్యా, ఆఫ్రికా దేశాలతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేసింది. అయితే ఆసియా ఖండంలో శాశ్వత స్థిరత్వం సాధించాలంటే భారత్, చైనా మధ్య ప్రత్యక్ష సంభాషణ, సహకారం తప్పనిసరి. అందుకే మోదీ చైనా పర్యటన, వాణిజ్య మార్గాల తిరిగి ప్రారంభం, టిక్టాక్ వంటి సాంస్కృతిక మార్పిడుల పునరుద్ధరణ అన్నీ ఒకే దిశలో పయనిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. భవిష్యత్ అవకాశాల విషయానికి వస్తే, సరిహద్దు వాణిజ్య మార్గాలు పునరుద్ధరించబడటమే కాకుండా, కొత్త మార్గాలు కూడా ప్రారంభమయ్యే అవకాశం ఉంది. నేపాల్, భూటాన్, మయన్మార్ వంటి పొరుగు దేశాల ద్వారా భారత్%–%చైనా మధ్య రవాణా నెట్వర్క్ విస్తరించవచ్చు. ఇది కేవలం ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మాత్రమే కాదు, ప్రాంతీయ వాణిజ్యాన్ని కూడా పెంచుతుంది. ఈ నెట్వర్క్లో రహదారులు, రైల్వేలు, వాయు రవాణా, డిజిటల్ కనెక్టివిటీ అన్నీ చేరుతాయి. గ్లోబల్ మార్కెట్ కోణంలో చూస్తే, భారత్, చైనా సహకారం పెట్టుబడిదారులకు స్థిరత్వం, భద్రతపై నమ్మకం కలిగిస్తుంది. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో ఈ రెండు దేశాలు కలిపి ఒక మూడవ వంతు కంటే ఎక్కువ వాటా కలిగి ఉన్నాయి. కాబట్టి ఈ దేశాల మధ్య స్నేహపూర్వక వాతావరణం గ్లోబల్ సప్లై చైన్లో అంతరాయం లేకుండా ఉంచుతుంది. అలాగే ఆసియా ఖండం అమెరికా, యూరప్పై ఆధారపడకుండా తన సొంత ఆర్థిక శక్తిని పెంచుకునే అవకాశం ఉంటుంది.

భారత్%–%చైనా మధ్య గత ఐదేళ్లుగా కొనసాగిన ఉద్రిక్తతల తర్వాత, సరిహద్దు వాణిజ్య మార్గాల పునరుద్ధరణ, టిక్టాక్ మెల్లగా తిరిగి ప్రవేశం, ప్రధాని మోదీ చైనా పర్యటన వంటి పరిణామాలు ఒక కొత్త దశకు సంకేతాలు ఇస్తున్నాయి. ఇవి కేవలం రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు పెరగడానికే కాకుండా, ప్రాంతీయ స్థిరత్వం, భద్రత, సాంస్కృతిక మార్పిడి, డిజిటల్ సహకారం వంటి విభిన్న రంగాలలో సానుకూల ప్రభావం చూపే అవకాశముంది. సరిహద్దు మార్గాలు తిరిగి తెరుచుకోవడం స్థానిక ప్రజల జీవనోపాధిని పునరుద్ధరించడమే కాకుండా, రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు నేరుగా లాభం చేకూరుస్తుంది. టిక్టాక్ వంటి వేదికలు సాఫ్ట్ డిప్లమసీ ద్వారా సాంస్కృతిక అనుబంధాన్ని పెంపొందిస్తాయి. మోదీ పర్యటనలో జరిగే చర్చలు భవిష్యత్లో కొత్త ఒప్పందాలు, పెట్టుబడి అవకాశాలకు మార్గం సుగమం చేయవచ్చు. మొత్తం మీద, ఈ పరిణామాలు సరిగా వినియోగించుకుంటే భారత్%–%చైనా సంబంధాలు గతంలోని ఉద్రిక్తతలను అధిగమించి, పరస్పర లాభదాయకమైన సహకారానికి కొత్త బాట వేయగలవు.

# ద్వితీయ శ్రేణి నగరాలే ప్రగతికి కొత్త కేంద్రాలు

- గత కొన్ని దశాబ్దాల్లో అపారంగా విస్తరించిన నగరాలలో అభివృద్ధి అంతంతే
- జనాభా పెరిగి, రహదారులు, నీటి వనరులు, విద్యుత్, గృహ సదుపాయాలపై తీవ్ర ఒత్తిడి
- ఇటీవల ముంబై వరదలు, చెన్నై లో తుఫాన్లు, ఢిల్లీలో వాయు కాలుష్యం తో ఇబ్బందులు
- ప్రణాళిక లోపం, మౌలిక వసతుల పై ఒత్తిడులకు కనిపిస్తున్న ఫలితాలు.
- మెట్రో, బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ , స్మార్ట్ రోడ్లు ఉంటేనే ట్రాఫిక్ సమస్యలు తీరుతాయి


**తేజస్విని**
**హైదరాబాద్**




భారతదేశంలోని ఉత్తమశ్రేణి ( టయర్ -1) నగరాలైన ముంబై, ఢిల్లీ, చెన్నై, కోల్కతా, హైదరాబాద్, బెంగళూరు లాంటివి గత కొన్ని దశాబ్దాల్లో అపారంగా విస్తరించాయి. పరిశ్రమలు, ఐటీ పార్కులు, విద్యాసంస్థలు, మౌలిక సదుపాయాలు అన్నీ ఈ నగరాల్లోనే కేంద్రీకృతమవడంతో, కోట్లాది మంది ఉపాధి కోసం, చదువుకోసం, వ్యాపారం కోసం ఈ నగరాలకు వలస వచ్చారు. ఫలితంగా ఈ నగరాల జనాభా పెరిగి, రహదారులు, నీటి వనరులు, విద్యుత్, గృహ సదుపాయాలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ ఒత్తిడి కేవలం మానవ సృష్టి సమస్యలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రకృతి విపత్తుల సమయంలో మరింత తీవ్రమవుతుంది. ముంబైలో ఇటీవల జరిగిన వరదలు, చెన్నైలో తుఫాన్లు, ఢిల్లీలో వాయు కాలుష్యం ఇవన్నీ అధిక జనసాంద్రత, ప్రణాళిక లోపం, మౌలిక వసతుల పై ఒత్తిడి ఫలితాలు.

ఈ పరిస్థితి కొనసాగితే, టయర్%–%1 నగరాల జీవన ప్రమాణం పడిపోవడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థకే నష్టం కలిగే ప్రమాదం ఉంది. అందుకే ఇప్పుడు అవసరమైనది ద్వితీయ శ్రేణి (టయర్%–%2 )నగరాల అభివృద్ధి. టయర్%–%2 నగరాలు అంటే జనాభా, పరిశ్రమలు, మౌలిక వసతులు టియర్%–%1 స్థాయి వరకు ఇంకా ఎదగని కానీ వేగంగా అభివృద్ధి చెందే సామర్థ్యం ఉన్న నగరాలు. ఇవి సాధారణంగా రాష్ట్ర రాజధానులు కాని ప్రధాన జిల్లాల కేంద్రాలు .ఉదాహరణకు విశాఖపట్నం, మైసూరు, కోయంబత్తూర్, వరంగల్, తిరుపతి, గోవా, నాగపూర్, లక్నో వంటి నగరాలు.

ఈ నగరాలను సమర్థవంతంగా అభివృద్ధి చేయాలంటే మొదట వాటి రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. రైల్వేలు, జాతీయ రహదారులు, ప్రాంతీయ విమానాశ్రయాలు, మెట్రో రైళ్లు బీ ఇవన్నీ కలిపి ఈ నగరాలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పెద్ద రవాణా నెట్వర్క్లో చేర్చాలి. ఉదాహరణకు, విశాఖపట్నం నుండి హైదరాబాద్కి హైస్పీడ్ రైలు ఉంటే, అనేక పరిశ్రమలు, ఉద్యోగాలు విశాఖలోనే ఏర్పడతాయి, ప్రజలు ఉపాధి కోసం హైదరాబాద్కి వెళ్లాల్సిన అవసరం తగ్గుతుంది. అదే విధంగా, వరంగల్కి హైదరాబాద్, విజయవాడ, నాగపూర్లతో ఫాస్ట్ రోడ్ కనెక్షన్ ఉంటే, ఐటీ, విద్య, వైద్య రంగాలు వరంగల్లోనే విస్తరించగలవు.

టయర్%–%2 నగరాల్లో మెట్రో ప్రాజెక్టులు కూడా అవసరం. చాలా మంది అనుకునేలా మెట్రో కేవలం పెద్ద నగరాలకే కాదు, అభివృద్ధి చెందుతున్న మధ్యస్థ నగరాలకు కూడా అవసరం. మెట్రో, బస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ , స్మార్ట్ రోడ్లు ఉంటే ట్రాఫిక్ సమస్యలు ముందుగానే నియంత్రించవచ్చు. దీనివల్ల అక్కడ నివసించే ప్రజల జీవన ప్రమాణం పెరుగుతుంది, పరిశ్రమలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతాయి. ఇలాగే కనెక్టివిటీ పెరిగితే, టయర్%–%2 నగరాల నుంచి టయర్%–%1 నగరాలకు వలస వెళ్ళే జనాభా శాతం తగ్గుతుంది. ప్రజలు తమ స్వస్థలాల్లోనే మంచి ఉద్యోగాలు, విద్య, వైద్య సదుపాయాలు పొందగలిగితే, టయర్%–%1 నగరాలపై ఒత్తిడి సహజంగానే తగ్గుతుంది. ఫలితంగా ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి నగరాల్లో ట్రాఫిక్, కాలుష్యం, గృహ సమస్యలు కొంతవరకు తగ్గుతాయి. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు కూడా నగరాలు సులభంగా కోలుకునే సామర్థ్యం పెరుగుతుంది, ఎందుకంటే జనసాంద్రత తక్కువగా ఉంటుంది, వనరుల పై ఒత్తిడి తక్కువగా ఉంటుంది.

టయర్%–%2 నగరాల అభివృద్ధి కేవలం రవాణా సౌకర్యాలపై ఆధారపడి ఉండకూడదు. ఇవి స్వయం సమృద్ధి సాధించేలా పరిశ్రమలు, విద్యాసంస్థలు, వైద్య సేవలు, వాణిజ్య కేంద్రాలు ఏర్పడాలి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్థిక మండలాలు (సెజ్ )ను టయర్%–%2 నగరాల్లో ఏర్పాటు చేస్తే, దేశీయ మరియు విదేశీ పెట్టుబడులు సహజంగానే ఆకర్షించబడతాయి. ఉదాహరణకు, విశాఖపట్నం సెజ్ ఇప్పటికే అనేక అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షిస్తోంది. అదే మోడల్ను తిరుపతి, వరంగల్, నాగపూర్, కోయంబత్తూర్ వంటి నగరాల్లో అమలు చేస్తే, ఆర్థిక చురుకుదనం పెరుగుతుంది.

పరిశ్రమలు మాత్రమే కాకుండా, నాణ్యమైన విద్యా సంస్థలు కూడా టయర్%–%2 నగరాల అభివృద్ధికి కీలకం. మంచి విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్, మెడికల్, మేనేజ్మెంట్ కళాశాలలు ఈ నగరాల్లో ఏర్పడితే, విద్యార్థులు టయర్%–%1 నగరాలకు వెళ్లే అవసరం తగ్గుతుంది. దీనివల్ల ఆర్థిక లావాదేవీలు స్థానికంగా జరుగుతాయి, ఉపాధి అవకాశాలు కూడా స్థానికంగా పెరుగుతాయి. ఐటీ రంగాన్ని మాత్రమే పెద్ద నగరాలకు పరిమితం చేయకుండా, మధ్యస్థ నగరాల్లో ఐటీ పార్కులు, స్టార్టప్ హబ్స్ ఏర్పాటు చేయడం కూడా చాలా ముఖ్యము.

రోడ్ కనెక్టివిటీ విషయానికొస్తే, జాతీయ రహదారులు, ఎక్స్ప్రెస్ హైవేల ద్వారా టయర్%–%2 నగరాలను టయర్%–%1 నగరాలతో మరియు ఒకదానితో ఒకటి అనుసంధానం చేయాలి. ఉదాహరణకు, హైదరాబాద్%–%వరంగల్%–%విజయవాడ ఎక్స్ప్రెస్ హైవే ప్రాజెక్టు అమలు అయితే, ఈ మూడు నగరాల మధ్య వాణిజ్యం, పర్యాటకం, పరిశ్రమలు వేగంగా పెరుగుతాయి. ఇలాంటి నెట్వర్క్ మైసూరు%–%బెంగళూరు%–%చెన్నై మార్గంలో, నాగపూర్%–%పుణే%–%ముంబై మార్గంలో అమలు చేస్తే, సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుంది.రైల్వే కనెక్టివిటీ కూడా సమానంగా ప్రాముఖ్యమైంది. ప్రస్తుతం చాలా టయర్%–%2 నగరాలు రైల్వే నెట్వర్క్లో ఉన్నప్పటికీ, హైస్పీడ్ రైలు, ఎలక్ట్రిఫైడ్ ట్రాక్లు, ఆధునిక రైల్వే స్టేషన్లు లాంటి సదుపాయాలు ఇంకా తక్కువగా ఉన్నాయి. వీటిని పెంచడం వలన సరుకు రవాణా వేగంగా జరుగుతుంది, పరిశ్రమలు టయర్%–%2 నగరాల్లో స్థాపించడానికి ఆసక్తి చూపుతాయి.




మెట్రో ప్రాజెక్టుల విషయానికొస్తే, చిన్న మెట్రో నెట్వర్కు లేదా లైట్ మెట్రో వ్యవస్థలు మధ్యస్థ నగరాలకు అనువైనవి. ఉదాహరణకు, లక్నో, కోయంబత్తూర్, [illegible], విశాఖపట్నం వంటి నగరాల్లో లైట్ మెట్రో లేదా బి ఆర్ టి ఎస్ అమలు చేస్తే, నగర రవాణా సమస్యలు [illegible]గానే తగ్గుతాయి. మొత్తం మీద, రవాణా సౌకర్యాలు, పరిశ్రమలు, విద్య, వైద్యం అన్నీ సమన్వయంగా అభివృద్ధి చెందితే, ప్రజలు తమ స్వస్థలాల్లోనే ఉండి అభివృద్ధి ఫలాలను ఆస్వాదించగలరు. ఈ విధానం టయర్%–%1 నగరాలపై ఒత్తిడి తగ్గించడమే కాకుండా, దేశవ్యాప్తంగా సమానాభివృద్ధికి దోహదం చేస్తుంది.

ప్రస్తుతం భారత ప్రభుత్వం టయర్ -2 నగరాల అభివృద్ధిని ప్రోత్సహించే అనేక విధానాలు అమలు చేస్తోంది. "స్మార్ట్ సిటీస్ మిషన్" కింద ఉన్న అనేక నగరాలు టయర్ -2 నగరాలలో ఉన్నాయి. వీటిలో రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్, డిజిటల్ మౌలిక సదుపాయాలు, పర్యావరణహిత ప్రాజెక్టులు అమలు చేస్తున్నారు. అదేవిధంగా, "అమృత్" పథకం ద్వారా నీటి సరఫరా, మలిన జల శుద్ధి వంటి ప్రాథమిక సేవల విస్తరణ జరుగుతోంది. ఈ విధానాలు చిన్న, మధ్యస్థ నగరాలకు మౌలిక సదుపాయాల బలాన్ని పెంచి పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

భవిష్యత్ వ్యూహాల పరంగా, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు "బాలెన్స్డ్ అర్బన్ డెవలప్మెంట్" అనే భావనను ముందుకు తెస్తున్నాయి. దీని లక్ష్యం పెద్ద నగరాల్లోని జనాభా ఒత్తిడిని తగ్గించి, టయర్ -2 నగరాలలో పరిశ్రమలు, ఐటీ హబ్లు, రీసెర్చ్ సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు ఏర్పాటు చేయడం. ఉదాహరణకు, గ్రీన్ఫీల్డ్ ఎయిర్పోర్టులు మరియు ఇండస్ట్రియల్ కారిడార్లు అనేక టయర్ -2 నగరాల సమీపంలో ప్రణాళిక దశలో ఉన్నాయి. ఇవి పూర్తయితే, వ్యాపార కార్యకలాపాలు నేరుగా స్థానికంగా విస్తరించడానికి అవకాశం ఉంటుంది.

పెట్టుబడిదారుల ఆసక్తి కూడా గత కొన్నేళ్లలో గణనీయంగా పెరిగింది. రియల్ ఎస్టేట్ రంగం ప్రత్యేకంగా టయర్ -2 నగరాలలో వేగంగా విస్తరిస్తోంది, ఎందుకంటే భూమి ధరలు తక్కువగా ఉండటం, మౌలిక సదుపాయాలు వేగంగా అభివృద్ధి చెందడం వలన రిటర్న్ ఆన్ ఇన్వెస్ట్మెంట్ ఎక్కువగా వస్తోంది. అంతర్జాతీయ కంపెనీలు కూడా ఇప్పుడు కేవలం బెంగళూరు, ముంబై, హైదరాబాద్ లాంటి టయర్ -1 నగరాలలోనే లోనే కాకుండా, కొచ్చి, ఇండోర్, భువనేశ్వర్, సూరత్ వంటి టయర్ -2 నగరాల్లోనూ ఆఫీసులు ప్రారంభిస్తున్నాయి.

ప్రస్తుత ప్రభుత్వ విధానాలు, భవిష్యత్ ప్రణాళికలు, పెట్టుబడిదారుల ఆసక్తి అన్నీ కలసి టయర్ -2 నగరాల అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తున్నాయి. సరైన సమయానికి రవాణా, డిజిటల్, పరిశ్రమల మౌలిక సదుపాయాలు సమకూరితే, ఈ నగరాలు వచ్చే దశాబ్దంలోనే దేశ ఆర్థిక పటంలో కీలక కేంద్రాలుగా నిలుస్తాయి.

టయర్ -2 నగరాలు అభివృద్ధి చెందడం వల్ల సామాజిక పరంగా అనేక సానుకూల ప్రభావాలు ఉంటాయి. మొదటిగా, గ్రామీణ ప్రాంతాల నుండి పెద్ద నగరాలకు వలస వెళ్లే ఒత్తిడి తగ్గుతుంది. ఈ నగరాల్లోనే మంచి ఉద్యోగావకాశాలు, నాణ్యమైన విద్యా సంస్థలు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటే, ప్రజలు తమ స్వస్థలాల్లోనే స్థిరపడతారు. దీని వలన కుటుంబ బంధాలు, సామాజిక అనుబంధాలు బలపడతాయి. అంతేకాకుండా, జీవన వ్యయం పెద్ద నగరాల కంటే తక్కువగా ఉండటంతో, మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయం గల కుటుంబాలకు స్థిరమైన జీవన స్థితి లభిస్తుంది.



ఆర్థిక పరంగా చూస్తే, టయర్ -2 నగరాల అభివృద్ధి వలన దేశంలో ఆర్థిక సమతుల్యత పెరుగుతుంది. అన్ని పెట్టుబడులు, పరిశ్రమలు కేవలం కొన్ని టయర్ -1 నగరాలలోనే కేంద్రీకృతం కాకుండా, దేశవ్యాప్తంగా సమానంగా విస్తరిస్తాయి. దీని వలన కొత్త వ్యాపార కేంద్రాలు, ఎగుమతుల హబ్లు, లాజిస్టిక్స్ నెట్వర్కు ఏర్పడతాయి. స్థానిక స్థాయిలో చిన్న, మధ్యస్థ పరిశ్రమలు కూడా ఉత్సాహం పొందుతాయి. ఉదాహరణకు, వస్త్ర పరిశ్రమ సూరత్లో, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ నాగపూర్లో, ఐటీ రంగం కొచ్చి లేదా భువనేశ్వర్లో వేగంగా విస్తరిస్తాయి.

పర్యావరణ పరంగా, టయర్ -1 నగరాలపై పై ఒత్తిడి తగ్గితే కాలుష్యం కూడా తగ్గుతుంది. ట్రాఫిక్ రద్దీ, వాయు కాలుష్యం, నీటి వనరుల పై ఒత్తిడిబీ ఈ సమస్యలు తగ్గుముఖం పడతాయి. అంతేకాకుండా, కొత్తగా అభివృద్ధి చెందుతున్న టయర్ -2 నగరాలను ను గ్రీన్ సిటీ కాన్సెప్ట్ ఆధారంగా ప్రణాళిక చేయవచ్చు. అంటే, పునర్వినియోగ శక్తి వనరులు, వర్షపు నీటిని సేకరించే వ్యవస్థలు, ఎలక్ట్రిక్ బస్సులు వంటి పర్యావరణహిత మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం సులభం. పెద్ద నగరాల్లో ఇవి చేయడం కష్టం, ఎందుకంటే అక్కడ భూమి కొరత మరియు అధిక జనసాంద్రత ఉంది.

ప్రపంచంలోని అనేక దేశాలు తమ ద్వితీయ శ్రేణి నగరాలను సమర్థవంతంగా అభివృద్ధి చేసి, ప్రథమ శ్రేణి నగరాలపై ఒత్తిడిని తగ్గించాయి. ఉదాహరణకు, చైనాలో షెన్జెన్ ఒక చిన్న చేపల పట్టణం నుండి ప్రపంచ ఐటీ, తయారీ కేంద్రంగా ఎదిగింది. బీజింగ్, షాంఘై వంటి ప్రథమ శ్రేణి నగరాలపై ఒత్తిడి తగ్గించడానికి, చైనా అనేక మధ్యస్థ నగరాలను హైస్పీడ్ రైల్వేలు, విమానాశ్రయాలు, పారిశ్రామిక పార్కులతో అనుసంధానం చేసింది. ఫలితంగా, ఆర్థిక వృద్ధి దేశవ్యాప్తంగా సమానంగా విస్తరించింది.

అమెరికాలో కూడా ఆస్టిన్ , శార్లెట్ , డెన్వర్ వంటి నగరాలు శాన్ ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, లాస్ ఏంజెలెస్ లాంటి ప్రథమ శ్రేణి నగరాల కంటే తక్కువ ఖర్చుతో మంచి జీవన నాణ్యత, ఉద్యోగ అవకాశాలను అందిస్తున్నాయి. దీని వల్ల టెక్నాలజీ, ఫైనాన్స్, ఎడ్యుకేషన్ రంగాలు ఈ నగరాల్లో వేగంగా పెరిగాయి. యూరప్లో జర్మనీ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. బెర్లిన్, మ్యూనిక్ వంటి పెద్ద నగరాలకే కాకుండా, హాంబర్గ్, ఫ్రాంక్ఫర్ట్, స్టుట్గార్ట్ వంటి మధ్యస్థ నగరాలను సమానంగా అభివృద్ధి చేయడం వలన దేశవ్యాప్తంగా ఆర్థిక బలం విస్తరించింది. ఇది భారతానికి ఒక ముఖ్యమైన పాఠం. అంటే, మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సేవలు కేవలం కొన్ని ప్రాంతాల్లో కాకుండా, దేశమంతా విస్తరించాలి.

భారత్ ఈ ఉదాహరణల నుండి నేర్చుకోవాల్సిన పాఠం ఏమిటంటే, ద్వితీయ శ్రేణి నగరాల్లో పెట్టుబడులు కేంద్రీకరించడం ద్వారా మాత్రమే ప్రథమ శ్రేణి నగరాల సమస్యలను తగ్గించవచ్చు. రైల్వేలు, మెట్రోలు, హైవేలు, ఎయిర్ కనెక్టివిటీ, డిజిటల్ మౌలిక సదుపాయాలు సమానంగా విస్తరించాలి. అలాగే, స్థానిక ప్రతిభను ఉపయోగించుకునే విధంగా విద్యా మరియు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

భారతదేశం ప్రస్తుతం పట్టణీకరణ వేగంగా జరుగుతున్న దశలో ఉంది. ప్రథమ శ్రేణి నగరాల అభివృద్ధి కొనసాగుతున్నప్పటికీ, వాటిపై ఒత్తిడి పెరిగిపోతోంది. సహజ విపత్తులు, మౌలిక సదుపాయాలపై ఒత్తిడి, జీవన వ్యయం పెరగడం వంటి సమస్యలు పరిష్కరించాలంటే, ద్వితీయ శ్రేణి నగరాలను సమర్థవంతంగా అభివృద్ధి చేయడం తప్పనిసరి. ఇది కేవలం జనాభా పంపిణీని సమతుల్యం చేయడమే కాకుండా, ఆర్థిక వృద్ధిని దేశవ్యాప్తంగా విస్తరింపజేస్తుంది. ప్రపంచంలోని విజయవంతమైన ఉదాహరణలు చూపిస్తున్నట్టే, రవాణా, పరిశ్రమలు, డిజిటల్ కనెక్టివిటీ, పర్యావరణహిత ప్రణాళికలను కలిపి అమలు చేస్తే, ద్వితీయ శ్రేణి నగరాలు భారత భవిష్యత్తు అభివృద్ధి ఇంజిన్లుగా మారతాయి. భారతం కూడా ఇదే మార్గంలో నడిస్తే, రాబోయే దశాబ్దాల్లో ప్రథమ శ్రేణి నగరాలు గ్లోబల్ ఫైనాన్స్ మరియు ఇన్నోవేషన్ హబ్లుగా, ద్వితీయ శ్రేణి నగరాలు మాన్యుఫాక్చరింగ్, టెక్నాలజీ, సేవా రంగాల ప్రధాన కేంద్రాలుగా ఎదగగలవు. ఇది ఒకే నగరం ఆధారిత అభివృద్ధి మోడల్ నుంచి అన్ని నగరాలు కలసి ఎదిగే సమతుల్య అభివృద్ధి మోడల్ వైపు తీసుకెళ్తుంది. ఇది కేవలం మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కాదు, ఇది భారతదేశ భవిష్యత్తుకు పునాది వేసే జాతీయ వ్యూహం. సమాన అవకాశాలు, సమాన సదుపాయాలు, సమాన అభివృద్ధి ం ఇవే రేపటి శక్తివంతమైన, స్థిరమైన భారతానికి మూల సూత్రాలు. ప్రథమ శ్రేణి నగరాలపై అధిక జనాభా ఒత్తిడి, పెరుగుతున్న జీవన వ్యయం, రవాణా సమస్యలు, సహజ విపత్తుల ముప్పు వంటి సవాళ్లు భారత అభివృద్ధి దిశను అడ్డుకోవడానికి కారణమవుతున్నాయి. ఈ పరిస్థితి నుంచి బయటపడటానికి ద్వితీయ శ్రేణి నగరాల సమగ్ర అభివృద్ధి అత్యవసరం. రైల్వేలు, హైవేలు, మెట్రోలు, విమానాశ్రయాలు, డిజిటల్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలను సమానంగా విస్తరించడం ద్వారా ఉద్యోగాలు, వ్యాపారాలు, విద్య, వైద్యం వంటి అవకాశాలు ప్రజలకు వారి స్వంత నగరాల్లోనే లభిస్తాయి. దీని వలన పెద్ద నగరాలకు వలస తగ్గి, ప్రథమ శ్రేణి నగరాలపై ఒత్తిడి తగ్గిపోతుంది. ద్వితీయ శ్రేణి నగరాలు అభివృద్ధి చెందితే, ఆర్థిక వృద్ధి దేశవ్యాప్తంగా సమానంగా విస్తరిస్తుంది, సామాజిక అసమానతలు తగ్గుతాయి, పర్యావరణానికి అనుకూలమైన పట్టణీకరణ సాధ్యమవుతుంది. ఇది కేవలం ఒక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు కాదు, ఇది భారత భవిష్యత్తు కోసం ఒక సమతుల్య అభివృద్ధి దిశలో తీసుకోవాల్సిన వ్యూహాత్మక నిర్ణయం. సమాన అవకాశాలు, సమాన సదుపాయాలు, సమాన అభివృద్ధి బీ ఇవే రేపటి శక్తివంతమైన భారతానికి పునాది.

# రైతుకు 'ఎరువు' కరువు


**పట్ట. హరి ప్రసాద్,**
**8790 84 3009**


తెలుగు రాష్ట్రాల్లో రైతులకు ఎదురైతున్న ప్రధాన సమస్య యూరియా కొరత. ఎక్కడికి అక్కడ లైన్ లో నిలబడి యూరియా కోసం రైతులు పడి కాపులు కాస్తున్నారు. తెలంగాణకు సరఫరా కావాల్సిన యూరియాను కేంద్రం ఇంకా సరఫరా చేయలేదని అగ్రికల్చర్ మంత్రి తుమ్మల ప్రకటన చేసారు. అయితే పార్లమెంట్లో రాష్ట్ర ఎంపీలు చేసిన ధర్నాలతో తమ రైతుల కష్టాలను దేశానికి తెలిసేలా చేసి కొంతమేర సమస్యను సద్దుమణిగించేలా ప్రయత్నించిను. ఈ సీజన్లో రాష్ట్రానికి 9.80 లక్షల టన్నుల యూరియా అవసరముండగా 5.32 లక్షల టన్నులే సరఫరా చేసింది.

తెలంగాణలో 1.20 కోట్ల ఎకరాల్లో సాగు అంచనా. అయితే పంటలేసి 2 నెలలు అవుతున్నా ఎరువుల సరఫరాలో కేంద్రం పట్టించుకోవడం లేదు. రైతుల తరపున కేంద్రం నుంచి భరోసా ఉంటుందని కేంద్ర మంత్రులు కిషన్రెడ్డి, బండి సంజయ్ అంటున్నారు. కానీ కేంద్రాన్ని అడగడం లేదు. ఈ విషయంలో టిఆర్ఎస్ కూడా ప్రజల తరపున చేయాల్సింది కొనసాగిస్తూనే ఉంది. ప్రజలు అధికారం మార్చింద్రు.. విధానాలు మారినాయి.. బిఆర్ఎస్ ఉండి ఉంటే ఇలాంటి సమస్యకు దూరం ఉండేదేమో అంటూ సమర్ధనలో బిఆర్ఎస్ పడింది. పార్టీల భరోసాను పక్కనపెడితే మధ్యలో నలిగిపోతున్నది మాత్రం తెలంగాణ రైతాంగం.

రైతంగమే ప్రధాన అంశంగా పదవిలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన పోరాటానికి దిగకపోవడం కూడా పరోక్షంగా రైతులకు నష్టమే జరిగింది. సకాలంలో అందాల్సిన ఎరువులు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సీజన్ కు యూరియా 25 లక్షల టన్నులు అవసరం అయితే మనకు చేరింది మాత్రం 18 లక్షల టన్నుల యూరియా మాత్రమే. వచ్చిన అరకొర ఎరువుల కోసం రైతులు తెల్లవారుజాము నుంచి కాసినా ఒక్క బస్తానే దొరకుతున్న దుస్థితి. కేంద్రం మాత్రం సమస్య పెద్దగా లేదని సమర్థించుకుంటున్నా క్యూలైన్లలో గంటలకొద్దీ అన్నదాతలు పడుతున్న అవస్థలే సాక్ష్యం. చాలాచోట్ల యూరియా, డిఎపి లభ్యత తక్కువగా ఉందని సర్కార్ లెక్కలే చెబుతున్నాయి.

రైతులు రోడ్లెక్కి ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నా పట్టింపు లేదు. ప్రస్తుతమున్న నిల్వలు ఎటు తరలుతున్నాయో తెలియని పరిస్థితి. సహకార సొసైటీలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు చేరిన ఎరువులు కొంతమంది ధనికులకు, పలుకుబడి ఉన్నవారికే చేరుతున్నాయని రైతుల ఆవేదన చెందుతున్నారు. ప్రయివేటు డీలర్లు బ్లాక్ చేసి ఎక్కువ ధరలకు అమ్ముకోవడం, బ్లాక్ మార్కెట్ కు తరలించడం వంటి అంశాలపై ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం బాధాకరం. కేంద్ర ప్రభుత్వం ఎరువుల విషయంలో కావాలనే నష్టానికి చేస్తుందని వ్యవసాయ శాస్త్రజ్ఞుల తో పాటు పలువురు మేధావుల మాట. సొంత రాష్ట్రంలోనే కేంద్రానికి చెందిన కొందరు నేతలు అనుకూలంగా మాట్లాడేస్తున్నారు కానీ సమస్యను పరిష్కరించేలా పాటుపడడం లేదు. బాధ్యతను భారంగా తీసుకోవడంపై పలు విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. ఇక ఎరువులు యూరియాను పక్కన పెడితే రైతులు ఎక్కువగా సేంద్రియ వైపు మల్లాలని పరోక్షంగా కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది.

ఒకపక్క ఎరువుల కర్మాగారాలను ప్రోత్సహిస్తున్నామంటూనే సేంద్రియ పై ఎక్కువ ఫాకస్ చేయాలని చెప్పడం దేనికి నిదర్శనం. లాభాల వరకు కర్మగారాలు.. రైతులకు మాత్రం మిగిలింది ఖర్మనే. రాష్ట్రంలో రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ఏడాదికి 12 లక్షల టన్నుల ఎరువులను ఉత్పత్తి చేస్తోంది. అందులో రాష్ట్ర వాటా 11 శాతం. మన అవసరాలు మాత్రం తీర్చడం లేదు. మన దగ్గర ఎరువులను ఉత్పత్తి చేస్తూ ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయడం అన్యాయం. ఇలాంటి అన్ని అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంతో చర్చించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రానికి సరిపడా ఎరువులను సాధించేందుకు ఒత్తిడి తేవాలి. అవసరమైతే అన్ని



రాజకీయ పక్షాలను ఐక్యం చేసి పోరాటానికి సిద్ధపడాలి. ఇప్పటికైనా రైతుల పేరుతో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం.. రావలసిన ఎరువుల వాటాపై కేంద్రంతో స్పష్టమైన పోరాటం చేస్తేనే పరిష్కారానికి మార్గం.


**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**

**మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## టి-చిప్ బృందం తైవాన్ సంస్థలతో సెమీకండక్టర్ చర్చలు

### టి-చిప్ ప్రతినిధులు తైవాన్ అగ్రగామి సంస్థలతో సాంకేతిక సహకారంపై చర్చలు నిర్వహించారు



అగ్రగామి తైవాన్ సంస్థల ఆర్మ్, సినాప్సిస్, టి.ఎస్.ఎం.సి, ఫారడే టెక్నాలజీలతో టి–చిప్ ప్రతినిధి బృందం నిర్వహించిన సమావేశాలు తెలంగాణలో సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధికి కీలకంగా నిలిచాయి. ప్రపంచ సెమీకండక్టర్ ఉత్పత్తిలో 65 శాతం వాటా ఉన్న తైవాన్ సంస్థలతో భాగస్వామ్యం ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్య మార్పిడి, చిప్ రూపకల్పన, తయారీ రంగాలలో సంయుక్త కార్యక్రమాలకు వీలు కల్పించారు. ఆర్మ్ సంస్థ తెలంగాణ విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లతో ఆర్మ్ ప్రాసెసర్ సాంకేతికతను అనుసంధానం చేయడం, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలను చర్చించింది. భద్రతా– చిప్ శిక్షణ, సంయుక్త ప్రయోగశాలలు, పరిశోధన అభివృద్ధిపై సినాప్సిస్‌తో సహకారం గురించి చర్చలు జరిగాయి. ప్రపంచంలో అతిపెద్ద సెమీకండక్టర్ తయారీదారుడైన టి.ఎస్.ఎం.సి సంస్థతో విద్యార్థుల మార్పిడి, పరిశ్రమ%–%విద్యా సహకారం అంశాలు చర్చింపబడ్డాయి. ఫారడే టెక్నాలజీతో సిస్టమ్ ఆన్ చిప్ శిక్షణ, అధునాతన చిప్ డిజైన్ అవకాశాలపై చర్చలు జరిగాయి. స్ప్రింగ్ సెమీకండక్టర్ సీఈఓ కెన్ ఖు మరియు డబ్ల్యూ.టి.ఐ.టి.సి ఆసియన్ అధ్యక్షుడు మారుతి కుర్మా హాజరుకావడం ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ మద్దతును ఇచ్చింది. టి–చిప్ మిషన్ ద్వారా తెలంగాణలో సెమీకండక్టర్ రంగం అభివృద్ధి, నూతన ఆవిష్కరణలకు పునాది వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి అని సందీప్ కుమార్ మక్తాల్ తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మక్తాల మాట్లాడుతూ "ఈ చర్చలు తెలంగాణ సెమీకండక్టర్ నైపుణ్య మార్పిడి మార్గాన్ని నిర్మించడంలో పునాది రాళ్లుగా నిలుస్తాయి. ప్రపంచ అగ్రగాములతో అనుసంధానమవడం ద్వారా మా విద్యార్థులు, స్టార్టప్స్, పరిశోధకులు తదుపరి తరపు చిప్ ఆవిష్కరణలో అర్థవంతమైన పాత్ర పోషించేలా మేము సిద్ధం చేస్తున్నాం.

## మొక్కజొన్న పంటకు 'అశితాకా' కలుపు నివారణ మందు

### గోద్రెజ్ ఆగ్రోవెట్ అశితాకా ద్వారా మొక్కజొన్న పంటలలో కలుపు



గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్, ఐఎస్కె జపాన్ భాగస్వామ్యంతో కలిసి మొక్కజొన్న పంటల కోసం 'అశితాకా' అనే వినూత్న కలుపు నివారణ మందును ఆవిష్కరించింది. ఇది గడ్డి మరియు వెడల్పాటి ఆకులు గల కలుపును 2–4 ఆకుల దశలో సమర్థవంతంగా నియంత్రిస్తుంది. ఈ మందు వాడటం ద్వారా మొక్కలు ఆరోగ్యంగా ఎదిగి, తేమ మరియు పోషకాలు మెరుగ్గా వినియోగించుకునేలా అవుతాయి. ఇది మొక్కజొన్న దిగుబడిని పెంచడంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరపరిచేలా చేస్తుంది.

అశితాకా ప్రస్తుతం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో అందుబాటులోకి తీసుకువచ్చారు. రాబోయే కాలంలో దేశవ్యాప్తంగా మొక్కజొన్న పండించే ఇతర రాష్ట్రాల్లోనూ విడుదల చేయాలని గోద్రెజ్ ఆగ్రోవెట్ లక్ష్యంగా పెట్టుకుంది. వాతావరణ మార్పులు, ముడి పదార్థాల లభ్యత వంటి సవాళ్ల మధ్య రైతులకు నూతన పరిశోధనాధారిత పరిష్కారాలు అందించడం, వారి దిగుబడి మరియు లాభాలను మెరుగుపరచడంలో ఈ ఉత్పత్తి కీలకపాత్ర పోషించనుంది.

## జీడీపీ ఆశాజనకంగా – ప్రైవేట్ పెట్టుబడులకు ఇప్పుడు అవకాశం

### భారత ఆర్థిక వృద్ధి 6.8% నుంచి 7.0% మధ్య ఉండొచ్చని అంచనా

SBI
The banker to every Indian

సెంట్రల్ చేసిన ప్రభుత్వ మూలధన పెట్టుబడులు భారత ఆర్థిక వృద్ధికి కీలక ఆధారంగా నిలుస్తున్నాయి. ఎస్బిఐ డైనమిక్ ఫ్యాక్టర్ మోడల్ ప్రకారం, క్యూ1 ఆర్థిక సంవత్సరం 26లో జీడీపీ వృద్ధి 6.9%గా అంచనా వేయబడింది. ప్రభుత్వ పెట్టుబడి గణాంకాలు దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపిస్తున్నాయి %–% వీటి ప్రభావం తాత్కాలికం కాదని, అది దేశ ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచే దిశగా వ్యవహరిస్తుందని స్పష్టం అవుతోంది. అయినప్పటికీ, ప్రైవేట్ పెట్టుబడుల పాత్ర లోపించడంతో వృద్ధి స్థాయిలో మరింత దూకుడు కనిపించలేదు.

వ్యవసాయ ఉత్పత్తుల పెరుగుదల, ట్రాక్టర్ అమ్మకాల్లో గణనీయమైన వృద్ధి వంటివి గ్రామీణ వినియోగం పునరుజ్జీవనాన్ని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, విదేశీ అంశాలు, ముఖ్యంగా అమెరికా విధించిన పన్నులు, భారతీయ ఎగుమతులపై ప్రభావం చూపుతుండటంతో, ఎగుమతి ఆధారిత రంగాలపై ఒత్తిడి ఉంది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ పెట్టుబడిదారులు "వృద్ధి 2.0"కు దారి తీయకపోతే, గ్లోబల్ (స్థానికంగ్లోబల్) పోటీకి సిద్ధమవాల్సిన సమయం వచ్చిందని నివేదిక సూచిస్తోంది.

## పశు వ్యవసాయాన్ని గ్లోబల్ చేయాలన్న సంకల్పంతో సిఎల్ఎఫ్ఎంఎ

### హైదరాబాద్‌లో ముగిసిన ఎగుమతులు పెంపొందింపుపై ప్రత్యేక దృష్టి



హైదరాబాద్‌లో సిఎల్ఎఫ్ఎంఎ ఆఫ్ ఇండియా 58వ వార్షిక సమావేశం మరియు 66వ జాతీయ సింపోజియం ఘనంగా ముగిసింది. "భారతదేశంలో పశు వ్యవసాయం %–% ముందుకు వెళ్ళే దారి" అనే థీమ్‌తో జరిగిన ఈ రెండు రోజుల సదస్సుల్లో, పశు ఆహార పరిశ్రమకు సంబంధించిన ప్రముఖులు, విధాన నిర్ణయకులు, నిపుణులు, ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామీణ జీవనోపాధి, పోషక భద్రత మరియు గ్లోబల్ మార్కెట్లో భారత స్థానం పెరగడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి.

సిఎల్ఎఫ్ఎంఎ చైర్మన్ శ్రీ దివ్య కుమార్ గులాటి మాట్లాడుతూ, భారత్ ప్రపంచంలో అతిపెద్ద పశు సంపద కలిగిన దేశమని, 13% పాలు ఉత్పత్తి చేస్తున్నదని, ఇది వ్యవసాయ జీవిఏలో 30.23% కు తోడ్పడుతుందని తెలిపారు. ఎగుమతుల ప్రోత్సాహానికి ఇ.ఓ.జెడ్.లు, లైవ్‌స్టాక్ ఎగుమతి అభివృద్ధి సంస్థ ఏర్పాటును ప్రతిపాదించినట్లు వెల్లడించారు. ఇది గ్లోబల్ ధరల సమతుల్యత, సరళమైన రేగ్యులేటరీ విధానం మరియు కొత్త మార్కెట్ల సృష్టికి దోహదపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో సిఎల్ఎఫ్ఎంఎ స్మరణిక విడుదల, అవార్డుల ప్రదానం మరియు నెట్‌వర్కింగ్ డిన్నర్‌తో ముగింపు జరిగింది.

## పేటీఎం సిఇఒ విజయ్ శేఖర్ శర్మ ఏ కపిల్ షో

### విజయ్ శేఖర్ శర్మ హాస్యం, గోల్గప్పలతో ఆకట్టుకున్న షో!



ఈ వారం నెట్‌ఫ్లిక్స్ లో ప్రసారమయ్యే "ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో" సీజన్ 3 ఎపిసోడ్‌లో భారతదేశ ప్రముఖ స్టార్టప్ సిఇఒలు – బోట్‌కి చెందిన అమన్ గుప్తా, మామా అర్థ్‌కి చెందిన ఘజల్ ఆలఘ్, ఓయో వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్, మరియు పేయ్టీఎం సిఇఒ విజయ్ శేఖర్ శర్మ – కపిల్ శర్మతో కలిసి అలరిస్తారు. విజయ్ తన చిన్న పట్టణ జీవితం, ఇంజినీరింగ్ రోజుల్లోని ఇంగ్లిష్ సమస్యలు, మరియు గోల్గప్పల మీద ఉన్న ప్రేమను హాస్యంతో పంచుకున్నారు.

కపిల్ అడిగిన "ఎంత డబ్బుంటే బాగుంటుంది?" అన్న ప్రశ్నకు విజయ్ "ఒకటి రెండు లక్షలు సరిపోతుంది" అని నవ్విస్తూ చెప్పారు. దానికి కపిల్ సమాధానంగా "బాకీ మాకే పేటీఎం చేయండి" అని సరదాగా చెప్పారు. విజయ్ మాట్లాడుతూ, భాష విజయానికి అడ్డుకాదని, కపిల్‌నే ఓ స్ఫూర్తిగా చెప్పారు. ఈ ఎపిసోడ్‌లో స్ఫూర్తిదాయకమైన ప్రయాణాలు, కలకాలం గుర్తుండిపోయే నవ్వులు, మరియు భారత సిఇఒ గ్లోబల్ విజయం గురించి చర్చలు చోటు చేసుకున్నాయి."ఆప్ ఇస్ బాత్ కా ఏక్ ఎగ్జాంపుల్ హెూ కే భాషా కభీ సక్సెస్ కా మధ్యం నహీ హెూతీ" అంటూ కపిల్‌ను విజయ్ ప్రశంసించారు. భారతదేశం నిజంగా గ్లోబల్‌గా దూసుకుపోతోందని, చాలా మంది భారతీయ సీఈఓ లు ప్రపంచంలోని అతిపెద్ద కంపెనీలకు నాయకత్వం వహిస్తున్నారని గజల్ అలఘ్ తెలిపారు. హాస్య చతురత, ప్రేరణ మరియు మొత్తం గొల్ గొప్ప చర్చ, ఈ ఎపిసోడ్ సక్సెస్ మరియు స్టాండ్–అప్ యొక్క బ్లాక్‌బస్టర్ సమ్మేళనంగా ఉంటుందని హామీ ఇస్తోంది, ఆగస్ట్ 23న , నెట్‌ఫ్లిక్స్ యొక్క ది గ్రేట్ ఇండియన్ కపిల్ షో సీజన్ 3లో మాత్రమే ఇది ప్రసారమవుతుంది!

## షెల్ హెలిక్స్ - శక్తిని ఆవిష్కరించే నూతన శకం ప్రారంభం

### ఎపిఐ ఎస్ క్యూ ప్రమాణాలతో, శక్తివంతమైన నూతన రూపంలో ప్రారంభం



షెల్ ఇండియా తన ప్రీమియం మోటార్ ఆయిల్ షెల్ హెలిక్స్ అల్ట్రాను అత్యాధునిక 2025 ఎపిఐ ఎస్ క్యూ ప్రమాణాలను కలిగి ఉన్న నూతన రూపంలో విడుదల చేసింది. ఈ నూతన ఆయిల్, శుద్ధమైన సహజ వాయువుతో తయారయ్యే ప్యూర్ ప్లస్ టెక్నాలజీ ఆధారంగా రూపొందించబడింది. దీని ద్వారా ఇంజిన్ శక్తి 1.8% పెరగడమే కాకుండా, స్పందన 3.4% మెరుగవుతుంది. ఇది దీర్ఘకాలిక ఇంజిన్ ఆరోగ్యానికి తోడ్పడుతూ, మృదువైన డ్రైవింగ్ అనుభూతిని అందిస్తుంది. దీనికి తోడు, నూతన ప్యాకేజింగ్ డిజైన్ వినియోగదారుల సౌలభ్యం కోసం మరింత ఆకర్షణీయంగా రూపొందించబడింది. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా, షెల్ గ్లోబల్ క్యాంపెయిన్ 'లోపల ఉన్న శక్తిని విడుదల చేయండి' భారతదేశంలో ప్రారంభమైంది. ఫెరారీ డ్రైవర్లు చార్లెస్ లెక్లెర్క్ మరియు లూయిస్ హామిల్టన్ ఇందులో ముందుగా పాల్గొన్నారు. రెండు రోజుల ఈ ఈవెంట్‌లో ఫెరారీ పిట్ స్టాప్ డెమో, బిఎండబ్ల్యూ ఎం మోటార్‌స్పోర్ట్స్ డ్రైవింగ్ అనుభవం, ఫ్యాన్ జోన్ గేమ్స్ వంటి అనేక ఆకర్షణలు కలిగి ఉండి, షెల్ యొక్క నూతన శకానికి అద్భుత ఆరంభంగా నిలిచింది. 18 ఏళ్లుగా ప్రపంచంలో నెం.1 లుబ్రికెంట్ సప్లయర్‌గా నిలుస్తూ, షెల్ తన నూతన శ్రేణితో మరింత శక్తివంతంగా ముందుకు సాగుతోంది.

## మిర్యాలగూడలో రామరాజ్ షోరూమ్ ప్రారంభం



"గౌరవనీయులకు" అనే ముద్రతో అమ్ముడవుతున్న రామరాజ్ కాటన్ దుస్తుల కంపెనీ దక్షిణ రాష్ట్రంలో తెల్లటి దుస్తుల అమ్మకాలలో మంచి పురోగతిని సాధించింది. సంప్రదాయం మరియు సంస్కృతిని కాపాడుకోవడానికి ఆసక్తిగా కేంద్రాలలో తన షోరూమ్‌లను ప్రారంభించింది. తాజాగా రామ్‌రాజ్ కాటన్ కంపెనీ తన తదుపరి కొత్త షోరూమ్‌ను మిర్యాలగూడలో ప్రారంభించింది ఈ షోరూమ్‌ను మిర్యాలగూడ. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి ప్రారంభించగా కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి, పగిడిమర్రి గోవర్ధన చారి దీపం వెలిగించారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్– శ్రీమతి. చిలుకూరి రాందేవి శ్యామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రామరాజ్ కాటన్ వ్యవస్థాపకుడు – ఛైర్మన్ శ్రీ. కె.ఆర్. నాగరాజన్ సభకు ఘనస్వాగతం పలికారు.

## ఉద్యానవన పంటలు కోసం బేయర్ కామాలస్

### బేయర్ కామలస్ కొత్త పురుగుమందు విడుదల చేసింది



అనంతపురం:

వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ రంగాలలో అత్యున్నత సామర్థ్యాలు కలిగిన అంతర్జాతీయ సంస్థ బేయర్ భారతీయ ఉద్యానవన రైతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వినూత్నమైన క్రిమిసంహారక మందు కామలస్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. హాఈ సందర్భంగా బేయర్ యొక్క క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు మాట్లాడుతూ

ఆకు/ కాయ తొలిచేహొమరియు రసం పీల్చే కీటకాలను సమర్థవంతంగా నిర్వహించటంలోహా కామలస్ తోడ్పడుతుందన్నారు. హాఇది ఉద్యానవన పంటల సాగులో అవసరమైన తోడ్పాటును అందిస్తుందని, భారతదేశంలోని కీలకమైన రాష్ట్రాలలోని ఖరీదైన కూరగాయల మార్కెట్లను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన కామలస్ ఆగస్టు 2025 నుండి పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటకలలో అందుబాటులో ఉంటుందన్నారు.

భారతీయ కూరగాయల రైతులు, ముఖ్యంగా చిన్న కారుహొరైతులు , ఆకు/ కాయ తొలిచేహొమరియు రసం పీల్చే కీటకాల ముట్టడి నుండి అధిక ఒత్తిడిని ఎదుర్కొంటుంటారని, దీనికి తరచుగా పంటపై స్ప్రే చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇది, ఇప్పటికే ఉన్న ఉత్పత్తుల తగ్గుతున్న ప్రభావంతో కలిపి, ప్రత్యేక అవసరాల అంతరానికి దారితీస్తుందన్నారు. బేయర్

కామలస్ ఈ అంతరాన్ని ఒక వినూత్న ద్వంద్వ తరహా చర్యతో పరిష్కరిస్తుంది, ఇది కీటకాలు త్వరగా తినకుండా ఆపుతుందన్నారు.

మొక్కను లోపల నుండి, వేర్లు మరియు ఆకుల ద్వారా రక్షిస్తుంది. ఇది దీర్ఘకాలిక రక్షణను అందిస్తుంది, పదే పదే స్ప్రేల అవసరాన్ని తగ్గిస్తుంది రైతులకు సమయం,ఇతర ఖర్చులు , శ్రమను ఆదా చేస్తుంది. కూరగాయల పెంపకందారులు, ముఖ్యంగా టమోటా, వంకాయ, మిరపకాయ, క్యాబేజీ మరియు బెండకాయ పంటలను పండించే వారు,పంట

ప్రారంభదశలలో ఉపయోగించినప్పుడు కామలస్‌ను శక్తివంతమైన పరిష్కారంగా కనుగొంటున్నారన్నారు.

భారతదేశ పోషక భద్రతా అవసరాలను తీర్చడంలో కూరగాయల పంటలు అత్యంత కీలకంగా ఉన్నాయని, ప్రపంచ ఎగుమతి ఆర్థిక వ్యవస్థలో దేశ స్థానాన్ని బలోపేతం చేయడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. కూరగాయల వినియోగం పెరుగుతున్న కొద్దీ, పంట ఉత్పాదకత , నాణ్యతను నిర్ధారించడం మరింత కీలకం అవుతుందన్నారు. కామలస్‌తో, టాము తదుపరి తరం పురుగుమందును తీసుకువచ్చాము , ఇది కీటకాల నిర్వహణను బలోపేతం చేయడమే కాకుండా భారతదేశం , ప్రపంచానికి స్థిరంగా, అధిక నాణ్యత గల కూరగాయల వాల్యూ చైన్ నిర్మించడంలో కూడా దోహదపడుతుంది.." అని అన్నారు.

## సెప్టెంబర్ 3 ,4వ తేదీల్లో జిఎస్‌టి కౌన్సిల్ భేటీ

### సామాన్యులకు ఉపశమనం కలిగించేలా కొత్త పన్నులపై చర్చించే అవకాశం-యావత్ దేశం ఆసక్తి గా ఎదురు చూపులు



జిఎస్ టి కౌన్సిల్ 56వ సమావేశం సెప్టెంబర్ 3, 4 తేదీలలో న్యూఢిల్లీలో జరగనుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న జిఎస్ టి సంస్కరణలపై చర్చించనున్నారు. జిఎస్ టి 2.0 పన్ను రేట్లలో పెద్ద మార్పులను కలిగి ఉంది జిఎస్ టి నిర్మాణంలో చేసిన మార్పులు, సామాన్య ప్రజలకు లభించే ఉపశమనం కాకుండా, కౌన్సిల్ ప్రభుత్వం ప్రతిపాదించిన 2-రేట్ జిఎస్ టి నిర్మాణంపై కూడా ఆలోచిస్తుంది.

జిఎస్ టి సంస్కరణల కింద 12 శాతం, 28 శాతం స్లాబ్‌లను 5 శాతం, 18 శాతం స్లాబ్‌లలో చేర్చాలనే ప్రతిపాదనను జిఓఎం గురువారం ఆమోదించింది. ఇప్పుడు సంప్రదించడానికి తుది నిర్ణయం తీసుకోనున్నారు. మద్యం, జూదం, పొగాకు వంటి వస్తువులపై 40 శాతం జిఎస్ టి విధించాలని కూడా ప్రభుత్వం ప్రతిపాదించింది.

**దేశ ప్రజలకు ఉపశమనం**

ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ జిఎస్ టి రేట్లను తగ్గించే హామీ ఇచ్చారు. ఈ దీపావళి నాటికి దేశంలోని సామాన్య పౌరులకు ఇది చాలా ఉంటుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం వస్తువులు, పన్ను పన్ను (జిఎస్ టి ) సవరించిన వ్యవస్థలో కేవలం రెండు రేట్లను ప్రతిపాదించింది - 5 శాతం, 18 శాతం. దీనితో పాటు, 12 శాతం, 28 శాతం పన్ను స్లాబ్ రద్దు చేస్తారు

ప్రస్తుతం 0 శాతం, 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం కలిగిన నాలుగు స్లాబ్‌లు ఉన్నాయి, వీటిని తగ్గించి కేవలం స్టాండర్డ్, మెరిట్ అనే రెండు స్లాబ్‌లు మాత్రమే ఉంచుతారు. ఉపాధి కల్పన రంగాన్ని ప్రోత్సహించడానికి, %+లు% పన్ను నిర్మాణం దేశంలో 5 శాతం కంటే తక్కువ ప్రత్యేక స్లాబ్ ఉంచుతారు. దీనితోపాటు, 40 శాతం స్లాబ్ కూడా ప్రతిపాదనలో ఉంది. ఇందులో ఐదు నుంచి ఏడు హానికరమైన వస్తువులు ఉంటాయి.

ప్రతిపాదన ప్రకారం, 12 శాతం స్లాబ్‌లో చేర్చబడిన 99 శాతం వస్తువులు 5 శాతం స్లాబ్‌లోకి వస్తాయి. అదేవిధంగా, 28 శాతం స్లాబ్‌లో ఉన్న 90 శాతం వస్తువులు 18 శాతం స్లాబ్‌లోకి మారుస్తారు.

**ఇవి చౌకగా మారతాయి**

చిన్న కార్లపై జిఎస్ టి ని 28 శాతం నుంచి 18 తగ్గిస్తారని, దీనివల్ల వాటి ధరలు తగ్గుతాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ రెండు-రేట్ల జిఎస్ టి నిర్మాణ ప్రతిపాదనను జిఎస్ టి తీర్మానం ఆమోదించిన తర్వాత, ఉప్పు, బుజియా, స్నాక్స్, నూడుల్స్, వెన్న, నెయ్యి వంటి సాధారణంగా ఉపయోగించే వస్తువుల ధరలు తగ్గుతాయి.

ప్రభుత్వ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, "సామాన్య ప్రజలు వినియోగించే ఆహారం, విద్యకు సంబంధించిన అన్ని అవసరమైన రోజువారీ వినియోగ వస్తువులు సున్నా లేదా 5 శాతం జిఎస్ టి స్లాబ్‌లోకి వస్తాయి."

## హెూండా ఇండియాలో ఫైనాన్స్ కంపెనీ ప్రారంభించింది

### భారత మార్కెట్‌లో వాహన కొనుగోలు ఫైనాన్సింగ్‌ను విస్తరించేందుకు హెూండా కొత్తగా హెూండా ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను స్థాపించింది.

HONDA
The Power of Dreams

భారతదేశంలో మోటార్ సైకిళ్లు, కార్ల మార్కెట్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, వాహన కొనుగోలుకు ఫైనాన్సింగ్ అవసరం పెరుగుతోంది. ఇప్పటివరకు ఈ అవసరాన్ని స్థానిక ఆర్థిక సంస్థలు అందిస్తున్నప్పటికీ, ఈ ట్రెండ్‌ను దృష్టిలో పెట్టుకుని, హెూండా తన స్వంత సబ్సిడియరీ అయిన హెూండా ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను ప్రారంభించింది. ఈ సంస్థ ద్వారా హెూండా ఉత్పత్తుల కోసం రిటైల్ ఫైనాన్సింగ్, లోన్స్, లీజింగ్ వంటి సేవలను వినియోగదారులకు అందించనుంది.

హెూండా ఫైనాన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ భారతదేశంలో ఫైనాన్షియల్ సేవలందించేందుకు ఎన్బీఎఫ్సీ లైసెన్సు కోసం దరఖాస్తు చేయనుంది. లైసెన్సు పొందిన తరువాత, కంపెనీ మోటార్ సైకిళ్లు, కార్లు మరియు ఇతర సేవల కొనుగోలుకు వినియోగదారులకు సౌకర్యవంతమైన ఫైనాన్షియల్ సదుపాయాలను అందించనుంది. ఫైనాన్షియల్ సేవలు హెూండా ముఖ్య వ్యాపార విభాగాల్లో ఒకటిగా నిలిచినప్పటికీ, భారత్ లో ఈ కొత్త సంస్థతో 9వ దేశంగా స్థానం సంపాదించింది.

భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్-డిఫైండ్ వెహికల్స్ (ఎస్డివర్సెస్) ఆధారంగా వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరిచే విధంగా డేటా ఆధారిత కొత్త ఫైనాన్షియల్ సేవలను అందించాలనే దిశగా హెూండా ముందడుగు వేసింది. ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా అనువైన ఫైనాన్షియల్ సొల్యూషన్లను అందిస్తూ, వినియోగదారులతో దీర్ఘకాలిక సంబంధాలు నిర్మించాలనే లక్ష్యంతో హెూండా ముందుకు సాగుతోంది. ఈ ప్రణాళికలు భారత్‌తో పాటు గ్లోబల్ స్థాయిలో హెూండా ఫైనాన్షియల్ సేవల విస్తరణకు దోహదపడనున్నాయి.

## 10 నిమిషాల్లో ఖాతా.. ప్రభుత్వ స్కీమ్స్..



ఇది డిజిటల్ చెల్లింపుల కాలమైనా జేబులో నగదుండాల్సిందే. ఖాతాలో డబ్బులు తీసుకోవాలంటే చెక్కుతో బ్యాంకుకు, లేదా డెబిట్‌కార్డుతో ఏటీఎంకు వెళ్లాలి. క్యూలో నుంచోవాలి. వయోవృద్ధులకు అయితే మరింత కష్టమే. ఇలాంటి సమస్యలకు తపాలశాఖ నుంచి ఓ పరిష్కారం ఉంది. ఒక ఫోన్‌కాల్ చేస్తే చాలు.. పోస్ట్‌మ్యాన్ మీ ఇంటికే వచ్చి డబ్బులిస్తారు. ఇదొక్కటే కాదు పోస్టుమ్యాన్‌కు లేదా బ్రాంచి పోస్ట్‌మాస్టర్‌కు ఫోన్‌చేసి చెబితే చాలు.. 17 విభాగాల్లో 117 రకాల సేవలను అతి తక్కువ ఖర్చుతో ఇంటిదగ్గరే అందిస్తారు.

**ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్**

తపాలశాఖ సేవల్లో ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ (ఏఈపీఎస్) ముఖ్యమైంది. ఇంటికొచ్చిన పోస్ట్‌మాన్‌కు మీ ఆధార్ నెంబరు చెప్పి, బయోమెట్రిక్‌లోని స్కానర్‌పై వేలు పెట్టాలి. మీ ఆధార్‌తో లింకయిన బ్యాంకు ఖాతాలన్నీ తెరపై కనిపిస్తాయి. ఏ ఖాతాలో ఎంత బ్యాలెన్స్ ఉందో చూడొచ్చు. ఎందులో నుంచి డబ్బు కావాలన్నా ఇస్తారు. రోజుకు రూ.10 వేల వరకు తీసుకోవచ్చు.

**విదేశాల్లో మనవాళ్లున్నారా...**

విదేశాల్లో ఉన్న మన వారికి లేఖలు పంపాలన్నా, పార్సిళ్లు అందేలా చేయాలన్నా పోస్టాఫీసులు, కొరియర్ ఆఫీసుల దాకా వెళ్లాల్సిన అవసరం లేదు. నేరుగా ఇంటి నుంచే విదేశాలకు లేఖలు, స్పీడ్‌పోస్టు, ఇంటర్నేషనల్ పార్సిళ్లు పంపించొచ్చు. స్టాంపులు, స్టేషనరీ సేవలూ పొందొచ్చు. సాధారణ పార్సిళ్లు, లెటర్లు పంపించొచ్చు. ఇవన్నీ పోస్ట్‌మ్యాన్ చక్కబెట్టేస్తారు.

**10 నిమిషాల్లో ఖాతా!**

బ్యాంకులో కొత్త ఖాతా తెరవాలంటే పెద్ద ప్రక్రియ. అదే తపాలా బ్యాంక్‌లో 5, 10 నిమిషాల్లోనే పూర్తయిపోతుంది. 'ఇండియా పోస్టు పేమెంట్స్ బ్యాంక్' (ఐపీపీబీ)లో డబ్బులు జమ చేయడం, తీసుకోవడం, ఇతరులకు పంపడం సహా 14 రకాల సేవల్ని అందిస్తోంది. పోస్టుమ్యాన్‌కు ఆధార్, పాన్, తదితర వివరాలు చెబితే చాలు..ఖాతా ఓపెన్ అయిపోతుంది.

**పొదుపు ఖాతాలు**

రికరింగ్ డిపాజిట్ అయినా... సుకన్య సమృద్ధియోజన అయినా... సీనియర్ సిటిజన్ల పొదుపు ఖాతాలైనా...

మీకు కించిత్ కష్టం లేకుండా అన్నీ పోస్ట్‌మ్యాన్ ద్వారా ఓపెన్ చేసుకోవచ్చు. 16 రకాల సేవలు ఇంటిదగ్గరే పొందొచ్చు. మీరు చేయాల్సిందల్లా అవసరమైన పత్రాలు అందజేయడమే.

**ఆధ్యాత్మిక ఆనందం**

భద్రాచలం సీతారాముల కల్యాణానికి వెళ్లలేకపోయారా..తపాలశాఖలో కొంత మొత్తం చెల్లిస్తే చాలు ముత్యాల తలంబ్రాలను మీ ఇంటికి తెచ్చిస్తారు. ప్రముఖ ఆలయాల్లో మీ పేరుతో అంతరాలయ అర్చనలు చేయించి, ప్రసాదాలనూ తెప్పించుకునే సదుపాయం ఉంది.

**బీమా పాలసీ ఇంటి దగ్గరే**

జీవిత బీమాలో తపాలశాఖ 12 రకాల గ్రామీణ తపాల పాలసీలు, పోస్టల్ లైఫ్‌ఇన్సూరెన్స్ పాలసీలను అందిస్తోంది. పోస్టుమ్యాన్ ఇంటికి వచ్చి వాటన్నిటినీ వివరిస్తారు. అందులో కావాల్సిన పాలసీ తీసుకోవచ్చు.

**డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ కూడా...**

లైఫ్ సర్టిఫికెట్‌ను పింఛనుదారులు ఏటా సమర్పించాల్సి ఉంటుంది. ఇకపై దీనికోసం మీ-సేవా సెంటర్ల వరకు వెళ్లకుండానే ఆధార్ ఆధారిత బయోమెట్రిక్‌తో తీసుకోవచ్చు. ఆధార్‌సంఖ్య, ఓటీపీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్ తర్వాత డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రక్రియ పూర్తవుతుంది.

**ప్రభుత్వ పథకాల డబ్బు ఇంటిదగ్గర...**

ప్రభుత్వం అందించే కొన్ని పథకాల డబ్బుల్ని పోస్టాఫీసుల్లో ఇస్తారు. కోరితే ఇంటి దగ్గరకు వచ్చి కూడా చెల్లిస్తారు.

చేయూత పింఛన్లు, పీఎం కిసాన్, రైతుభరోసా, ఎల్పీజీ సబ్సిడీ డబ్బులు బ్యాంకు ఖాతాలో పడితే..ఏఈపీఎస్ ద్వారా ఇంటిదగ్గరే పోస్టుమ్యాన్ దగ్గర ఉండే మైక్రో ఏటీఎం నుంచి పొందొచ్చు.

## మహిళా మదుపర్లను ప్రోత్సహించండి



దిల్లీ: మ్యూచువల్ ఫండ్ పథకాల్లోకి మహిళల నుంచి తొలి పెట్టుబడిని తీసుకొని వస్తే అదనపు ప్రోత్సాహకాలను ప్రవేశపెట్టడంపై సెబీ యోచన చేస్తోంది. 'పెట్టుబడుల్లో మహిళలకూ సమ ప్రాతినిధ్యం లభించకుంటే అందరికీ ఆర్థిక సేవలను దర్చిచేర్చాలనే ఉద్దేశం అసంపూర్ణమే అవుతుంది. అందుకే వాళ్ల నుంచి తొలి పెట్టుబడులను తీసుకొని వస్తే అదనపు డిస్ట్రిబ్యూషన్ ప్రోత్సాహకాలను ఇవ్వాలని అనుకుంటున్నామ'ని యాంఫీ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ సెబీ ఛైర్మన్ తుహిన్ కాంత పాండే తెలిపారు. మ్యూచువల్ ఫండ్ పరిశ్రమను ప్రోత్సహించడంలో భాగంగా ఇప్పటికే పలు కీలక చర్యలను సెబీ చేపట్టిందని పేర్కొన్నారు. రెండో, మూడో అంచె నగరాల్లో తొలిసారిగా పెట్టుబడులు పెడుతున్న మదుపర్ల నుంచి పెట్టుబడులు తీసుకొచ్చిన డిస్ట్రిబ్యూటర్లకు ప్రోత్సాహకాలు ఇవ్వాలన్న ఇటీవలి ప్రతిపాదన ఇందులో భాగమేనని అన్నారు. దీనివల్ల కొత్త మదుపర్లు రావడమే కాకుండా మారుమూల ప్రాంతాలకూ మ్యూచువల్ ఫండ్ పథకాలు చేరవవుతాయని అన్నారు.

## టాటా మోటార్స్-డిమో, శ్రీలంకలో 10 వాహనాల ప్రారంభం

### టాటా మోటార్స్, డిమో భాగస్వామ్యంతో శ్రీలంకలో 10 కొత్త ట్రక్కులు, బస్సులను విడుదల చేసింది




టాటా మోటార్స్ మరియు డిమో భాగస్వామ్యం 65 ఏళ్ల విశ్వాసంతో, శ్రీలంక మార్కెట్‌లో వాణిజ్య రవాణా రంగాన్ని మరింత విస్తరించేందుకు 10 కొత్త ట్రక్కులు మరియు బస్సులను ఆగస్ట్ 23న ప్రారంభించాయి. ఈ వాహనాలు మల్టీ-యూజ్ డిజైన్‌తో తయారై, శ్రీలంక పరిశ్రమలు, లాజిస్టిక్స్, మరియు పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ అవసరాలను తీర్చేలా రూపొందించబడ్డాయి. ట్రక్కుల్లో అల్ట్రా టి.7 నుంచి 1918.టి వరకు చిన్న తరహా లోడింగ్ అవసరాలకు సరిపోయేలా ఉండగా, ప్రైమా 5530.ఎస్ మరియు సిగ్నా 5530.ఎస్ లాంటి హేవీ డ్యూటీ వాహనాలు పొడవాటి ప్రయాణాల కోసం రూపొందించబడ్డాయి.

ప్యాసింజర్ వాహనాల్లో, ఎల్‌పిఓ 1622 మాగ్నా బస్సు అధునాతన భద్రతా సాంకేతికతలతో కూడి, ఇంటర్-సిటీ ప్రయాణాలకు అనువుగా ఉంటుంది. అల్ట్రా ప్రైమ్ ఎల్‌పిఓ 8.6 మరియు 11.6 బస్సులు ఉద్యోగుల రవాణా కోసం సరిపోయేలా తయారయ్యాయి. డిమో 15 సర్వీస్ సెంటర్లతో, స్పేర్ పార్ట్స్ మరియు ఎఎంసి సేవలతో వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తోంది. ఈ ప్రారంభం, దేశంలో వినూత్న మోటార్ రవాణా పరిష్కారాలకు నూతన అధ్యాయంగా నిలుస్తుందని టాటా మోటార్స్ పేర్కొంది.

## హ్యుందాయ్ ఎక్స్టర్ ప్రో ప్యాక్ కొత్త ఫీచర్లు

### హ్యుందాయ్ ఎక్స్టర్‌లో కొత్త ప్రో ప్యాక్ డిజైన్, కొత్త రంగు, సేఫ్టీ ఫీచర్లు తో విడుదల




హ్యుందాయ్ మోటార్స్ ఇండియా లిమిటెడ్ తన ప్రాచుర్యం పొందిన ఎక్స్టర్ ఎస్‌యూవీలో ప్రో ప్యాక్‌ను పరిచయం చేసింది. ఈ ప్యాక్‌లో అసర్టివ్ వీల్ ఆర్చ్ క్లాడింగ్, రాబస్టు సైడ్ సిల్ గార్నిష్ వంటి మస్కులర్ స్టైలింగ్ అంశాలు జోడించడం జరిగింది. అలాగే కొత్త టైటన్ గ్రే మ్యాట్ రంగు కూడా అందుబాటులో ఉంది, ఇది వాహనానికి మరింత ఆకర్షణీయమైన రూపాన్ని అందిస్తుంది.

ఇంకా, కొత్త వేరియంట్‌లలో డ్యాష్‌క్యామ్ సదుపాయం ప్రవేశపెట్టడం ద్వారా సేఫ్టీ మెరుగుపరచబడింది. ఈ అప్‌డేట్లతో హ్యుందాయ్ ఎక్స్టర్ స్మార్ట్ ఫీచర్లు, బోల్డ్ స్టైలింగ్ కలిగిన ఎస్‌యూవీ గా మళ్లీ నిరూపించుకుంది. ప్రో ప్యాక్ ధర రూ.7,98,390 నుండి ప్రారంభమవుతుంది.

## ఆయన జీవితం కథలు ఇంకా కొనసాగుతున్నాయి

### వృద్ధాప్యం కాదు, కొత్త అధ్యాయం మొదలవుతుంది



జెన్ ఎస్ లైఫ్ సంస్థ వృద్ధులు పట్ల గౌరవం తెలియజేస్తూ, ప్రపంచ వృద్ధుల దినోత్సవానికి ప్రత్యేకంగా "కహానీ అభీ బాకీ హై" అనే 17 ఎపిసోడ్‌లతో కూడిన పోడ్కాస్ట్ సిరీస్‌ను ప్రారంభించింది. ఈ సిరీస్ ద్వారా 60 సంవత్సరాల పైబడి జీవించిన వారి అనుభవాలు, ఆలోచనలు, హాస్యం మరియు ధైర్యాన్ని వెలుగులోకి తేవడం లక్ష్యం. ఈ ప్రోగ్రాం 29 ఆగస్టు 2025 నుండి షెమరూక లైఫ్‌స్టైల్ యూట్యూబ్ ఛానల్‌లో విడుదల అవుతుంది. ప్రతి శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కొత్త ఎపిసోడ్ అందుబాటులో ఉంటుంది.

ఈ సిరీస్‌ని ప్రసారకర్త, ప్రముఖ ఆర్టిస్ట్, ఆర్‌జే తరానా రాజా సాంస్కృతికంగా ఆకట్టుకునే శైలిలో నిర్వహిస్తున్నారు. ఇందులో గుజ్జుబెన్ లేట్ ఉర్మిలా అషేర్, ప్రకాశశాలి నటుడు టికు తలసేనియా, పద్మశ్రీ భవానా సోమాయా, నిర్మాత రకేష్ ఓంప్రకాశ్ మెహ్రా వంటి ప్రముఖులు పాల్గొని తమ జీవిత అనుభవాలను పంచుకుంటారు. వృద్ధాప్యం కేవలం ముగింపు కాదు, కొత్త సవాళ్ళను స్వీకరించే, జీవితం ఇంకా కొనసాగుతోందని ఈ సిరీస్ హై లైట్ చేస్తుంది.

జెన్ ఎస్ లైఫ్ స్థాపిక మీనాక్షి మేనన్ మాట్లాడుతూ, "వృద్ధుల అనుభవం మన సమాజానికి ప్రేరణ అవుతుంది. వారి కథలు తరం మధ్య దుళ్ళను దాటించి, స్ఫూర్తిని ఇస్తాయి" అని అన్నారు. ప్రసార నిర్మాత అనిర్బాన్ భట్టాచార్య మాట్లాడుతూ, "ప్రతి కథ మనసును తాకుతుంది. ఈ సిరీస్ ద్వారా వృద్ధులు ఇంకా సమాజంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని తెలియజేయాలని ప్రయత్నించాము" అన్నారు. అందుకే ఈ పోడ్కాస్ట్ వృద్ధుల జీవితాలను గౌరవిస్తూ, కొత్త తరానికి పాఠాలు అందించనున్నదిగా భావిస్తున్నారు.

## హైదరాబాద్‌లో ఐఆర్‌టిహెచ్ బ్రాండ్ రెండవ స్టోర్ ప్రారంభం

### సౌత్ ఇండియాలో పెరుగుతున్న ఐఆర్‌టిహెచ్ బ్రాండ్ హ్యాండ్బ్యాగ్స్‌తో సొగసైన షాపింగ్ అనుభవం.



హైదరాబాద్‌లో సారత్ సిటీ మాల్, కొండపూర్‌లో 951 చదరపు అడుగుల విస్తీర్ణంలో హౌస్ ఆఫ్ టైటన్ ఐఆర్‌టిహెచ్ బ్రాండ్ తన రెండవ ప్రత్యేక స్టోర్ ప్రారంభించిన విషయం ప్రకటించింది. ఈ స్టోర్ మహిళలకు ప్రత్యేకంగా రూపొందించిన, ఫంక్షనాలిటీతో పాటు స్టైలిష్‌గా ఉండే ప్రీమియం హ్యాండ్బ్యాగ్స్ శ్రేణిని అందిస్తుంది. హైదరాబాద్ నగరం తన సాంస్కృతిక వైవిధ్యం, ఆధునిక జీవనశైలి కారణంగా ఫ్యాషన్ పరికరాలపై ఎక్కువ ఆకర్షణ కలిగిన మార్కెట్‌గా నిలిచింది. అందువల్ల ఇక్కడ బ్రాండ్ విస్తరణకు మంచి అవకాశాలున్నాయి.

ఈ స్టోర్‌లో "పాకెట్లు ఆఫ్ జాయ్" అనే కాన్సెప్ట్ ప్రకారం ప్రత్యేక ప్రయోగశాలలు, ట్రయల్ జోన్లు మరియు వ్యక్తిగతీకరణ అవకాశాలతో వినియోగదారులకు మరువలేని అనుభవం అందించేందుకు ఏర్పాట్లు ఉన్నాయి. ప్రత్యేకమైన గిఫ్టింగ్ సొల్యూషన్స్, రకరకాల బ్యాగ్స్, ఆర్గనైజర్స్ మరియు ఇండియాలో తయారైన లెదర్ ఎక్స్‌క్లూజివ్స్ వంటి కలెక్షన్లు ఉంటాయి. మానిష్ గుప్తా, టైటన్ కంపెనీ డివిజన్ సీఈఓ మాట్లాడుతూ, హైదరాబాద్‌లో ఐఆర్‌టిహెచ్ బ్రాండ్ విస్తరణతో మహిళలకు నాణ్యమైన, ప్రతిష్టాత్మక హ్యాండ్బ్యాగ్ ఎంపికలు అందించేందుకు సంతోషంగా ఉన్నామన్నారు.

ఐఆర్‌ఎస్‌టి యొక్క లక్ష్యం 2027 ఆర్థిక సంవత్సరం నాటికి భారతదేశంలో 100 ప్రత్యేక స్టోర్లను ప్రారంభించడం. వారి ఉత్పత్తుల్లో వర్క్ బ్యాగ్స్, టోట్స్, షోల్డర్ బ్యాగ్స్, క్లచ్చెస్, వాట్‌లెట్లు మరియు ప్రత్యేక క్యాటగిరీస్ అయిన డిలైట్స్, ఆర్గనైజర్స్ ఉన్నాయి. ప్రతి ఉత్పత్తి నాణ్యత, క్రీయేటివిటీ, మరియు వినియోగదారుల జీవితాన్ని సులభతరం చేయడానికి డిజైన్ చేయబడింది. ఐఆర్‌టిహెచ్ ప్రీమియం హ్యాండ్బ్యాగ్ మార్కెట్లో వినూత్నతను అందిస్తూ, భారతీయ మహిళలకు ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తోంది.

## అసోచామ్ వ్యవసాయ శిఖర సదస్సు విజయవంతం

### అసోచామ్ ఆధ్వర్యంలో వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ సదస్సు హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది



హైదరాబాద్‌లో అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా (అసోచామ్) నిర్వహించిన అగ్రిబిజ్ కనెక్ట్ 2025 శిఖర సదస్సు విజయవంతంగా ముగిసింది. "ఇంక్లూజివ్ అగ్రి–ఇండస్ట్రియల్ గ్రోత్ కోసం దిశానిర్దేశం" అనే ప్రధాన థీమ్‌తో ఈ సదస్సు దేశవ్యాప్తంగా 200 కి పైగా వ్యవసాయ, పరిశ్రమ ప్రముఖులను ఒకే వేదికపై చేరువ చేసింది. వ్యవసాయం, ఆహార ప్రాసెసింగ్ రంగాల్లో సాంకేతికత ఆధారిత పరిణామాలకు ఇది ఒక మైలురాయి అయింది. డా. రంగయ్య వి సెట్లెం, అసోచామ్ వ్యవసాయ మండలి చైర్మన్, ఆవిష్కరించినట్లు వ్యవసాయం సంప్రదాయ విధానాలతో నూతన ఆవిష్కరణలు, మార్కెట్ లింకేజెస్ అనుసంధానం ద్వారా సమగ్ర గ్రామీణ అభివృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. శ్రీ కొండ లక్ష్మణ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. రాజి రెడ్డి దండా హార్టికల్చర్ రంగం ద్వారా వ్యవసాయ స్థిరత్వం, ఆదాయం పెంపును గుర్తు చేశారు.

సదస్సులో కేపీఎంజీ ఇండియా సీనియర్ అడ్వైజర్ గోపీనాథ్ కోనేటి, కృషి నేస్తం ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు, అసోచామ్ దక్షిణ ప్రాంత డైరెక్టర్ మాచా దినేష్ బాబు వ్యవసాయ రంగంలో డేటా ఆధారిత వ్యూహాలు, రైతులకే అంకితం చేసిన విధానాలు, సమగ్ర అభివృద్ధి పద్ధతులపై చర్చించారు. అంతర్జాతీయ అతిథులు భారత–ఇజ్రాయెల్, భారత్–బల్గేరియా వ్యవసాయ సహకార అవకాశాలను హైలైట్ చేశారు. అసోచామ్ తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ కో–చైర్ రాంబాబు బూరుగూ సదస్సులో భాగస్వామ్యంతో వ్యవసాయ రంగంలో ఇన్నోవేషన్, సాంకేతికత ఆధారిత అభివృద్ధి కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ శిఖర సదస్సు వ్యవసాయ రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు కీలకమైన దశగా నిలిచింది.

## జెఎస్‌డబ్ల్యు టొంకార్ తో ఎటివి ఉత్పత్తిలో భాగస్వామ్యం

JSW Defence TOMCAR

జెఎస్‌డబ్ల్యు గ్రూప్ యొక్క ఉపకంపెనీ జెఎస్‌డబ్ల్యు సార్వోహ్ మోటార్స్ టొంకార్ యుఎస్‌ఏతో స్ట్రాటజిక్ జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసుకుని భారతదేశంలో టాక్టికల్ మొబిలిటీ ప్లాట్ఫారమ్‌లు, ముఖ్యంగా టీఎక్స్ శ్రేణి ఆల్–టెర్రైన్ వాహనాలు (ఎటివి) స్వదేశీగా తయారు చేయడానికి ముందుకొచ్చింది. ఈ భాగస్వామ్యం భారత రక్షణ, హెూంలాండ్ సెక్యూరిటీ మరియు పరిశ్రమలకు అత్యంత దీర్ఘకాలిక, అధిక పనితీరుగల వాహనాలను అందించడంలో కీలకంగా ఉంటుంది. చండీగఢ్‌లోని ఫ్యాక్టరీలో టొంకార్ వాహనాల అసెంబ్లీ, తయారీ జరుగుతూ, 2026 ప్రారంభంలో భారతీయ మార్కెట్లో ప్రవేశించనున్నారు. ఈ వాహనాలు భారత సైన్యం, సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్, స్టేట్ పోలీస్ విభాగాలు మరియు వివిధ పారిశ్రామిక రంగాలకు అత్యుత్తమ పరిష్కారాలుగా నిలవనున్నాయి.




మనస్ఫూర్తిగా పని చేయని వారు జీవితంలో విజయాన్ని సాధించలేరు.
కట్టమంచి రామలింగారెడ్డి



ఒక గొప్ప పుస్తకం చదివినప్పుడు ఓ కొత్త స్నేహితుడు దొరికినంత సంబరం. ఆ పుస్తకాన్ని మళ్లీ చదివితే చిరకాల మిత్రుని కలిసినంత ఆనందం.
వేదం వెంకటరాయ శాస్త్రి



మన శక్తికన్నా సహనం చాలాసార్లు మంచి ఫలితాన్ని ఇస్తుంది.
కందుకూరి రామభద్రరావు



# భారత్ ఆకాంక్షలకు రెక్కలనివ్వండి

● యువతకు ప్రధాని పిలుపు ● దైనందిన జీవితాలను మార్చడంలో అంతరిక్ష సాంకేతికత గొప్ప భూమిక ● భారత్ సాధించిన విజయాలతో ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో మనకు ఓ ప్రత్యేక స్థానం ● ఏటా 50 రాకెట్లను ప్రయోగించే స్థాయికి చేరుకోవడానికి వీలుగా ప్రణాళికలు చేయాలి ● వ్యవసాయ పథకాలకు ఉపగ్రహ ఆధారిత అంచనాలు జరగాలి ● నేషనల్ స్పేస్‌డేలో విద్యార్థులు, శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించిన మోడీ

ఢిల్లీ : భారత పరిపాలనలో, మన దైనందిన జీవితాలను మార్చడంలో అంతరిక్ష సాంకేతికత గొప్ప భూమిక వహించబోతోందని ప్రధాని మోదీ చెప్పారు. దీనివల్ల దేశంలో ఏకీకరణ పెరుగుతోందని, పంటల బీమా.. విపత్తు నిర్వహణ నుండి మత్స్య సంపద.. మౌలిక సదుపాయాల ప్రణాళికల వరకు అనేక రంగాలపై దాని ప్రభావాన్ని ప్రధాని నొక్కిచెప్పారు. భారత్ సాధించిన విజయాలు ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో మనకు ఓ ప్రత్యేక స్థానాన్నిచ్చాయని ప్రధాని మోదీ అన్నారు. అంతరిక్ష రంగంలో ఒకదాని వెంట మరొక కొత్త మైలురాళ్లను సాధించడం భారతదేశం, భారతీయ శాస్త్రవేత్తల స్వభావంగా మారిందని వ్యాఖ్యానించారు. నేడు భారత్ రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని మాట్లాడిన ఆయన అంతరిక్ష రంగంలో భారత చారిత్రాత్మక విజయాలపై హర్షం వ్యక్తం చేశారు.

"రెండు సంవత్సరాల క్రితం భారతదేశం చంద్రుని దక్షిణ ధ్రువాన్ని చేరుకున్న మొదటి దేశంగా చరిత్ర సృష్టించింది. మనం చంద్రుడు, అంగారక గ్రహాన్నీ చేరుకున్నాం. ఇప్పుడు మనం లోతైన అంతరిక్షం లోతుల్లోకి తొంగి చూడాలి." – అన్నారు ప్రధాని మోదీ. వ్యవసాయ పథకాలకు ఉపగ్రహ ఆధారిత అంచనాలు, గతి శక్తి , జాతీయ మాస్టర్ ప్లాన్ కింద జియోస్పేషియల్ మ్యాపింగ్ వంటి పురోగతులు సాధారణ పౌరులకు సురక్షితమైన, ఎక్కువ సమాచారాన్ని ఇస్తాయని, ఇది అంతరిక్ష ఆవిష్కరణలో దేశ అద్భుతమైన పురోగతిని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో అంతరిక్ష రంగంలో ఐదు యునికార్న్‌ను సృష్టించగలరా అని ప్రధానమంత్రి భారతదేశ అంతరిక్ష స్టార్టప్లను ఈ సందర్భంగా అడిగారు. భారతదేశం ఏటా 50 రాకెట్లను ప్రయోగించే స్థాయికి చేరుకోవడానికి వీలుగా రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రైవేట్ రంగ కంపెనీలు ముందుకు రావాలని ఆయన కోరారు. దీంతోపాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (%xూా%)లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతో తాను ఇటీవల జరిపిన సంభాషణను ప్రధానమంత్రి గుర్తు చేసుకున్నారు. "శుక్లా నాకు త్రివర్ణ పతాకాన్ని చూపించిన క్షణం మాటల్లో చెప్పలేనిది. ఆయనలో న్యూ ఇండియా యువత అపారమైన ధైర్యం, అనంతమైన కలలను నేను చూశాను. ఈ కలలను ముందుకు తీసుకెళ్లేందుకు భారత సొంత వ్యోమగామి సమూహాన్ని సిద్ధం చేస్తున్నాం. భారతదేశం ఆకాంక్షలకు రెక్కలు ఇవ్వమని యువ స్నేహితులను నేను ఆహ్వానిస్తున్నాను" అని జోడించారు. సెమీ-క్రయోజెనిక్ ఇంజిన్లు, ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ టెక్నాలజీలలో భారతదేశం పురోగతిని కూడా ఆయన హైలైట్ చేశారు. తదుపరి తరానికి స్ఫూర్తినిచ్చేలా ఇస్రో జాతీయ అంతరిక్ష దినోత్సవం (ఆగష్టు 23) సందర్భంగా ఏటా నిర్వహించే ఇండియన్ స్పేస్ హ్యాకథాన్, రోబోటిక్స్ ఛాలెంజ్ వంటి కార్యక్రమాలను ప్రశంసించారు. ఇకపోతే శుక్రవారం నుంచే దేశ రాజధాని దిల్లీలోని భారత మండపంలో "నేషనల్ స్పేస్ డే" వేడుకలు రంభమయ్యాయి. దీనిలో భాగంగా ఇస్రోభారతదేశ అంతరిక్ష కార్యక్రమానికి ప్రతిష్టాత్మకమైన రోడ్మ్యాప్ను ఆవిష్కరించింది. 2035 నాటికి 'భారతీయ అంతరిక్ష కేంద్రం' , 2040 నాటికి మూన్ సాంపుల్ రిటర్న్ మిషన్తో పాటు వచ్చే రెండు దశాబ్దాలలో వరుస మార్గనిర్దేశక మిషన్ల ప్రణాళికలను ప్రకటించింది.

**జాతీయ అంతరిక్ష దినోత్సవం విశిష్టత:**
గత రెండేళ్ల క్రితం అంటే 2023లో ఇదే రోజున చంద్రయాన్-3 విజయంతో అంతరిక్ష రంగంలో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. చంద్రుని సౌత్ పోల్పై కాలు మోపిన మొదటి దేశంగా అవతరించి ఎన్నో అభివృద్ధి చెందిన దేశాలకు సాధ్యం కాని ఘనతను సాధించింది. ఆ రికార్డుకు గుర్తుగా ఆగస్టు 23వ తేదీని ప్రధాని మోదీ జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో దేశంలో రెండవ జాతీయ అంతరిక్ష వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భారతదేశం సాధించిన చారిత్రాత్మక అంతరిక్ష మైలురాళ్లను గుర్తుచేసుకుంటుంది. అందులో ఇప్పుడు అంతరిక్ష కేంద్రం, లోతైన అంతరిక్ష మిషన్లు, అంతర్ గ్రహ అన్వేషణ వంటివి ఉన్నాయి. అంతకుముందు, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అధిపతి వి. నారాయణన్ మాట్లాడుతూ చంద్రయాన్ 3 మిషన్ విజయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వం కారణమని పేర్కొన్నారు. ప్రధాని మోదీ చంద్రయాన్ 3 ల్యాండింగ్ స్పాట్కు శక్తి పాయింట్ అని పేరు పెట్టారని, ఆగస్టు 23ని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించారని నారాయణన్ అన్నారు. భారతదేశం చంద్రయాన్ 4 మిషన్ను ప్రారంభించనుందని వి నారాయణన్ ప్రకటించారు. దీనిలో వీనస్ ఆర్బిటర్ మిషన్ ఉంటుంది. 2035 నాటికి భారతదేశం 'భారతీయ అంతరిక్ష కేంద్రం'ను ఏర్పాటు చేస్తుందని, దీని మొదటి మాడ్యూల్ 2035 సంవత్సరంలో ఎత్తివేయబడుతుందని ఇస్రో చీఫ్ చెప్పారు. భారతదేశం 2040 నాటికి చంద్రునిపై దిగుతుందని, ఇది భారతదేశ అంతరిక్ష కార్యక్రమాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపివేస్తుందని ఆయన పేర్కొన్నారు.



## ఆగస్టు 29 నుంచి ప్రధాని మోడీ విదేశీ పర్యటన

### 15వ భారత్ - జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశానికి హాజరు



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు విదేశీ పర్యటనకు వెళు_న్నారు. జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా ఆహ్వానం మేరకు ఆగస్టు 29 – 30 తేదీలలో జరగనున్న 15వ భారత్ – జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొననున్నారు. ప్రధానమంత్రి జపాన్ పర్యటనకు వెళ్లడం దీంతో కలిపి 8వ సారి, ఆ దేశ ప్రధానమంత్రి ఇషిబాతో ఇది మోడీకి మొదటి శిఖరాగ్ర సమావేశం కానుంది. దీని తర్వాత ఆయన ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనా పర్యటనలో ఉంటారు.

**వ్యూహాత్మక సమావేశం..**
జపాన్ పర్యటన సందర్భంగా ప్రధాన మంత్రి మోదీ, జపాన్ ప్రధాని షిగేరు ఇషిబా ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యంపై సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో రక్షణ, భద్రత, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత, ఆవిష్కరణలు వంటి ముఖ్యమైన అంశాలు చర్చకురానున్నాయి. దీనితో పాటు ప్రాంతీయ, ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై కూడా ఇద్దరు నాయకులు చర్చించుకోనున్నట్లు సమాచారం. ఈ పర్యటన రెండు దేశాల మధ్య దీర్ఘకాల స్నేహపూర్వక సంబంధాలను మరింతగా పెంచుతుందని పలువురు నిపుణులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

**7 ఏళ్ల తర్వాత చైనా పర్యటనకు ప్రధాని**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 7 ఏళ్ల తర్వాత చైనా పర్యాటనకు వెళ్తున్నారు. 2018 వ సంవత్సరం ప్రారంభంలో కింగ్డావోలో జరిగిన షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి ప్రధాని మోడీ చైనా వెళ్లారు. తర్వాత మళ్లీ ఆయన ఇప్పుడే ఆ దేశానికి వెళ్తున్నారు. ప్రస్తుతం భారతదేశం %–% చైనా రెండూ పరస్పరం సంబంధాలను మెరుగు పరుచుకోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ఈ పర్యటన జరుగుతుండటం విశేషం. చైనా అధ్యక్షుడు జీ జిన్పింగ్ ఆహ్వానం మేరకు ప్రధాన మంత్రి మోడీ ఆగస్టు 31 నుంచీ సెప్టెంబర్ 1 వరకు షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి టియాంజిన్ చేరుకుంటారు. ఈ సమయంలో ఆయన శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనే అనేక మంది నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించవచ్చని సమాచారం. షాంఘై సహకార సంస్థ టియాంజిన్ సమ్మిట్-2025 అనేది 25వ దేశాధినేతల మండలి సమావేశం. ఇది ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 , వరకు చైనాలోని టియాంజిన్లో జరుగనుంది. చైనా వార్షిక షాంఘై సహకార సంస్థ సమ్మిట్ను నిర్వహించడం ఇది ఐదవసారి.

# 'భారత్‌తో సమస్య ఉంటే ఉత్పత్తులు కొనకండి'

● అమెరికా సుంకాల బెదిరింపులపై స్పందించిన జైశంకర్ ● దేశప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు ఉంటాయని వెల్లడి ● 'గతంలో ఇలా ఏ అమెరికా అధ్యక్షుడిని చూడలేదు' ● 'రష్యాతో వాణిజ్యం పెంచుకుంటామని స్పష్టీకరణ

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బెదిరింపులను భారత్ తిప్పికొట్టింది. దేశప్రయోజనాలకు అనుగుణంగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు. భారత్తో సమస్య ఉంటే తమ ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఆంగ్ల దినపత్రిక ఎకనమిక్ టైమ్స్ ఆధ్వర్యంలో దిల్లీలో జరిగిన 'వరల్డ్ లీడర్స్ ఫోరం' సదస్సులో పాల్గొన్న జైశంకర్, రష్యా చమురు కొనుగోలుపై వస్తున్న విమర్శలపై స్పందించారు.'భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. మాకంటూ కొన్ని ప్రయోజనాలున్నాయి. వాటిని కాపాడాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది. రైతులు, పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాలను రక్షించడం ప్రభుత్వ లక్ష్యం. ఈ విషయంలో మా ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు. భారత్తో సమస్య ఉంటే తమ చమురును, శుద్ధిచేసిన ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయొద్దు. వాటిని కొనుగోలు చేయాలని మేం ఎవర్నీ బలవంతం చేయడం లేదు' జైశంకర్ తెలిపారు. అలాగే దేశ ప్రయోజనాలతో పాటు ప్రపంచ అవసరాలను దృష్టిలో పెట్టుకునే రష్యా నుంచి భారత్ చమురును కొనుగోలు చేస్తున్నట్లు జైశంకర్ పేర్కొన్నారు. 2022లో చమురు ధరలు భగ్గుమనడం వల్ల అంతర్జాతీయంగా ఆందోళన నెలకొందని అన్నారు. ఆ సమయంలో రష్యా చమురును భారత్ కొనాలనుకుంటే అందులో ఎలాంటి అభ్యంతరం లేదని ప్రపంచవ్యాప్తంగా అభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఎందుకంటే దాని వల్లే చమురు ధరలు స్థిరీకరిస్తాయని అందరికీ తెలిసిన విషయమే అని వివరించారు.

మాస్కోతో తాము వాణిజ్యం పెంచుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై భారత్ వైఖరి సుస్పష్టమని, ఆ దేశాల మధ్య ఉద్రిక్తతలు త్వరగా చల్లారని ఆకాంక్షిస్తున్నట్లు జైశంకర్ తెలిపారు. ఇటీవలి అనుభవం నేర్పిన పాఠం ఏమిటంటే ఎప్పుడూ ఒకే సప్లయి చైన్ లేదా ఒకే దేశంపై ఎక్కువగా ఆధారపడకూడదని జైశంకర్ అన్నారు. అంతేకాకుండా ఒకే మార్కెట్పై కూడా ఆధారపడకూడదని తెలిపారు. అది ఉత్పత్తికి సోర్స్ కావచ్చు లేదా ఉత్పత్తి నుంచి మార్కెట్ కావచ్చుని చెప్పారు. అంటే ఒకదాని నుంచి పూర్తిగా తెగదెంపులు చేసుకోవటం కాదుని, విస్తృతపరుచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ విదేశాంగ విధానంపై ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా వెల్లడించిన ఏ అధ్యక్షుడినీ గతంలో మనం చూడలేదు.

ఒక్క భారత్ గురించి కాదు ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలతో ఆయన డీల్ చేస్తున్న తీరుకు, అనాదిగా వస్తున్న సంప్రదాయ పద్ధతులకు చాలా తేడా ఉంది. ఇక వాణిజ్య అంశాలతో పాటు వాణిజ్యేతర వాటికి కూడా సుంకాలు విధించడం కొత్తగా అనిపిస్తోంది' అని జైశంకర్ అన్నారు. అలాగే భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపాను అంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలను కూడా జైశంకర్ తోసిపుచ్చారు. పాకిస్థాన్కు సంబంధించిన విషయాల్లో భారత్ ఎటువంటి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించదని అన్నారు. గతంలోనూ ఇలాంటి ప్రకటనలు చేసినప్పుడు కూడా భారత్ ఎప్పుడూ అంగీకరించలేదని స్పష్టం చేశారు. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు టారిఫ్తో పాటు ఫెనాల్టి కూడా విధించారు. భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై ట్రంప్ 50శాతం సుంకం విధించారు.



## ట్రంప్ ఆంక్షలకు రియాక్షన్

### అమెరికాకు పోస్టల్ సేవలను నిలిపివేసిన భారత్



న్యూఢిల్లీః భారత్పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికాపై కేంద్రం ప్రతీకార చర్యలకు దిగింది. అమెరికాకు పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా కొత్త నిబంధనలు కారణంగా ఆ దేశానికి వెళ్లే అన్ని రకాల పోస్టల్ వస్తువులను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు తపాలా శాఖ వెల్లడించింది. ఆగస్టు 25 నుంచి అమలల్లోకి రానున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. 800 డాలర్ల విలువైన వస్తువులపై సుంకాల మినహాయింపును ఉపసంహరించనున్నట్లు జులై 30న యూఎస్ ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ను జారీ చేసింది. అది ఆగస్టు 29 నుంచే అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలోనే తపాలా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే, 100 డాలర్ల వరకు విలువైన బహుమతి వస్తువులపై సుంకాల మినహాయింపు కొనసాగుతుందని పేర్కొన్నాయి. కాగా, ఆగస్టు 15న సీబీపీ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ క్వాలిఫైడ్ పార్టీలు గుర్తింపు ప్రక్రియ, అలాగే సుంక వసూలు, చెల్లింపు విధానంపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో అమెరికాకు వెళ్లే విమానయాన సంస్థలు ఆగస్టు 25 తర్వాత పోస్టల్ పార్శిళ్లును తీసుకెళ్లేందుకు నిరాకరించాయి. ఈ నేపథ్యంలోనే తపాలా శాఖ ఆగస్టు 25 నుంచి అమెరికాకు వెళ్లే అన్ని రకాల పోస్టల్ సేవలను తాత్కాలింకగా నిలిపివేస్తున్నట్లు నిర్ణయించింది. అయితే, ఇప్పటికే పార్శిల్లను బుక్ చేసుకొని ఉంటే ఆందోళ చెందాల్సిన అవసరం తపాలా శాఖ పేర్కొంది. ఇప్పుడు పంపలేని పార్శిల్కు పోస్టేజ్ రీఫండ్ ఇస్తామని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. వీలైనంత త్వరగా పూర్తి సేవలను తిరిగి ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇక రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించారు. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్నాయి.



# 'త్వరలో చంద్రయాన్-4'-

● 'ఇది భారత్కు స్వర్ణయుగం'- ఇస్రో చీఫ్ ● జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వ్యోమగామి శుభాంశు శుక్లా

న్యూఢిల్లీ : దిల్లీలో జరిగిన జరిగిన జాతీయ అంతరిక్ష దినోత్సవ కార్యక్రమంలో ఇస్రో చీఫ్ వి.నారాయణన్, వ్యోమగామి శుభాంశు శుక్లా కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ చంద్రయాన్ 4 మిషన్ను చేపడుతుందని వి.నారాయణ్ వెల్లడించారు. అందులో వీనస్ ఆర్బిటర్ మిషన్ ఉంటుందని తెలిపారు. అదే సమయంలో అంతరిక్ష పరిశోధనలో మన దేశానికి ప్రస్తుత కాలం స్వర్ణ యుగంగా శుభాంశు శుక్లా అభివర్ణించారు.

**మోదీ దిశానిర్దేశం ప్రకారమే!**
"ప్రధాని నరేంద్ర మోదీ దిశానిర్దేశం, దార్శనికత ఆధారంగా, మేం చంద్రయాన్-4 మిషన్ను చేపట్టబోతున్నాం. అందులో వీనస్ ఆర్బిటర్ మిషన్ ఉంటుంది. 2035 నాటికి భారతీయ అంతరిక్ష్ స్టేషన్ పేరుతో అంతరిక్ష కేంద్రం ఏర్పాటు చేయబోతున్నాం. మొదటి మాడ్యూల్ 2028 నాటికి ప్రారంభమవుతుంది. ప్రధానమంత్రి నెక్స్ట్ జనరేషన్ లాంచర్)కు ఆమోదం తెలిపారు. 2040 నాటికి భారత్ చంద్రునిపై అడుగుపెట్టనుంది" అని వి. నారాయణన్ తెలిపారు.

**ప్రధానమంత్రి మోదీ ఆలోచన అదే!**
ఆ తర్వాత గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా మిషన్ విజయాన్ని నారాయణ్ ప్రస్తావించారు. భారత్ తన గగన్యాత్రిని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపగలిగిందని తెలిపారు. ఆ విజయానికి ప్రధానమంత్రి మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. భారత్ తన సొంత రాకెట్లో అంతరిక్షంలోకి పంపే ముందు "గగన్యాత్రి"ని ఐఎస్ఎస్కు పంపాలనేది ప్రధానమంత్రి మోదీ ఆలోచన అని ఆయన వెల్లడించారు."మన 'గగన్ యాత్రికుల్లో' ఒకరిని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపడం మనం సాధించిన ప్రధాన విజయాలలో ఒకటి. మోదీ దార్శనికత ఈరోజు గొప్ప విజయానికి దారితీసింది. శుక్లా ఐఎస్ఎస్కు వెళ్లి సురక్షితంగా తిరిగి వచ్చారు. ఆయన ముగ్గురు సహచరులను కూడా మర్చిపోలేం. నలుగురు వ్యక్తులు మాకు సమానంగా వ్యక్తులేనని నేను ఎప్పటి నుంచో చెబుతున్నా" అని ఆయన అన్నారు.

**ఇది స్వర్ణయుగం: శుక్లా** మరోవైపు, అంతరిక్ష పరిశోధనలో భారతదేశానికి ప్రస్తుత సమయాన్ని స్వర్ణ యుగంగా శుభాంశు శుక్లా అభివర్ణించారు. భారత అంతరిక్ష కార్యక్రమం పట్ల ప్రపంచం మొత్తం ఉత్సాహంగా ఉందని తెలిపారు. ఒక్క మ న దేశానికే పరిమితం కాదని శుక్లా నొక్కిచెప్పారు. భారత అంతరిక్ష మిషన్ల పట్ల జపాన్, యూరోపియన్ అంతరిక్ష సంస్థలు చాలా ఉత్సాహంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గగన్యాన్, భారత్ అంతరిక్ష కేంద్రం మిషన్ల రూపంలో భారత్ చాలా పెద్ద ఆశయాలను కలిగి ఉందని శుక్లా తెలిపారు. "మనకు ముందుకు కొన్ని పెద్ద ఆశయాలు ఉన్నాయి- గగన్యాన్ మిషన్, భారతీయ అంతరిక్ష స్టేషన్, చంద్రునిపై అడుగుపెట్టడం. ఇక్కడ కూర్చున్న పిల్లలందరూ ఉత్సాహంగా ఉండటం దీనికి అవసరం. మాకు మీరు కావాలి. మనకు ఉన్న ధైర్యమైన ఆశయాలను సాధించడానికి, మాకు మొత్తం దేశ వనరులు అవసరం. నేను ఇక్కడ చూస్తున్న ఈ ఉత్సాహం ఈ గదికే పరిమితం కాకూడదు" అని ఆయన అన్నారు. "మేం ఏమి చేయాలనుకుంటున్నామో మీకు ఉత్సాహంగా ఉంది. నేను కూడా చాలా ఉత్సాహంగా ఉన్నాను. రెండేళ్ల క్రితం మేం ఈ వేడుకను జరుపుకోలేదు. ఒక సంవత్సరం లోపు మేం నిర్మించగలిగిన ఉత్సాహం ఇదే" అని చెప్పారు.

## బిలియనీర్లకు ప్రాణభయం..

### రిసార్ట్‌ను తలదన్నేలా బంకర్ల నిర్మాణం..



న్యూఢిల్లీ : సాధారణ ప్రజలకంటే కోట్లకు పడగలెత్తిన కుబేరులకు ప్రాణాలపై ఆపేక్ష ఎక్కువగా కనిపిస్తుంది. ఈ వాదనకు ఓ ఉదాహరణకు బలం చేకూరుస్తుంది. యుద్ధం లేదా విపత్తు సమయాల్లో సామాన్య ప్రజల భద్రత కోసం బంకర్లు నిర్మిస్తారని మనకు తెలుసు. కానీ ఇప్పుడు ఈ బంకర్లు బిలియనీర్లకు సూపర్-లగ్జరీ సురక్షిత గృహాలుగా మారుతున్నాయి. నిజం అండి బాబు.. కోట్లకు కోట్లు ఖర్చు పెట్టి.. యుద్ధం నుంచి మాత్రమే కాకుండా అణుదాడి, వాతావరణ మార్పు, ఏ ప్రమాదం సంభవించిన దాని నుంచి బయటపడి ప్రాణాలను కాపాడుకోడానికి ప్రస్తుతం బిలియనీర్లు భూగర్భ బంకర్లు నిర్మించుకుంటున్నారు.

**సాధారణ బంకర్లు కావు..**
బిలియనీర్ల కోసం రూపొందిచే బంకర్లు సాధారణమైనవి కాదు. అసలు ఏంటి దీని ప్రత్యేకత అంటే.. ఈ బంకర్లలో విలాసవంతమైన రిసార్టులో ఉండే సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు. వీటిల్లో భద్రత, అవసరమైన ఏర్పాట్లతో పాటు, స్పా, మంచి ఆహారం, పానీయాలు అందుబాటులో ఉండనున్నాయి. ఇటీవల అమెరికన్ కంపెనీ సేఫ్ ప్రపంచవ్యాప్తంగా వివిధ నగరాల్లో 1000 కి పైగా బంకర్లను నిర్మిస్తామని ప్రకటించింది. కంపెనీ ఈ ప్రాజెక్టు ఏరీ అనే పేరు పెట్టింది. ఏరీ అంటే.. డేగ గూడు అని అర్థం. కొన్ని సంవత్సరాల క్రితం మెటా యజమాని మార్క్ జుకర్బర్గ్ హవాయిలో ఇలాంటి భారీ కాంప్లెక్స్ను నిర్మించే ప్రణాళికలను ప్రకటించారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ కూడా అలాంటి సన్నాహాలలో పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు ఈ మార్కెట్ నిరంతరం పెరుగుతోందని, బిలియనీర్లలో దీని డిమాండ్ వేగంగా వ్యాప్తి చెందుతుందని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. సేఫ్ కంపెనీ ఆపరేషన్స్, మెడికల్ ప్రివెన్షన్ డైరెక్టర్ నవోమి కార్బీ మాట్లాడుతూ.. ఈ బంకర్లు ఒక రకమైన ప్రత్యేకమైన క్లబ్గా ఉంటాయని తెలిపారు.

**బంకర్ లోపల జైలు..**
బంకర్లలో ఆసక్తికర విశేషం ఏమిటంటే.. ప్రతి బంకర్లో ఒక చిన్న జైలు కూడా ఉంటుంది. లోపల ఉన్న వాళ్లలో ఎవరైనా తప్పు చేస్తే వారిని ఈ జైలులో ఉంచడానికి వీలుగా దీనిని నిర్మిస్తున్నారు. కానీ ఈ జైలు ఆధునిక నిర్బంధ కేంద్రంలా ఉంటుందని కార్బీ చెప్పారు. ఈ బంకర్లకు (సెన్సిటివ్ కంపార్ట్మెంటేటెడ్ ఇన్ఫర్మేషన్ ఫెసిలిటీ) హోదా ఇవ్వబడిందని పేర్కొన్నారు. అంటే వాటి భద్రత వైట్ హౌస్ క్రైసిస్ రూమ్ లాగా ఉంటుంది. ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న పరిస్థితులతో ఈ బంకర్లకు డిమాండ్ నిరంతరం పెరుగుతోందని ఆమె పేర్కొన్నారు.

**పరిమాణంపై ఆధారపడి ధర..**
ఈ బంకర్ల ధర వాటి పరిమాణంపై ఆధారపడి ఉంటుంది సేఫ్ కంపేనీ పేర్కొంది. ఉదాహరణకు 185 చదరపు మీటర్ల బంకర్ ధర దాదాపు 2 మిలియన్ డాలర్లు, అంటే దాదాపు 18 కోట్లు ఉంటుంది. పెద్ద బంకర్ల ధర 20 మిలియన్ డాలర్లు, అంటే దాదాపు 180 కోట్ల వరకు ఉండవచ్చని తెలిపింది. ఈ బంకర్లలో నీరు, ఆహారం, విద్యుత్, వైద్య సౌకర్యాల కొరత ఉండదని స్పష్టం చేసింది.

# ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్

### పలువురు గల్లంతు - ముమ్మరంగా సహాయక చర్యలు

ధరలీ: ఉత్తరాఖండ్ను మరోసారి భారీ వరదలు చుట్టుముట్టాయి. చమోలీ జిల్లాలో ధరలీలో భారీ వర్షం కారణంగా వరదలు సంభవించాయి. దీంతో అనేక నివాసాలను వరద నీరు ముంచెత్తింది. వాహనాలు బురదలో కూరుకుపోయాయి. విద్యాసంస్థలను మూసివేశారు. వరదలు కారణంగా పలువురు గల్లంతైనట్లు తెలుస్తోంది.

ఘటనపై వెంటనే సమాచారం అందుకున్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. వరదల్లో చిక్కుకుపోయిన స్థానికులను రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి. సగ్వారా గ్రామంలో శిథిలాల కింద ఓ యువతి చిక్కుకుపోయింది. భారీ వర్షాల కారణంగా చెప్డోలో ఒక వృద్ధుడు తప్పిపోయినట్లు సమాచారం.

**సీఎం ధామి స్పందన**
"చమోలీ జిల్లాలోని థరాలి ప్రాంతంలో క్లౌడ్బరస్ట్ సంభవించిందనే విషాదకరమైన వార్త అందింది. జిల్లా యంత్రాంగం, ఎస్డిఆర్ఎఫ్, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయ, సహాయ చర్యలలో నిమగ్నమై ఉన్నారు. ఈ విషయంలో నేను స్థానిక పరిపాలనతో నిరంతరం సంప్రదిస్తూ పరిస్థితిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నాను. అందరి భద్రత కోసం నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను. ప్రజలంతా సురక్షితంగా ఉండాలి" అని ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్సింగ్ ధామి ఎక్స్ వేదికగా తెలిపారు.

**ఇప్పటికే చాలా మంది మృతి**
ఉత్తరాఖండ్లో కురుస్తున్న భారీ వర్షాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటికే వర్షాల కారణంగా సంభవించిన విపత్తు వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది మంది ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక అనుసంధాన రహదారులు మూసుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**మరో రెండు రోజులు వానలే వానలు** : వర్షాల కారణంగా నదులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఆగస్టు 22 నుంచి 25 వరకు ఉత్తరాఖండ్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది. ఆగస్టు 23న అంటే నేడు, కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్, మరికొన్ని జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు వాతావరణ శాఖ అధికారులు. భారీ వర్షాల హెచ్చరిక దృష్ట్యా, సరిహద్దు జిల్లాల్లో ప్రధాన కార్యాలయాలతోపాటు పిథోరగఢ్, బాగేశ్వర్ జిల్లాల్లోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు.





# '40 పేజీల తీర్పును అమిత్ షా చదవాలి'

### ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి

న్యూఢిల్లీ : ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సల్వా జుడుం తీర్పుపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. ఈ అంశంపై హోంశాఖ మంత్రితో చర్చలో పాల్గొనడం తనకు ఇష్టం లేదని అన్నారు. చర్చలో మర్యాద ఉండాలని అన్నారు. సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా, ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్తో పోటీ పడుతున్నారు. శుక్రవారం కొచ్చిలో జరిగిన ఓ సమావేశంలో కేంద్ర మంత్రి అమిత్షా ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిపై తీవ్ర ఆరోపణ చేశారు.

**సల్వాజుడుంపై నిర్ణయం నాది కాదు, సుప్రీంకోర్టుది..**
దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తున్న జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా విమర్శలపై సుదర్శన్ రెడ్డి స్పందిస్తూ.. సల్వాజుడుంపై నిర్ణయం తనది కాదని, సుప్రీంకోర్టుదేనని అన్నారు. "కేంద్ర హోంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నా తీర్పు కాదు.. సుప్రీం కోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం" అని ఆయన అన్నారు.

**సర్వేపై మాట్లాడుతూ**
సామాజిక-ఆర్థిక విధానాలను రూపొందించడానికి కులగణన సర్వే నిర్వహించాలని అన్నారు. నిస్సందేహంగా సవాలును ఎదుర్కొంటున్న భారత రక్షించడానికి తాను ప్రయత్నిస్తానని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే సంభాషణ తప్ప మరొకటి కాదని అన్నారు. ఇది వ్యక్తుల ఘర్షణ కాదు, ఆలోచనల ఘర్షణ అని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఒక లోపం ఉందని అన్నారు. మనం ఇప్పటికీ రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే, కానీ ఒత్తిడిలో ఉన్నాము. ఉపరాష్ట్రపతి ఎన్నిక ఇద్దరు వ్యక్తుల మధ్య పోటీ కాదని, రెండు వేర్వేరు భావజాలాల మధ్య పోటీ అని అన్నారు. నా ఏకగ్రీవ అభ్యర్థిత్వం వైవిధ్యాన్ని, ఏకగ్రీవ ఎంపికను, జనాభాలో 64 శాతానికి పైగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఓటింగ్ శక్తిని సూచిస్తుందని చెప్పారు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు చేసుకునేవి. దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదని అన్నారు.



భయపడకు, నీవు ఎన్ని సార్లు పరాజయం పొందావో ఆలోచించకు. దానిని లెక్కచేయకు. కాలం అనంతం. ముందుకు సాగిపో, నీ ఆత్మశక్తిని మరల మరల కూడగట్టుకో........ వెలుగు వచ్చే తీరుతుంది.
- బాల గంగాధర తిలక్



వినడానికి కటువుగా ఉన్నా మీ గురించి వాస్తవాలు చెప్పే వారి సలహాలు తీసుకోండి.
కొక్కొండ వేంకటరత్నం పంతులు



ధనాన్ని చూసి దరిచేరే బంధువులు, అందాన్ని చూసి కలిగే ప్రేమ, అవసరం కోసం కలుపుకునే స్నేహం........ ఎప్పటికీ శాశ్వతం కాదు.
కల్లూరు అహోబలరావు



# నాలా రద్దుతో ఊపందుకోనున్న రియల్ ఎస్టేట్

● మంత్రి వర్గ సమావేశంలో రద్దుకు ఆమోదం త్వరలో ఆర్డినెన్స్ ● వ్యవసాయ భూముల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ● సులువుగా పరిశ్రమల స్థాపనకు నిబంధనలు మార్పు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నాలా రద్దుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకోనున్నది. ఈ చట్టం రద్దుకు గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదం లభించింది. దీనిపై త్వరలో ఆర్డినెన్స్ ఇవ్వేందుకు టీడీపీ కూటమి సర్కారు సిద్ధమైంది. రియల్ ఎస్టేట్ వెంచర్లు వేయడానికి, ఇతర భారీ పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ప్రారంభించడానికి అనువుగా నిబంధనలు రూపొందే అవకాశాలు ఉండటంతో పెద్ద వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలు వ్యవసాయ భూములు కొనుగోలు చేసేందుకు ఆసక్తిచూపుతున్నారు. వారి ప్రతినిధులు రెండు రోజుల నుంచి గ్రామాల్లోని వ్యవసాయ భూముల ధరల వివరాలను సేకరిస్తున్నారు. పరిశ్రమల స్థాపనకు అనువుగా ఇక్కడ పరిస్థితులు ఉన్నాయా? పారిశ్రామిక నీటి సరఫరాకు ఆటంకాలు ఏమైనా ఉన్నాయా? వైఫల్యం కలిగిన కార్మికులు ఏ మేరకు ఉన్నారు, వారికి రోజువారీ, నెలవారీ వేతనాలు ఏ మేరకు ఇవ్వవచ్చు అనే వివరాలను సేకరిస్తున్నారు. భూ సమీకరణ విధానం ద్వారా సీఆర్డీఏ ఇప్పటికే యాజమాన్య హక్కులు దక్కిన 13.59 లక్షల ఎకరాలకు యాజమాన్య హక్కులు దక్కాయి. నాలా చట్టాన్ని రద్దు చేయడం ద్వారా వీటిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలకు మార్కెట్ రేటుకు అనువుగా కేటాయించవచ్చు. నాలా నిబంధనలు కఠినంగా ఉండటంతో రియల్ ఎస్టేట్, పారిశ్రామిక వృద్ధికి ఈ చట్టం అడ్డుగా ఉందనే అభిప్రాయం లేకపోలేదు.

ఆర్డినెన్స్ వచ్చే వరకు ఉంటే వ్యవసాయ భూముల ధరలు మరింత పెరుగుతాయనే భావనతోనే వ్యాపార వేత్తలు ఇప్పుడు భూములు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.అమరావతి, రాజధాని పరిధిలోని బూముల ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో అక్కడ ప్రైవేట్ గా బూములను కొనుగోలు చేసే సంస్థలు స్థాపించే అవకాశాలు లేవు. అందుకే రాజధాని వెలుపల , గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లోని వ్యవసాయ భూములకు డిమాండ్ పెరిగింది. నిన్న మొన్నటి వరకు ఎకరా రూ.40 లక్షలు పలికిన వ్యవసాయ బూములు నాలా రద్దుతో రూ.50 నుంచి రూ.60 లక్షల వరకు ధర పలుకుతోంది. గతంలో డెయిరీ, కోళ్ల ఫారాలు, ఇతర వ్యవసాయాధారిత సంస్థలు ఏర్పాటుకు కూడా అనేక ఇబ్బందులు పడేవారు. అనుమతులు రావడం కష్టమని భావించి అనేక మంది వ్యాపారులు వీటిని కొనుగోలు చేయడానికి ముందుకు రాలేదు. మారుతున్న నిబంధనలు కారణంగా వ్యవసాయ భూములకు మరింత డిమాండ్ పెరుగుతోంది

**నాలా రద్దుకు ముందే కొనుగోళ్లు**

అయితే కొంత మంది వ్యాపారులు నాలా రద్దుకు ముందే వ్యవసాయ భూములను కొన్నారు. అప్పుడు నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట వంటి గ్రామాల్లో కొన్నారు. ఇప్పుడు అక్కడ ఎకరా రూ.50 లక్షల పలుకుతుంది. ఉభయ గోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోనూ నాలా రద్దు తరువాత భూముల ధరల్లో మార్పులు జరుగుతున్నాయి. ఇది మంచి తరుణమేనని రైతులు, వ్యాపారులు, మార్కెటింగ్ సిబ్బంది చెబుతున్నారు.

## బంగారు కుటుంబాలతో సిఎం ముచ్చట్లు
### మార్గదర్శులకు ముఖ్యమంత్రి సత్కారం



ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో : జీరో పావర్టీ పీ4 కార్యక్రమంలో భాగంగా ప్రజా వేదిక వద్ద నందిక మార్తా, యండమూరి ఏసమ్మ, రాజారపు వీరలక్ష్మి, కడగాల గౌరీ, కోసే ఉదయ్ కుమారి, పలివెల వీరలక్ష్మి, మల్లాడి రాజేశ్వరి, మాటం సత్యవేణి, నరుకుల శ్రీదేవి, ఇజ్జిన స్వాతి బంగారు కుటుంబాలతో సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ముచ్చటించారు. వీరిని దత్తత తీసుకున్న మార్గదర్శకులు లలిత ఇండస్ట్రీస్ మట్టే శ్రీనివాసు, పట్టాభి ఆగ్రో ఫుడ్స్ బీవీ కృష్ణారావు, కొవ్వాటి గాంధీ, రెడ్ క్రాస్ సొసైటీ విజయ ప్రకాష్, శ్రీ ఆదిలక్ష్మి ఇండస్ట్రీస్ ఎస్. రామకృష్ణ, అవర్ర ఎంటర్ప్రైజెస్ పి.అజయ్ కుమార్, శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ వి.సూర్య ప్రకాశరావు, శ్రీ మట్టే ఆదినారాయణ ఆర్యవైశ్య సేవా సంఘం మట్టే శ్రీనివాసరావు, నెక్కంటి సీ ఫుడ్స్ ఎన్.వెంకట్రావు, దేవి సీ ఫుడ్స్ పి. బ్రహ్మానందం, బ్లూ ఓషన్ ఎం.రవికాంత్ , లను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సత్కరించారు.

**పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం :** పెద్దాపురం మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న వై. వీర వెంకట సత్యనారాయణ, ముత్యం దుర్గ లను సీఎం చంద్రబాబు నాయుడు సత్కరించి యాక్సిస్ బ్యాంకు ద్వారా ఇన్సూరెన్స్ పత్రాలను అందజేశారు.

# సొసైటీలు, మార్క్‌ఫెడ్‌ల వద్ద యూరియా నో స్టాక్ బోర్డులు పెట్టడానికి సిగ్గుండాలి

● యూరియా కొరతకు సీఎం సమాధానం చెప్పాలి ● బ్లాకులో యూరియా ధర రూ.500 ● రైతుల బాధలు వర్ణనాతీతం ● రైతుల మెడపై కత్తి పెట్టిన కూటమి ప్రభుత్వం ● విజిలెన్స్ దాడులు చేయాలి : వైఎస్ షర్మిల



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఎందని, దీనిని కొనుగోలు చేయడానికి రైతులు అనేక కష్టాలు పడుతున్నారని ఏపీ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ వైఎస్ షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో యూరియా కొరత, రైతులు పడుతున్న బాధలు, బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న పరిస్థితులను ఆమె వివరించారు. ఏపీలో ఏ రైతుని కదిలించినా ఎరువుల కోసం కన్నీటి వ్యథలు వెలుగులోకి వస్తున్నాయి. తెల్లవారు జామునుంచే ఎరువుల కేంద్రాల దగ్గర రైతులు క్యూ కడుతున్నారని చెప్పారు. కట్ట యూరియా కోసం రోజుల తరబడి రైతులు ఎదురుచూపులు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా కూటమి ప్రభుత్వానికి రైతాంగం మీదున్న చిత్తశుద్ధి ? అని ప్రశ్నించారు. ఎరువుల కోసం రైతులను అరిగోస పెట్టడమా రైతు పక్షపాతి అంటే ? అని అన్నారు. బీజేపీకి మద్దతు ఇచ్చిన రాష్ట్రంలో రైతు సేవా, మార్క్ ఫెడ్ , సొసైటీ కేంద్రాల దగ్గర యూరియా నో స్టాక్ బోర్డ్ లు పెట్టడానికి సిగ్గుండాలన్నారు. కూటమి ప్రభుత్వానికి సాగుకు పెట్టుబడి వేయలేదని...రైతు మెడమీద కత్తిపీట పెట్టిందన్నారు. రాష్ట్ర కోటా మేరకు యూరియా వస్తే మరి ఆ ఎరువులు ఏమైనట్లు ? అని ప్రశ్నించారు. 6.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి చేరుకుంటే రైతులకు ఎరువు కరువు ఎందుకు ? వస్తుందన్నారు. రైతులకు చేరాల్సిన యూరియా ఏ దారి మళ్లింది ? ఎవరి గోడౌన్లకు అక్రమంగా యూరియా తరలుతోంది ? అని ప్రశ్నించారు.

**బ్లాక్ మార్కెట్లో యూరియా రూ.500**

266 రూపాయలు అమ్మాల్సిన బస్తా ధర బహిరంగ మార్కెట్ లో 500 రూపాయలకు అమ్ముతున్నారని, సీఎం చంద్రబాబు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే యూరియా బ్లాక్ మార్కెట్ దందా అరికట్టాలని, - విజిలెన్స్ తనిఖీలు ముమ్మరం చేయాలని కోరారు. ప్రైవేట్ వ్యాపారులపై తక్షణ తనిఖీలు నిర్వహించాలన్నారు. రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ లో అదనంగా అవసరం పడిన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల మేర యూరియాను వెంటనే సొసైటీల ద్వారా సరఫరా చేయాలని, రాష్ట్ర రైతాంగాన్ని తక్షణం ఆదుకోవాలని కోరారు.

## సమస్యలు సత్వరం పరిష్కరించండి

● ప్రజలలో, ప్రభుత్వంలో మేం కూడా భాగమే ● మూడు నెలలో సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాలతో మంత్రి వర్గ ఉపసంఘం చర్చించాలి.. ● ప్రతి ఉద్యోగి, పెన్షనర్‌కి బకాయిల వివరాలు తెల్పాలి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఐఆర్ ప్రకటించాలి ● 12 వ పిఆర్సీ కమీషన్ తక్షణమే నియమించాలి ఏపీ జేఏసీ నేతలు బొప్పరాజు , పలిశెట్టి దామోదరరావు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగులు, పెన్షర్లకు ఇచ్చిన హామీలు ఇంకా అమలు కాకపోవడం వలన ఉద్యోగులు, పెన్షనర్లలో తీవ్ర ఆవేదన, అసంతృప్తి నెలకొంది. రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిలు అందుకోకుండానే కొంతమంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించడం చాలా బాధాకరంగా ఉంది. ఇది ప్రభుత్వానికి చెడ్డ పేరును తెస్తుందని బావిస్తున్నామని, ఉద్యోగుల పెన్షన్ల ఆవేదనను, అసంతృప్తిని గౌ:ముఖ్యమంత్రి గారు దృష్టిలో పెట్టుకొని ముందుగా ఆర్థిక పరమైన సమస్యల పరిష్కారంపై దృష్టిసారించకపోతే ఉద్యోగుల నుండి వచ్చే ఒత్తిడి మేరకు ఉద్యమాల బాట పట్టక తప్పని పరిస్థితి వస్తుంది.కావున ఉద్యోగుల ఆవేదనను ప్రభుత్వం గమనించి ఈ నెల 20వ తేదీన గౌ:సిఎస్ గారి అధ్యక్షతన జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన ఆర్థిక, ఆర్థికేతర ఉద్యోగుల సమస్యలు తదుపరి మూడు మాసాలకు జరుగబోయే రాష్ట్ర ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశం లోపు నిర్ణయం తీసుకుని ఉద్యోగ సంఘాలతో గౌ: ముఖ్యమంత్రి గారు లేదా వారిచే నియమించబడిన గౌ :మంత్రి వర్గ ఉపసంఘం చర్చించాలని నేటి రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించామని ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు మరియు సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు తెలిపారు. ఈ నెల 26 జిల్లాలో ఇప్పటికే ఏర్పాటు కాబడిన ఏపీ జేఏసీ అమరావతి మెన్ %ం% విమెన్ (మెన్ మరియు మహిళా విభాగాలు)కు సంబంధించి జిల్లా మరియు డివిజన్ కార్యవర్గాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని, అన్ని ఖాళీలు భర్తీ చేయాలని, ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి రాష్ట్ర సెక్రెటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు మరియు అసోసియేట్ చైర్మన్ టీవీ ఫణి పేర్రాజు నాయకత్వంలో జిల్లాల పర్యటన చేసి 26 జిల్లాలు తదుపరి రాష్ట్ర కార్యవర్గం లోపు పూర్తి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించడమైనదని బొప్పరాజు వెంకటేశ్వర్లు, పలిశెట్టి దామోదరరావు, టీవీ ఫణి పేర్రాజు, కే.సంగీత రావు లు తెలిపారు. శనివారం విజయవాడ రెవిన్యూ భవన్ లో ఏపిజేఏసి అమరావతి జరిగిన రాష్ట్రకార్యవర్గం, మహిళా విభాగం రాష్ట్రకార్యవర్గం మరియు జేఏసి అనుబంధసంఘాల రాష్ట్రనాయకుల తో సమావేశం చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆగస్టు 20న సి.యస్ అధ్యక్షతలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత, సంవత్సరం (15 నెలలు) తరువాత ఏపి జేఏసి అమరావతి రాష్ట్ర కమిటీ చేసిన కృషివలనే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం జరిగిందని, దానికి సిఎస్ గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నారు. ఉద్యోగుల సమస్యలపై సవివరంగా చర్చించే అవకాశం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారు, ఇతర ఉన్నతాధికారులు కల్పించినప్పటికీ ఈనెల 21 న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఉద్యోగులకు సంబంధిన అంశాలు కనీసం చర్చించకు రాక పోవడం ఉద్యోగులను, పెన్షనరు తీవ్రమైన నిరాశకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యోగులకు బకాయిలు అట్టడుగు ప్రతి ఉద్యోగి లక్షల రూపాయలు కోల్పోతున్నారని, రిటైర్ అయిన ప్రతి పెన్షనర్ కు ప్రభుత్వం నుంచి 15 నుండి 25 లక్షల వరకు బకాయిలు ఉన్నాయని, ఇప్పటికే రావల్సిన మూడు డిఏ లు ప్రకటించక పోవడంతోను ఉద్యోగి అవసరాలకోసం పెట్టుకున్న పెట్టుకున్న సరెండర్ లీవులు డబ్బులు కూడా చెల్లించక పోవడంతో ప్రతి ఉద్యోగి, పెన్షనర్ కూడా ఆర్థికంగా నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై సమగ్రంగా చర్చించి మంత్రి వర్గ ఉపసంఘం వెంటనే చర్చించి, త్వరగా పరిష్కరించాలని ఏపిజేఏసి అమరావతి రాష్ట్రకమిటీ తరుపున విజ్ఞప్తి చేస్తున్న మని బొప్పరాజు తెలిపారు.ఏపిజేఏసి (ఆర్టిసి) అమరావతి ఉద్యోగులకు ఆర్థికంగా ఆగిపోయిన పదోన్నతులను, అలాగే ప్రభుత్వ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలిశెట్టి దామోదర్ కోరారు. ఈసమావేశంలో ఏపిగవర్నమెంటు వెకిల్ డ్రైవర్సు సెంట్రల్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు,పోలీస్ ఆఫీసర్సుఅసోషియేషన్ రాష్ట్రఅధ్యక్షులు జనుకుల శ్రీనివాసరావు, ఏపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డు ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.ఎస్.ఎస్.ఎన్.పి.క్రాంతి,ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట క్లాస్ 4 ఎంప్లాయిస్ సెంట్రల్ అసోషియేషన్ రాష్ట్రఅధ్యక్షులు యస్.మల్లేశ్వరరావు,ఏపిజేఏసి అమరావతి ప్రధానకార్యదర్శి బి.కిశోర్ కుమార్, ఏపివిఆర్ఓ మాష్టర్సు అసోషియేషన్ రాష్ట్రఅధ్యక్షులు పి.వి.రమణ,ఏపి మున్సిపల్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగేశ్వరరావు,గ్రామవార్డుసచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఏ.అర్లయ్య,ఏపిరెవిన్యూసర్వీస్ అసోషియేషన్ రాష్ట్రప్రధానకార్యదర్శి రామిశెట్టి వెంకటరాజేష్,ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య మరియు ఏపిజేఏసి అమరావతి స్టేట్ ఉమెన్ కమిటి చైర్ పర్సన్ పారేలక్ష్మి,సెక్రటరీజనరల్ పొన్నూరు విజయలక్ష్మి,అసోషియేట్ చైర్ పర్సన్ సైకం శివకుమార్ రెడ్డి,కోశాధికారి డా॥.ఎస్.సాయిలక్ష్మి కొ్పిలిల్ జేపిసి చైర్మన్ పి.రవిప్రసాద్,ప్రధానకార్యదర్శి యం.శంకరరావు తో పాటు ఏపిజేఏసి అమరావతి అనుబంధ సంఘాల రాష్ట్ర,అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పచ్చళ్ల హబ్‌గా గుంటూరు

● మూడు చోట్ల యూనిట్లు ● యూనిట్లకు సబ్సిడీ కూడా మంజూరు



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : ఒక జిల్లా – ఒక ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా ను పచ్చళ్ల హబ్గా మారనుంది. ఇందుకు సంబంధించి మూడు చోట్ల యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ ఆలోచన జిల్లాలో కార్యరూపం దాల్చేందుకు అనుమతులు లభించేలా కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కృషి చేశారు. డీఆర్డీఏ – వెలుగు అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి ప్రాజెక్టు నివేదికలు కలెక్టర్ ఎస్. నాగలక్ష్మికి సమర్పించారు. ఆమె తహసీల్దార్లతో మాట్లాడి అవసరమైన స్థలాలు కేటాయించారు.పచ్చళ్ల హబ్లో ఏమేం ఉంటాయంటే :ఒక జిల్లా – ఒక ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో నిర్వహించిన హబ్బిపై పచ్చళ్లు, ఊరగాయల ప్రాసెసింగ్ యూనిట్లు ఉండనున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.. కారం, పసుపు, చిరుధాన్యాల పొడులు, ఇతర ఉత్పత్తులు కూడా ఈ యూనిట్లలో లభ్యమవనున్నట్లు వివరిస్తున్నారు. ఆహార శుద్ధి విభాగం కింద మసాలాలు, స్నాక్స్, పండ్లు, కూరగాయలు, బేకరీ ఉత్పత్తులు, రెడీ–టు–కుక్ పదార్థాలు, ధాన్యాలు, పప్పులు, గానుగ నూనెలు, పుట్టగొడుగులు, తేనె పాల ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు, ప్యాకేజ్డ్ మాంసం, ఎండు చేపలు, చేప నూనెలు అక్కడ లభించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

జిల్లా వ్యాప్తంగా ఈ ప్రాంతాల్లో యూనిట్లకు ఓకే చేశారు.తాడికొండ మండలం మోతడకలో పచ్చళ్ల హబ్ ఏర్పాటు చేసేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీనిపై కేంద్ర బృందం ఇక్కడ పర్యటించి సానుకూలంగా స్పందించింది. జిల్లా యంత్రాంగం రెండెకరాలు సమకూర్చింది.తెనాలి మండలం కొలకలూరులో ఫైబర్ ఫ్యాక్టరీస్ (ఎఫ్పీఓ) ఆక్వా కల్చర్ యూనిట్కు ఎకరం కేటాయించారు.ప్రత్తిపాడు మండలం కొర్నెపాడులో ఎన్టీఆర్ ఉత్పత్తుల తయారీ, విక్రయాలకు రెండెకరాలు కేటాయించారు.జిల్లాలో మిర్చిపై ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 వేలమంది ఆధారపడి జీవిస్తున్నారు. ఎందుమిర్చి పొడిని తీసే మహిళలకు వ్యవస్థ తయారీపై అధికారులు శిక్షణ ఇస్తారు.పసుపు, చిరుధాన్యాలు, వరి, మొక్కజొన్న, మినుములను సేంద్రియ విధానంలో పండించి వాటి ఉత్పత్తులను విక్రయించేలా చూస్తారు. డెయిరీ, తేనె యూనిట్ల నిర్వహణపై మండలానికి 50 మంది చొప్పున మహిళలకు శిక్షణ ఇస్తారు.రూ.16.92 కోట్ల రుణాలకు ప్రతిపాదనలు చేశారు.

:ప్రస్తుతం పచ్చళ్లు, ఇతర అనుబంధరంగాల యూనిట్లను 979 మంది నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీరికి ప్రధానమంత్రి – సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద రూ.16.92 కోట్ల రుణాలిప్పించేందుకు ప్రతిపాదించారు.

యూనిట్ విలువలో ఎవరి వాటా ఎంతో కూడా వెల్లడించారు.

లబ్ధిదారులు 10% ,బ్యాంకు 90% , రాయితీ 35%

మహిళలకు రాయితీ 45% యూనిట్ కాస్ట్ లో ఉంటుందని చెప్పారు.

# వంగవీటి రంగా విగ్రహం అపవిత్రం

● పేద రాసిన గుర్తు తెలియని వ్యక్తులు ● విగ్రహాన్ని పాలాభిషేకంతో శుద్ధి చేసిన ఎమ్మెల్యే డా.కామినేని ● దోషులను కఠినంగా శిక్షించాలి : వైసీపీ జిల్లా అధ్యక్షులు మాజీ.,ఎమ్మెల్యే దూలం డిమాండ్



ఏలూరు, సూర్య బ్యూరో : ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన కలిదిండిలో ఈ క్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ప్రధాన సెంటర్ నందు ఉన్న బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, మాజీ శాసనసభ్యులు స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహానికి గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ముసుగు ధరించి పేడ రాసి అవమాన పరిచారు. దీనితో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితులు సద్దు మణిగేలా చేశారు. కాగా విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ శనివారం ఆ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుద్ధి చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి ఏలూరు జిల్లా అధ్యక్షులు, కైకలూరు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ( డి ఎన్ ఆర్ ) సంఘటనా స్థలానికి వచ్చి, రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా అంతకుముందు అక్కడకు చేరిన ఎమ్మెల్యే డాక్టర్ కామినేని రంగా విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ సమాజంలో అల్లర్లు లేపటానికి కావాలని ఇది సామాజిక వర్గాన్ని ఉసిగొల్పటానికి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు ఉపేక్షించబోమని, వీలైనంత త్వరగా దోషులను పట్టుకుని నడిరోడ్డు పై నడిపించి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. రంగా అభిమానులు శాంతం వహించాలని, దోషులు ఎవరైనా వదిలిపెట్టేది లేదని, వారికి తగిన శిక్ష పడేలా చెయ్యటం నా బాధ్యత అని,రాబోయే కాలంలో ఎవరైనా ఇలాంటి పనులు చెయ్యాలంటే వెన్నులో వణుకుపుట్టేలా చేస్తాం అని అన్నారు. ఎమ్మెల్యే గా రంగా సేవలు మరువలేనివి అని, ఎవరికి కలగనంత గౌరవం రంగాకి దక్కింది అని, ఆయన ఒక కులానికి నాయకుడు కాదు బడుగు బలహీన వర్గాల వారందరికీ నాయకుడని డాక్టర్ కామినేని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలకి సంబంధించిన నాయకుడు వంగవీటి మోహన రంగా అని తెలిపారు. దోషులను మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి వరప్రసాద్ (బాబీ) ఆండ్రాజు శ్రీనివాస్, కాళ్ల పాతిం బుజ్జి, చిట్టూరి రవీంద్ర, బూరు బోయిన శ్రీనివాస్, ఎన్డీఏ కూటమి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం



ప్రకాశం సూర్య బ్యూరో : ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నామని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా కొండపిలో నియోజకవర్గ టీడీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి, మార్కెటింగ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ సూపర్ హిట్ గా అమలు చేస్తున్నాం. పింఛన్లు పెంచాం, ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా తల్లికి వందనం ఇచ్చాం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మెగా డీఎస్సీ ఇలా అన్ని హామీలు అమలు చేస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారు. చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కూటమి అభ్యర్థులు గెలవాలి. పింఛన్లపై వైసీపీ,బ్లూ మీడియా తప్పుడు ప్రచారం చేస్తోంది. పింఛన్ల వెరిఫికేషన్ మాత్రమే జరుగుతోంది, తప్పుడు ధ్రువపత్రాలతో పింఛన్లు తీసుకుంటున్న అనర్హుల పింఛన్లు మాత్రమే తొలగించడం జరుగుతుంది. అర్హత కలిగిన ఏ ఒక్కరి పింఛన్ తొలగించం, అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం. వైసీపీ హయాంలోనే కక్షపూరితంగా హౌస్ హోల్డ్ మ్యాప్ లో వేరే వ్యక్తులను చేర్చి పేదలకు పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించారు. వైసీపీ నాయకుల మాదిరి మేం తప్పుడు పనులు చెయ్యం. 2014 – 19 నీరు చెట్టు బిల్లులు నిధుల లేవు, రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలపై గత వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు ఇవ్వడం వల్లే కేంద్రం హౌసింగ్ బిల్లులు ఇవ్వలేదు, దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రంతో మాట్లాడి లబ్ధిదారులందరికీ న్యాయం చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.రాష్ట్ర అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

# జగన్ నీరో చక్రవర్తిలా పాలన చేశారు

● దొంగకు సాయం చేయాలని చూస్తే మీరు దొంగలవుతారు ● అబ్బయ్య చౌదరిని పరామర్శించిన వారిని దొంగలుగా చిత్రీకరణ ● గత దురాగతాలకు అబ్బయ్య చౌదరి సమాధానం చెప్పాలి ● పోలీసులను అవమాన పరిచిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి : ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆగ్రహం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరిని పరామర్శించడానికి మాజీ మంత్రి పేర్ని నాని, తెలంగాణావ్, లేళ్ల అప్పిరెడ్డి తదితరులు రావడం దొంగలను ప్రోత్సహించినట్లుందని టీడీపీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగానే ఆయన టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... అబ్బయ్య చౌదరికి తోడుగా తామున్నామని ఒక బూటకపు మెసేజ్ ఇచ్చి వెళ్లడంలో అర్థంలేదు. వైసీపీ హయాంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని పేట్రేపోయారు. ప్రజల ఆస్తుల్ని కాజేశారు. వారికి సహాయంగా రావాల్సిన డబ్బులు కాజేశారు. జగన్ నీరో చక్రవర్తిలా రాష్ట్రాన్ని పాలించారు. రాష్ట్ర ప్రజల బాగోగుల గురించి పట్టించుకోలేదు.గతంలో అబ్బయ్య చౌదరి చేసిన దురాగతాలు అనేకం. నేడు కూటమి ప్రభుత్వానికి వాటన్నింటిపై జవాబు చెప్పాల్సిన సమయం వచ్చింది. రాష్ట్రంలో ఎవరికీ లేని సమస్య దెందులూరులో అబ్బయ్య చౌదరికే ఎందుకు వస్తోంది? అబ్బయ్య చౌదరికి వైసీపీ కుటుంబం అండగా ఉందని చెబుతున్నారు. వైసీపీ కుటుంబమంతా మీ వెంటే ఉంటే బొత్సన్నా, గూండాలను ఎందుకు తెచ్చుకున్నారు? మీ తోటలోని కాయలు కోసుకోవడానికి మీకెందుకు భయం? మేమేం చేశామని మా లెక్కలు బయటపెట్టమన్నారు? గతంలో మేం ఏమీ చేయకపోయినా మా లెక్కలు తేల్చారు. ఏ పాపం తెలియనివారిని ఇబ్బంది పెట్టారు. చివరకు దేవాలయానికి వెళ్తున్నా గంజాయి కేసు పెట్టడానికి ప్రయత్నించారు. అనేకచోట్ల తిప్పి ఏం చేయాలో తోచక చివరకు నా ఇంటి వద్దనే దించేసి వెళ్లిన సంగతి మరిచిపోరా నాని? అబ్బయ్య చౌదరి చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లపై అసభ్యకరంగా నోరు పారేసుకుంటున్నారు. అబ్బయ్య చౌదరి సత్యహరిశ్చంద్రుడేమీ, ఏ మచ్చ లేనివాడిలా వ్యవహరిస్తున్నారు. అబ్బయ్య చౌదరి చేసిన తప్పుడు పని వల్ల తన భార్యపై కూడా కేసు మోపబడింది. జగన్ పై 33 కేసులున్నాయి. ఈ 33 లో 11 సీబీఐ పెట్టినవి, ఈడీ 7 కేసులు పెట్టింది. మిగతావి సాధారణ కేసులు. జగన్ దొంగే, దాచేస్తే కేసులు మాపబడ్డాయి. మా నాయకుడిపై పెట్టిన కేసులన్నీ తప్పుడు కేసులు. మమ్మల్ని ఎదుర్కోలేక వైసీపీ ప్రభుత్వ హయాంలో అణగదొక్కడానికి కేసులు పెట్టించారు. కోళ్లేరులో ఎవరి చేపల చెరువు ఎవరు అనుభవించారో సమాధానం చెప్పాలి? చేపల దొంగ అబ్బయ్య చౌదరి కాదా? మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, కన్నబాబుతోపాటు ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే వాసుబాబులకు వాస్తవాలు తెలుసు. ఏలూరులో అబ్బయ్య చౌదరి నియామకమైనప్పటి నుంచి జేపీకి, దూలం నాగేశ్వరరావులకు కూడా తెలుసు. అబ్బయ్య చౌదరి దౌర్జన్యాలు చేయలేదని, తాను తప్పుచేయలేదని ఎవరైనా గుండెలపై చేయి వేసుకొని చెప్పగలరా? అబ్బయ్య చౌదరి తండ్రి పెద్దల వద్ద క్షమాపణ కోరే పరిస్థితి ఎందుకొచ్చిందో చెప్పాలి. తాము తప్పు చేశాం, ఆ డబ్బులు కట్టేస్తాం మమ్మల్ని క్షమించి కాపాడండని అబ్బయ్య తండ్రి పెద్దవారి వద్ద కోరలేదా? అబ్బయ్య చౌదరిలాగా ఇబ్బందికి డబ్బులు తీసుకోవడం తమకు అలవాటులేదు. వైసీపీ సిద్ధాంతమే దోచిడి సిద్ధాంతం. మా గురించి మాట్లాడే నైతిక అర్హత అబ్బయ్య చౌదరికి లేదు. వైసీపీ హయాంలో సెక్షన్ 30, ప్రివెంటివ్ అరెస్ట్ కింద 151 ఉందని అనేకసార్లు మా పనులకు అడ్డంకులు సృష్టించారు. అబ్బయ్య చౌదరి జేబులు కొట్టే వ్యక్తి, చేపలు దొంగతనం చేసే వ్యక్తి అసెంబ్లీకి వచ్చినా చంపేవాడనుకుంటారు. ఆనవనరంగా తన ప్రాణానికి హాని ఉందని, ఐందోబస్తు కావాలని కోరడం వ్యంగ్యంగా ఉంది. ఒకరిని చంపితే వంద మంది పుడతారని నానీ సినిమా డైలాగులు చెబుతున్నారు.



# మహిళల కెరీర్ విరమణ

## ప్రపంచ సంక్షోభం కాబోతుందా ?

## విశ్వ మంతా ఆందోళనకర పరిస్థితులు

**ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఒక ఆందోళనకర పరిస్థితి కనిపిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాల నుండి అభివృద్ధి చెందుతున్న దేశాల వరకు, పెద్ద నగరాల నుండి చిన్న పట్టణాల వరకు, మహిళలు పెద్ద ఎత్తున ఉద్యోగాలను వదిలేస్తున్నారు. ఈ ధోరణి భారతదేశంలో కూడా గణనీయంగా పెరుగుతోంది. గత కొన్నేళ్లలో మహిళల చదువుకున్న శాతం పెరిగినా, పని చేసే మహిళల శాతం మాత్రం తగ్గిపోతోంది. కరోనా మహమ్మారి తరువాతి కాలంలో ఈ పరిస్థితి మరింత వేగంగా పెరిగింది. ఒకవైపు కుటుంబ బాధ్యతలు, మరొకవైపు పని ప్రదేశాల ఒత్తిడి, తోడు సమాజపు అంచనాలు బీ ఈ మూడు కలిసి మహిళలను ఉద్యోగ జీవితాన్ని వదిలిపెట్టే పరిస్థితికి నెడుతున్నాయి.**



భారతదేశంలో ముఖ్యంగా వివాహం తరువాత మహిళల ఉద్యోగం కొనసాగించడం కష్టమవుతుంది. పిల్లల సంరక్షణ, పెద్దల చూసుకోవడం, గృహపనులు వంటి బాధ్యతలు ఎక్కువగా మహిళలపై పడతాయి. చాలా కుటుంబాలు మహిళల ఉద్యోగాన్ని అదనపు ఆదాయంగా మాత్రమే చూడటం, వారి కెరీర్ను ప్రాధా న్యం ఇవ్వకపోవడం వల్ల మహిళలు తాము సంపాదించిన స్థానం నుంచి వెనక్కి వెళ్లాల్సి వస్తోంది. పైగా, చాలా చోట్ల పని ప్రదేశాలు మహిళల అవసరా లను దృష్టిలో పెట్టుకుని సౌకర్యాలు కల్పించకపోవడం, రాత్రిపూట షిఫ్టులు, సుదూర ప్రయాణం, అసురక్షిత వాతావరణం వంటి సమస్యలు వారిని మరింత వెనక్కి నెడుతున్నాయి.

ఇక, అంతర్జాతీయంగా చూస్తే కూడా పరిస్థితి అంతే. అమెరికా, యూరప్ దేశాల్లో కూడా కరోనా సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ పెరగడంతో మొదట కొంత ఊరట కలిగినప్పటికీ, ఆ తరువాత పని%-%జీవన సమతుల్యత కాపాడలేక మహిళలు ఉద్యోగాలను వదిలే పరిస్థితి ఏర్పడింది. జీతాల్లో లింగ అసమానత, ప్రమోషన్లలో వివక్ష, మానసిక ఒత్తిడి, బర్నౌట్ వంటి సమస్యలు ఎక్కువగా మహిళలపై ప్రభావం చూపుతున్నాయి. జీతాల్లో లింగ అసమానత కూడా ఒక ప్రధాన కారణం. ఒకే రకం పని చేసినా, చాలా చోట్ల మహిళలకు పురుషుల కంటే తక్కువ జీతం ఇస్తారు. పైగా, ప్రమోషన్లలో మహిళలను వెనకేసి వేసే పరిస్థితి, "గ్లాస్ సీలింగ్" అనే అడ్డంకి వలన వారు ముందుకు వెళ్లే అవకాశాలు కోల్పోతారు. ఈ అన్యాయం వారిలో నిరుత్సాహం పెంచి, ఉద్యోగాలను వదిలే పరిస్థితి తలెత్తిస్తుంది. ఇక మానసిక ఆరోగ్యం కూడా ఒక ముఖ్య అంశం. దీర్ఘకాలం అధిక ఒత్తిడిలో పని చేయడం, కుటుంబం మరియు పనిని సమతుల్యం చేయలేకపోవడం, సామాజిక అంచనాలు తీర్చాల్సిన ఒత్తిడి బీఇవన్నీ కలిపి "బర్నౌట్" కు దారితీస్తాయి. ఈ మానసిక అలసట మహిళల కెరీర్పై తీవ్ర ప్రభావం చూపుతుంది.

కరోనా మహమ్మారి ఈ సమస్యను మరింత పెంచింది. వర్క్ ఫ్రమ్ హోమ్ ప్రారంభంలో సహాయకరంగా అనిపించినప్పటికీ, తర్వాత అది పని గంటలను పెంచి, గృహపనులతో కలిపి రెండింతల భారాన్ని మోపింది. పిల్లలు ఆన్లైన్ క్లాసులు చేయడం, వృద్ధుల సంరక్షణ, ఇంటి పనులు బీఇవన్నీ కలిపి మహిళలు పని మరియు వ్యక్తిగత జీవితాన్ని సమతుల్యం చేయలేకపోయారు. మహిళలు పెద్ద ఎత్తున ఉద్యోగాలను వదిలేస్తే, దీని ప్రభావం మొదట కుటుంబ స్థాయిలోనే కనబడుతుంది. చాలా కుటుంబాల్లో మహిళల ఆదాయం గృహ ఆర్థిక పరిస్థితికి ఒక ముఖ్యమైన భాగం. ఆ ఆదాయం తగ్గిపోవడం వలన కుటుంబం నెలవారీ ఖర్చులను తగ్గించుకోవాల్సి వస్తుంది. పిల్లల చదువు, వైద్య సేవలు, ఇల్లు కొనుగోలు లేదా అద్దె చెల్లింపులు, రుణాలు తీర్చడం వంటి విషయాలు కష్టసాధ్యమవుతాయి. ముఖ్యంగా మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు ఈ ప్రభావాన్ని ఎక్కువగా అనుభవిస్తాయి.

తర్వాతి ప్రభావం ఆర్థిక వ్యవస్థపై ఉంటుంది. మహిళల పనితీరు దేశీయ ఉత్పత్తిలో (జిడిపి ) ఒక ముఖ్యమైన శాతం. వారు ఉద్యోగాలను వదిలిపెడితే, ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది. ప్రపంచ బ్యాంక్ నివేదికలు కూడా చెబుతున్నాయి, మహిళల శాతం పనిలో పెరిగితే దేశ ఆర్థిక వృద్ధి వేగంగా జరుగుతుంది. కానీ విరుద్ధంగా, వారు ఉద్యోగాలను వదిలేయడం వలన ఆర్థిక వృద్ధి మందగిస్తుంది. కంపెనీలకూ ఇది నష్టం. అనుభవం ఉన్న మహిళా ఉద్యోగులు వదిలిపెట్టడం వలన, ఆ జ్ఞానం, నైపుణ్యం కంపెనీ నుండి మాయమవుతుంది. కొత్త ఉద్యోగులను తీసుకుని, వారికి శిక్షణ ఇవ్వడం కంపెనీలకు అదనపు ఖర్చు. పైగా, జట్టులో వైవిధ్యం తగ్గిపోవడం వలన ఆవిష్కరణలు, సృజనాత్మకత తగ్గుతుంది.

సమాజపరంగా కూడా దీని ప్రతికూల ప్రభావం ఉంటుంది. మహిళలు ఉద్యోగాలలో ఎక్కువగా పాల్గొనడం వలన సమాజంలో లింగ సమానత్వం పెరుగుతుంది. వారు ఆర్థికంగా స్వతంత్రంగా ఉంటే, తమ జీవిత నిర్ణయాలను స్వయంగా తీసుకునే ధైర్యం వస్తుంది. కానీ ఉద్యోగాలను వదిలిపెట్టడం వలన వారు తిరిగి ఆర్థిక ఆధీనతలోకి వెళ్ళిపోతారు. దీని వల్ల మహిళల హక్కులు, స్వేచ్ఛలు పరిమితం కావచ్చు.

భవిష్యత్ తరాలపైనా దీని ప్రభావం ఉంటుంది. పిల్లలు తమ తల్లిని ఒక వృత్తి నిపుణురాలిగా చూసి ప్రేరణ పొందుతారు. కానీ వారు తల్లిని కేవలం ఇంటి



పనులకే పరిమితమై చూసినప్పుడు, వారి లింగ పాత్రలపై అభిప్రాయాలు కూడా పాతతరం విధానంలోనే ఉండిపోతాయి. ఇది సమాజంలో లింగ సమాన త్వానికి అడ్డంకిగా మారుతుంది. భారతదేశంలో మహిళలు ఉద్యోగాలను వదిలిపెట్టడం అనేది కొత్త విషయం కాదు, కానీ ఇటీవలి సంవత్సరా లలో ఇది మరింత వేగంగా పెరుగుతోంది. ప్రధాన కారణం మన దేశంలోని సామాజిక నిర్మాణం మరియు సాంప్రదాయ భావనలు. చాలా కుటుంబాల్లో, ప్రత్యేకంగా మధ్యతరగతి మరియు గ్రామీణ ప్రాంతాల్లో, మహిళల ప్రధాన బాధ్యతగా ఇప్పటికీ గృహపనులు, పిల్లల పెంపకం, వృద్ధుల సంరక్షణను భావిస్తారు. వారు ఉద్యోగంలో ఉన్నప్పటికీ, ఈ బాధ్యతలు తగ్గవు. ఫలితంగా, మహిళలు ఒక దశలో కుటుంబం కోసం కెరీర్ను వదులుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.

భారతదేశంలోని కార్మిక చట్టాలు, మాతృత్వ సెలవులు, సురక్షిత రవాణా, ఫ్లెక్సిబుల్ పని సమయాలు వంటి అంశాలు కాగితంపై ఉన్నప్పటికీ, వాస్తవంలో అమలులో లోపాలు ఉంటాయి. ఉదాహరణకు, మాతృత్వ సెలవు ముగిసిన తర్వాత తిరిగి ఉద్యోగంలో చేరే మహిళలకు, మునుపటి స్థాయిలో కొనసాగించడానికి అవకాశాలు చాలా తక్కువ. అనేక సంస్థల్లో వారికి తక్కువ ప్రాధాన్యం ఇవ్వడం లేదా ప్రమోషన్లలో వెనకేసి వేయడం జరుగుతుం ది. అలాగే, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య ఈ సమస్యలో వ్యత్యాసం ఉంది. మెట్రో నగరాల్లో పనిచేసే మహిళలకు కొన్ని సౌకర్యాలు ఉన్నా, జీవన వ్యయం చాలా ఎక్కువగా ఉంటుంది. చిన్న పట్టణాలు మరియు గ్రామాల్లో అయితే ఉద్యోగావకాశాలు పరిమితంగా ఉంటాయి. అందువల్ల, వివాహం తర్వాత లేదా పిల్లల తర్వాత మహిళలు తిరిగి ఉద్యోగంలో చేరడం కష్టతమవు తుంది. భారతీయ సంస్కృతిలో, మహిళ ఉద్యోగం చేసేది "అవసరమైతే" మాత్రమే అనే పాత భావన ఇంకా ఉంది. భర్త సంపాదన సరిపోతే, మహిళలు ఉద్యోగాన్ని మానేయాలని కుటుంబం ఒత్తిడి చేయడం ఇప్పటికీ జరుగుతుంది. ఈ ఆలోచన వలన, ఆర్థిక స్వాతంత్ర్యం కంటే కుటుంబ అభిరుచులకు ప్రాధాన్యం ఇవ్వాల్సి వస్తుంది. మహిళలపై జరుగుతున్న వేధింపులు కూడా ఒక పెద్ద కారణం. రవాణాలో, కార్యాలయాల్లో, లేదా రాత్రిపూట షిఫ్టులో భద్రత సమస్యలు ఎక్కువగా ఉన్నందున, కుటుంబాలు మహిళలు ఉద్యోగం చేయడంపై ఆందోళన చెందుతాయి. ఈ భద్రతా లోపం వారిని ఉద్యోగాన్ని వదిలిపెట్టే దిశగా నెడుతుంది. ఇంకా, భారతదేశంలో "కేర్ ఎకానమీ" అంటే పిల్లల సంరక్షణ, వృద్ధుల సంరక్షణ వంటి రంగాలు ఎక్కువగా కుటుంబం ఆధారంగా నడుస్తాయి. పాశ్చాత్య దేశాల్లో ఉన్నట్లుగా ప్రభుత్వ లేదా ప్రైవేట్ క్రెచ్లు, డే కేర్ సెంటర్లు విస్తృతంగా లేవు. దీని వలన మహిళలు ఈ బాధ్యతలను స్వయంగా తీసుకోవాల్సి వస్తుంది.

### ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో

మహిళలు ఉద్యోగాలను వదిలిపెట్టడం అనే పరిణామం భారతదేశానికే పరిమితం కాదు, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఇది ఒక పెరుగుతున్న ధోరణిగా మారింది. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత, మహిళల ఉద్యోగ విరమణ రేటు గణనీయంగా పెరిగింది. అమెరికా, యూరప్, ఆసియా, ఆస్ట్రేలియా అన్ని ప్రాంతాల్లో కూడా ఈ సమస్య తీవ్రంగా కనిపిస్తోంది. అమెరికాలో, "గ్రేట్ రెసిగ్నేషన్" అనే పదం 2021%-%2022లో విస్తృతంగా వినిపించింది. ఇది లక్షలాది మంది ఉద్యోగులు స్వచ్ఛందంగా ఉద్యోగాలను వదిలేయడాన్ని సూచిస్తుంది. ఈ ధోరణిలో మహిళల శాతం చాలా ఎక్కువ. కారణాలు ప్రధానంగా పిల్లల సంరక్షణ బాధ్యతలు, రిమోట్ వర్క్ అవకాశాలు తగ్గడం, ఉద్యోగ ఒత్తిడి పెరగడం. అక్కడి మహిళలు ఉద్యోగం వదిలిన తర్వాత చిన్న బిజినెస్లు మొదలుపెట్టడం లేదా ఇంటి నుండి ఫ్రీలాన్సింగ్ పనులు చేయడం మొదలుపెట్టారు. యూరప్లో పరిస్థితి కొంచెం భిన్నంగా ఉన్నా, కారణాలు దాదాపు ఒక్కటే. ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ వంటి దేశాల్లో ప్రభుత్వాలు పిల్లల సంరక్షణ కేంద్రాలను అందించినా, కొవిడ్ సమయంలో అవి కూడా మూసుకుపోవడంతో మహిళలపై ఒత్తిడి పెరిగింది. పైగా, హెల్త్కేర్, ఎడ్యుకేషన్, రిటైల్ వంటి రంగాల్లో పనిచేసే మహిళలు ఎక్కువగా మహమ్మారి ముందు వరుసలో ఉండటంతో, శారీరకంగా, మానసికంగా అలసిపోయారు. ఫలితంగా చాలామంది శాశ్వతం గా ఉద్యోగాలను వదిలేశారు. జపాన్, దక్షిణ కొరియా వంటి ఆసియా దేశాల్లో మహిళల ఉద్యోగ విరమణకు కారణాలు మన దేశానికి దగ్గరగా ఉంటాయి. సాంప్రదాయ కుటుంబ భావనలు, లింగ అసమానత్వం, ఉద్యోగం-కుటుంబ బాధ్యతల మధ్య సమతుల్యత సాధించడం కష్టతరం కావడం. జపాన్లో "ఎం-కర్వ్" అనే పద్ధతి గమనించబడింది ,అంటే మహిళలు విద్య పూర్తయ్యాక ఉద్యోగంలో చేరి, వివాహం లేదా ప్రసవం తర్వాత ఉద్యోగాన్ని వదిలి, పిల్లలు పెద్దవారైన తర్వాత మళ్లీ ఉద్యోగంలో చేరడం.

ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో కూడా రిమోట్ వర్క్ సౌకర్యాలు తగ్గడం, జీవన వ్యయం పెరగడం, మరియు మానసిక ఆరోగ్య సమస్యలు పెరగడం వల్ల మహిళలు ఉద్యోగాలను వదిలేస్తున్నారు. అక్కడ ఒక గమనించదగిన విషయం ఏమిటంటే చాలామంది మహిళలు ఫుల్ టైమ్ ఉద్యోగాల కంటే పార్ట్ టైమ్ లేదా స్వతంత్ర వృత్తులను ఎంచుకుంటున్నారు, తద్వారా కుటుంబానికి సమయం కేటాయించగలుగుతున్నారు. ఈ ప్రపంచ ధోరణి చూపిస్తున్నది ఏమిటంటే, మహిళల ఉద్యోగ విరమణ అనేది కేవలం ఆర్థిక సమస్య కాదని, ఇది సామాజిక, మానసిక, కుటుంబ, సాంస్కృతిక అంశాల సమ్మిళిత



ఫలితం అని. దేశం ఏదైనా, సంస్కృతి ఏదైనా, మహిళలపై ఉద్యోగం మరియు కుటుంబ బాధ్యతల మధ్య సమతుల్యత సాధించాల్సిన ఒత్తిడి ఒకేలా ఉంటుంది.

భవిష్యత్తులో, ఈ సమస్యను ఎదుర్కొనడానికి టెక్నాలజీ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ఆన్లైన్ వర్క్ ప్లాట్ఫార్ములు, డిజిటల్ స్కిల్స్ ట్రైనింగ్, వర్క్ ఫ్రం హోమ్ సౌకర్యాలు పెరగడం వల్ల, మహిళలు భౌగోళిక పరిమితులు లేకుండా ఉద్యోగం చేయగలుగుతారు.

ఈ సమస్యను పరిష్కరించడం కేవలం మహిళల ప్రయోజనాలకే కాకుండా, దేశ ఆర్థికాభివృద్ధికి కూడా కీలకం. ఎందుకంటే, పెద్ద సంఖ్యలో ప్రతిభావంతులైన మహిళలు ఉద్యోగంలో కొనసాగితే, ఉత్పాదకత పెరుగుతుంది, కొత్త ఆవిష్కరణలు వస్తాయి, దేశ జిడిపిలో గణనీయమైన వృద్ధి సాధ్యమవుతుంది. మన సమాజంలో, మహిళలు ఉద్యోగం చేయడం ఒక ఎంపిక కాదు, వారి హక్కు అని అంగీకరించాల్సిన సమయం వచ్చింది. ప్రతి మహిళకు, తన అభిరుచులకు అనుగుణంగా కెరీర్ను కొనసాగించే స్వేచ్ఛ ఉండాలి. అది సాధ్యమైతే, కేవలం మహిళల జీవితాలు మాత్రమే కాదు, దేశం మొత్తం అభివృద్ధి పథంలో మరింత వేగంగా పరిగెడుతుంది.

**- - తేజస్విని, హైదరాబాద్**



### ప్రధాన కారణాలలో

మహిళలు ఉద్యోగాలు వదిలిపెట్టడానికి ప్రధాన కారణాల్లో ఒకటి కుటుంబ బాధ్యతల అసమాన విభజన. చాలా సమాజాల్లో, ముఖ్యంగా భారతదేశంలో, గృహపనులు మరియు పిల్లల సంరక్షణను ఇప్పటికీ మహిళలే ప్రధాన బాధ్యతగా తీసుకోవాలని భావిస్తారు. భర్త కూడా ఉద్యోగి అయినప్పటికీ, ఇంటి పనులు, పిల్లల పాఠశాలలు, వృద్ధుల సంరక్షణ వంటి బాధ్యతలు ఎక్కువగా భార్య భుజాలపైనే పడతాయి. ఈ పరిస్థితి వలన మహిళలు కెరీర్ను కొనసాగించడంలో అలసట, ఒత్తిడి అనుభవించి, చివరికి ఉద్యోగం మానేస్తారు. మరొక ముఖ్య కారణం పని ప్రదేశాల్లో సరైన సౌకర్యాల లోపం. మాతృత్వ సెలవులు ఉన్నప్పటికీ, పిల్లల పెంపకానికి కావలసిన ఫ్లెక్సిబుల్ టైమింగ్, క్రెచ్ సదుపాయాలు, సురక్షిత రవాణా వంటి మౌలిక సదుపాయాలు చాలా చోట్ల లేవు. ఈ పరిస్థితి ప్రత్యేకంగా టెక్నాలజీ, తయారీ పరిశ్రమలలో ఎక్కువగా కనిపిస్తుంది. మహిళలు పని ప్రదేశం నుండి దూరంగా నివసించడం వల్ల ప్రయాణ సమయం, రాత్రిపూట షిఫ్టులు, అసురక్షిత పరిస్థితులు కూడా వారిని వెనక్కి నెడతాయి.



### భారతదేశంలో కూడా



మహిళలు ప్రపంచవ్యాప్తంగా, అలాగే భారతదేశంలో కూడా, ఉద్యోగాలను వదిలిపెట్టే పరిస్థితి నుంచి బయటపడేందుకు సమగ్ర పరిష్కారాలు అవసరం. ఇవి కేవలం ఉద్యోగ స్థాయిలోనే కాకుండా, కుటుంబం, సమాజం, ప్రభుత్వం, కార్పొరేట్ రంగం బీఅందరి సహకారంతో రావాలి. మొదటిగా, సౌకర్యవంతమైన పని విధానాలు అనేవి చాలా ముఖ్యం. కోవిడ్ కాలంలో రిమోట్ వర్క్ సాధ్యమై, అనేక మహిళలు ఉద్యోగాన్ని కొనసాగించగలిగారు. కానీ ఆ తర్వాత చాలా సంస్థలు మళ్లీ ఆఫీస్-కేంద్రిత విధానాలకు మళ్లడం వల్ల, మహిళలకు సమయ పరిమితులు, రవాణా సమస్యలు, కుటుంబ బాధ్యతలతో సమన్వయం కష్టమైంది. కాబట్టి, హైబ్రిడ్ మోడల్, పార్ట్ టైమ్, ఫ్లెక్సిబుల్ అవర్స్ వంటి పద్ధతులను సంస్థలు శాశ్వతంగా అమలు చేయాలి. రెండవది, పిల్లల సంరక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉండటం అత్యవసరం. ప్రభుత్వ మరియు ప్రైవేట్ స్థాయిలో, సురక్షితమైన మరియు చవకైన డే కేర్ సెంటర్లు, క్రెచ్లు ఏర్పాటు చేయాలి. ఇలా చేస్తే, చిన్న పిల్లలున్న మహిళలు కూడా కెరీర్ను కొనసాగించగలుగుతారు.

మూడవది, కార్యాలయాల్లో లింగ సమానత్వం వాతావరణం కల్పించాలి. మహిళల పదోన్నతులు, జీతాల సమానత్వం, నాయకత్వ స్థానాల్లో భాగస్వామ్యం పెరగడం వంటి చర్యలు తీసుకోవాలి. చాలా సార్లు మహిళలు మాతృత్వ సెలవుల తర్వాత తిరిగి చేరినప్పుడు, వారి స్థానంలో అభివృద్ధి అవకాశాలు తగ్గిపోతాయి. ఇది మార్చడం అవసరం. నాలుగవది, భద్రతా చర్యలు బలపరచడం. ముఖ్యంగా రాత్రి పూట షిఫ్టు, దూర ప్రాంతాల్లో పనిచేసే మహిళలకు సురక్షిత రవాణా, అత్యవసర సహాయ వ్యవస్థలు, వర్క్ ప్లేస్ లో వేధింపులు పై కఠిన చర్యలు తప్పనిసరి. భద్రత పెరిగితే, కుటుంబాలు మహిళలు ఉద్యోగం చేయడానికి వెనుకాడవు.

ఐదవది, సామాజిక దృక్పథం మార్పు. మహిళలు ఉద్యోగం చేయడం "అవసరం" కాబట్టి కాదు, వారి వ్యక్తిగత అభివృద్ధి, ఆర్థిక స్వాతంత్ర్యం కోసం అనేది గుర్తించాలి. ఈ ఆలోచన పాఠశాల స్థాయి నుంచే పిల్లలలో నాటాలి. ఆరవది, ఆర్థిక ప్రోత్సాహాలు. ప్రభుత్వాలు మరియు సంస్థలు, ఉద్యోగాన్ని కొనసాగించే మహిళలకు పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా వారిని ప్రోత్సహించవచ్చు. ఇది, ముఖ్యంగా చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు ఉపయోగపడుతుంది.

# ప్రో కబడ్డీలో మారిన రూల్స్

## 8జట్లకు ఫైనల్ చేరే ఛాన్స్ -ఇకపై టై మ్యాచ్ లు ఉండవు

## గోల్డెన్ రైడ్, క్వాలిఫైయర్స్ కు ఎనిమిది జట్లు - ఈసారి కొత్తగా ప్రో కబడ్డీ టోర్నీ




2025 ప్రో కబడ్డీ టోర్నమెంట్కు రంగం సిద్ధం అవుతోంది. ఇప్పటివరకు 11 సీజన్లపాటు అలరించిన కబడ్డీ ఆట, 12వ ఎడిషన్తో మళ్లీ ప్రేక్షకులకు వినోదం అందించేందుకు రెడీ అయ్యింది. ఆగస్టు 29న ప్రో కబడ్డీ ప్రారంభం కానుంది. అయితే ఈసారి టోర్నీలో కొత్తగా మార్పులు రానున్నాయి. గత సీజన్లను భిన్నంగా ఈసారి టోర్నమెంట్ ఉండనుంది. తాజాగా ఈ నిబంధనలను ప్రో కబడ్డి వెల్లడించింది. మరి ఆ మార్పులు ఏంటి? చూద్దాం!

**టై మ్యాచ్లు ఉండవ్**

ఇకపై ప్రో కబడ్డీలో 'మ్యాచ్ టై అయ్యింది' అనే మాట వినిపించదు. ఇప్పటివరకు నిర్ణయించిన టైమ్లో ఇరుజట్ల స్కోర్లు సమం అయితే మ్యాచ్ను టై గా ముగించి పాయింట్లు షేర్ చేసేవారు. ఇకపై అలా కాదు. కచ్చితంగా మ్యాచ్ ఫలితాన్ని రాబట్టేందుకు నిర్వాకులు 'టై' ను ఎత్తేశారు. థ్రిల్లింగ్ మ్యాచ్లో రెండు జట్ల స్కోర్లు సమం అయితే, ఫలితం కోసం గోల్డెన్ రైడ్ నిర్వహిస్తారు. గోల్డెన్ రైడ్లో ఎక్కువ పాయింట్లు సాధించిన జట్టు విజేతగా నిలుస్తుంది. అలా నెగ్గిన జట్టుకు రెండు పాయింట్లు ఇస్తారు.

**ఏంటీ గోల్డెన్ రైడ్?**

నిర్ణీత సమయం ముగిసేసరికి ఇరుజట్ల స్కోర్లు సమం అయితే, గోల్డెన్ రైడ్ నిబంధన అమల్లోకి వస్తుంది. ఇందులో ఫలితం రాబట్టేందుకు ఇరుజట్లకు 5 రైడ్ అవకాశాలను ఇస్తారు. ఈ ఐదు రైడ్లలో ఎక్కువ పాయింట్లు సాధించిన జట్టు విజేతగా నిలుస్తుంది. ఒకవేళ ఐదు రైడ్లు ముగిసి, మళ్లీ స్కోర్లు సమమైతే ఇంకోసారి గోల్డెన్ రైడ్ నిబంధనను అమలు చేస్తారు. అలా ఫలితం వచ్చేదాక గోల్డెన్ రైడ్ ఉంటుంది. అయితే ఈ నిబంధన గతంలోనూ ఉంది. కానీ అప్పుడు ప్లేఆఫ్స్లోనే అమలు చేశారు. ఇప్పట్నుంచి లీగ్ దశలోనూ ఉంటుంది.

**8 జట్లకు ఫైనల్ చేరేందుకు ఛాన్స్!**

ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొంటాయి. 12 జట్లు లీగ్ దశ మ్యాచ్లు ఆడతాయి. లీగ్ దశ ముగిశాక పాయింట్ల పట్టికలో టాప్-8లో జట్లకు ఫైనల్ అవకాశాలు ఉంటాయి. ఫైనల్లో స్థానం కోసం ఈ ఎనిమిది జట్ల మధ్య మ్యాచ్లు ఉంటాయి.

లీగ్ దశలో టాప్-2లో ఉన్న జట్లు క్వాలిఫయర్- 1 మ్యాచ్ ఆడతాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్కు దూసుకెళుంది. ఓడిన టీమ్కు క్వాలిఫయర్- 2లో ఆడే ఛాన్స్ ఉంటుంది

3, 4 ప్లేస్లో నిలిచిన జట్లు మినీ క్వాలిఫయర్లో పోటీపడతాయి. ఇందులో నెగ్గిన టీమ్ ఎలిమినేటర్- 3కు అర్హత సాధించగా, ఓడిన టీమ్ ఎలిమినేటర్- 2కు వెళ్తుంది

ఇక 5, 8 స్థానాల్లో సాధించిన జట్ల మధ్య, 6, 7 ప్లేస్లోని జట్ల మధ్య ప్లే- ఇన్ మ్యాచ్లు ఆడిస్తారు. ఈ రెండు మ్యాచ్లో విజేతలు ఎలిమినేటర్- 1కు అర్హత సాధిస్తాయి. ఈ ఎనిమినేటర్- 1లో నెగ్గిన టీమ్, ఎలిమినేటర్- 2కు వెళ్తుంది

ఎలిమినేటర్- 2లో విజయం సాధించిన జట్టు, ఎలిమినేటర్- 3కు వస్తుంది. ఎలిమినేటర్- 3లో నెగ్గిన టీమ్, క్వాలిఫయర్- 2కు అర్హత పొందుతుంది. అలా క్వాలిఫయర్- 2లో గెలుపొందిన జట్టు ఫైనల్ చేరుతుంది

**12 జట్లు**

తెలుగు టైటాన్స్, యు ముంబ, గుజరాత్ జెయింట్స్, హరియాణ స్టీలర్స్, దబంగ్ దిల్లీ, యూపీ యోధాస్, పట్నా పైరేట్స్, జైపుర్ పింక్ పాంథర్స్, పుణెరి పల్టాన్, బెంగళూరు బుల్స్, బెంగాల్ వారియర్జ్, తమిళ్ తలైవాస్

**మ్యాచ్లు వేదికలు ఇవే**

ఆగస్టు 29న విశాఖపట్టణం వేదికగా ప్రో కబడ్డీ మ్యాచ్ ఆరంభమవుతుంది. సెప్టెంబరు 11 వరకు అక్కడే తొలి అంచె పోటీలు జరుగుతాయి. ఆ తర్వాత జైపుర్, చెన్నై, దిల్లీ నగరాలు వేదిక కానున్నాయి. అక్టోబరు 23న ఫైనల్తో ఈ సీజన్ ముగుస్తుంది. లీగ్ దశలో మొత్తం 108 మ్యాచ్లు జరుగుతాయి. ప్రతి జట్టు 18 మ్యాచ్లు ఆడుతుంది.

## శ్రేయస్ అయ్యర్ ను ఎందుకు పక్కన పెట్టారు ?



ఆసియా కప్-2025 కు శ్రేయస్ అయ్యర్ ను ఎంపిక చేయకపోవడం పట్ల క్రికెట్ వర్గాల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. తాజా ఐపీఎల్లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్గా శ్రేయస్ అయ్యర్ అద్భుతంగా రాణించాడు. శ్రేయస్ 2025 ఐపీఎల్లో 17 మ్యాచ్లో 175 స్ట్రైక్ రేట్తో 50.33 సగటుతో 604 పరుగులు చేశాడు. అంత అద్భుతంగా రాణించినా తాజా ఆసియా కప్ జట్టులో మాత్రం స్థానం దక్కించుకోలేకపోయాడు. అంతేకాదు.. ఆసియా కప్ కోసం సెలక్టర్లు ప్రకటించిన మరో ఐదుగురు రిజర్వ్ ఆటగాళ్ల జాబితాలో కూడా అయ్యర్కు చోటు దక్కలేదు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్టర్ల నిర్ణయంపై భారత మాజీ ఆటగాడు సంజయ్ మంజ్రేకర్ విమర్శలు గుప్పించాడు. 'తాజాగా ఆసియా కప్ కోసం సెలక్టర్లు చేసిన పని లాజిక్కు అందడం లేదు. టెస్ట్ మ్యాచ్లో ప్రదర్శనను బట్టి టీ-20లకు ఓ ఆటగాడిని ఎలా ఎంపిక చేస్తారో అర్థం కావడం లేదు. టెస్ట్ మ్యాచ్లో అతడి ప్రదర్శనకు టీ-20ల్లో లభించిన బహుమతిగా దీనిని అర్థం చేసుకోవాలా. దీని వెనుకున్న లాజిక్ నాకు అందడం లేదు. చాలా సంవత్సరాలుగా భారత సెలక్టర్లు ఈ విధానాన్నే అవలంభిస్తున్నారు' అని సంజయ్ విమర్శించాడు. 'దేశీయ క్రికెట్కు అంతగా ప్రాధాన్యం ఇవ్వడం లేదనే కారణంతోనే అయ్యర్ను తప్పించారు. అందులో న్యాయం ఉంది. అయితే ఆ తర్వాత అయ్యర్ మెరుగయ్యాడు. ఇంగ్లండ్లో జరిగిన వన్డే సిరీస్లో అయ్యర్ బ్యాటింగ్ చేసిన తీరు అద్భుతంగా ఉంది. అతడి ఫుట్వర్క్ మెరుగుపడింది. ఆ తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీలోనూ, ఐపీఎల్లోనూ ఆ ఫామ్ను కొనసాగించాడు. కొన్ని నెలలుగా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిన ఆటగాడిని ఎంపిక చేయకుండా మీరు ఇచ్చే సందేశం ఏమిటి' అని అయ్యర్ ప్రశ్నించాడు.

### ఆసియా కప్ ముంగిట

# గిల్‌కు వైరల్ ఫీవర్




2025 ఆసియా కప్ ముంగిట టీమ్ఇండియా అభిమానులకు ఆందోళన కలిగించే వార్త. ఇటీవల ఇంగ్లాండ్తో టెస్టు సిరీస్లో దుమ్ములేపిన యంగ్ బ్యాటర్ శుభ్మన్ గిల్ అనారోగ్యం బారిన పడినట్లు తెలుస్తోంది. దీంతో గిల్ ఐదు రోజుల్లో ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీకి దూరం కానున్నాడని వార్తలు వస్తున్నాయి. దీంతో అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

**దులీప్ ట్రోఫీకి దూరం**

తాజాగా గిల్ వైరల్ ఫీవర్ బారిన పడ్డాడట. ప్రస్తుతం అతడు ఛండీగఢ్లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అతడి బ్లడ్ శాంపిల్స్ టెస్ట్ కోసం పంపారట. రిపోర్ట్ కూడా ఇప్పటికే బీసీసీఐ వద్దకు చేరినట్లు సమాచారం. దీంతో అతడికి దులీప్ ట్రోఫీ నుంచి మినహాయింపు ఇచ్చినట్లు క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఈ టోర్నీలో గిల్ నార్త్ జోన్ జట్టుకు కెప్టెన్గా వ్యవహరించాల్సి ఉంది. అయితే గిల్ గైర్హాజరీ వల్ల ఇప్పుడు జట్టును వైస్ కెప్టెన్గా ఉన్న అంకిత్ కుమార్ సారథిగా వ్యవహరించే ఛాన్స్ ఉంది. అలాగే గిల్ స్థానంలో శుభమ్ రోహిల్లా జట్టులో ఆడనున్నాడు.

**ఆసియా కప్కు డౌటేనా?**

మరోవైపు, ఆసియా కప్ కోసం బీసీసీఐ ఇప్పటికే టీమ్ఇండియా జట్టును ప్రకటించింది. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 09న టోర్నీ ప్రారంభం కానుంది. ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్గాగా, గిల్ను సెలక్షన్ టీమ్ వైస్ కెప్టెన్గా నియమించింది. ఈ టోర్నీ కోసం టీమ్ఇండియా వచ్చే నెల తొలి వారంలోనే దుబాయ్కు వెళ్లనుంది. అక్కడ 5న తేదీన తొలి ట్రైనింగ్ సెషన్ జరగనుంది.అప్పటిలోగా గిల్ పూర్తిగా కోలుకుంటే ఎలాంటి సమస్య లేకుండా ట్రైనింగ్లో పాల్గొంటాడు. అయితే ప్రస్తుతం దులీప్ ట్రోఫీ ఆడడం లేదు. ఆసియా కప్కు ఇంకో రెండు వారాల సమయం ఉంది. గిల్ ప్రస్తుతం వైరల్ ఫీవర్ కాబట్టి, ఈ గ్యాప్లో కోలుకునే ఛాన్స్ ఉంది. అందుకే ఆసియా కప్కు గిల్? దూరం అయ్యే అవకాశాలు చాలా తక్కువ. ఏం జరుగుతుందో చూడాలి మరి!

**ఆ ఇద్దరు కూడా!**

గిల్తోపాటు మరో ఇద్దరు స్టార్ ప్లేయర్లు కూడా దులీప్ ట్రోఫీ నుంచి తప్పుకునే ఛాన్స్ ఉంది. పేస్ బౌలర్లు అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా ఈ ఇద్దరు కూడా ఆసియా కప్ టోర్నమెంట్కు ఎంపికయ్యారు. దీంతో ఈ ఇద్దరు దులీప్ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్లకు మాత్రమే అందుబాటులో ఉంటారు. ఆ తర్వాత ఆసియా కప్ కోసం దుబాయ్ వెళ్లిపోతారు.

**ఆసియా కప్కు భారత జట్టు**

సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి , కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రానా, రింకూ సింగ్

**ఆసియా కప్లో టీమ్ఇండియా లీగ్ మ్యాచ్లు**

భారత్ x యూఏఈ- సెప్టెంబర్ 10
భారత్ x పాకిస్థాన్- సెప్టెంబర్ 14
భారత్ x ఒమన్- సెప్టెంబర్ 19

## అప్పుడు సచిన్ సలహాను వినలేదు..

### ఇప్పటికీ చింతిస్తా: రాహుల్ ద్రవిడ్



రాహుల్ ద్రవిడ్ - సచిన్ తెందూల్కర్ కలిసి టెస్టుల్లో భారీ భాగస్వామ్యాలు నిర్మించిన సందర్భాలెన్నో. సచిన్ను ప్రత్యర్థి బౌలర్లు దెబ్బగొట్టి పెవిలియన్కు చేరుస్తారేమో కానీ.. ద్రవిడ్ ముందు మాత్రం వారి పప్పులు ఉడకవు. తనంతటతానే క్రీజైతే తప్పితే రాహుల్ను అడ్డుకోవడం ఎంతటి బౌలర్కైనా కష్టసాధ్యమే. ద్రవిడ్కు బౌలింగ్ చేసే వారే నీరసపడిపోవాల్సిందే. అందుకే అతడిని 'ది వాల్' అంటూ క్రికెట్ ప్రేమికులు పిలుస్తారు. అయితే, తన కెరీర్లో చేసిన పొరపాటును ఎప్పటికీ మరిచిపోలేనని.. సచిన్ ఇచ్చిన సలహాను కూడా పట్టించుకోలేదని గుర్తు చేసుకున్నాడు. అదీనూ 2011 ఇంగ్లాండ్ పర్యటన సందర్భంగా కావడం గమనార్హం. రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానల్లో ద్రవిడ్ తన అనుభవాలను పంచుకున్నాడు.

"నా కెరీర్లో డీఆర్ఎస్ను ఒకసారి సరిగా వాడుకోలేదని ఇప్పటికీ చింతిస్తా. అదీ 2011లో మేం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాం. ఎడ్జ్బాస్టన్ టెస్టులో జేమ్స్ అండర్సన్ బంతిని ఆడా. అప్పుడు ఏదో శబ్దం వచ్చినట్లు అనిపించింది. కానీ, అది బ్యాట్ను తాకలేదని భావించా. కొన్నిసార్లు బ్యాటర్కు అలా అనిపించడం సహజమే. బంతి నుంచి చాలా శబ్దం వస్తోంది. అందుకే, నాకు అనిపించలేదు. సైమన్ టౌఫెల్ ఔట్గా ఇచ్చాడు. వెంటనే సచిన్ వద్దకు వెళ్లా. సైమన్ మంచి అంపైర్. అతడు పొరపాటుగా ఇవ్వడని భావించా. సచిన్ మాత్రం ఏదో శబ్దం వచ్చిందని చెప్పాడు. ఆ బంతిని కొట్టావు అని అన్నాడు. కానీ, నాకు మాత్రం అలా అనిపించలేదు. డీఆర్ఎస్ తీసుకోకుండా డగౌట్కు వెళ్లిపోయా. కానీ, సమీక్షలో బంతి వికెట్లకు దూరంగా వెళ్లింది. ఆ శబ్దం మాత్రం నా షూలేస్కు బ్యాట్ తాకడంతో వచ్చింది" అని ద్రవిడ్ వెల్లడించాడు.

ఎంఎస్ ధోనీ నాయకత్వంలో భారత్ అక్కడికి వెళ్లింది. ఈ సిరీస్లో ద్రవిడ్ మూడు సెంచరీలు బాదాడు. మొత్తం 461 పరుగులు చేశాడు. ఆ సిరీస్ను టీమ్ఇండియా చేజార్చుకున్నా.. ద్రవిడ్ ఆటతీరు మాత్రం ఆకట్టుకుంది.

### ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ లో

## కెఎల్ హెచ్ బాచుపల్లి విద్యార్థికి స్వర్ణ, రజత పతకాలు



కెఎల్ హెచ్ బాచుపల్లి బి.టెక్. విద్యార్థి అయిన పడిగ తేజేష్ ఇటీవల దక్షిణ కొరియాలోని జెచియాన్లో జరిగిన 20వ ఆసియా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్లో అతను భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టాడు. అసాధారణమైన ప్రతిభ మరియు పట్టుదలను ప్రదర్శిస్తూ, తేజస్ షో గ్రూప్ ఈవెంట్లో ఒక స్వర్ణ పతకాన్ని మరియు పెయిర్ స్కేటింగ్ క్వార్టెట్ స్కేటింగ్లో రెండు రజత పతకాలను సాధించాడు. అతని ప్రదర్శన అతని నిబద్ధత, కృషి, మరియు అతని శిక్షకులు, సహచరులు, కుటుంబం, మరియు సంస్థ నుండి పొందిన బలమైన మద్దతును ప్రతిబింబిస్తుంది.

ఈ విజయంపై కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్, ఇంజనీర్ కోనేరు లక్ష్మణ్ హవీష్ మాట్లాడుతూ, "మా విద్యార్థులు సాధించిన ప్రతి మైలురాయి, విద్య అనేది అన్ని రకాల ప్రతిభను పెంపొందించడమే అనే మా నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుంది. వారి విజయం కేవలం వ్యక్తిగతం కాదు, అది తోటి విద్యార్థులకు స్ఫూర్తినిస్తుంది మరియు శ్రేష్ఠత కోసం మా సామూహిక కృషిని బలోపేతం చేస్తుంది" అని అన్నారు. కెఎల్ హెచ్ బాచుపల్లి క్యాంపస్ విద్యార్థులు క్రీడా రంగంలో రాణించడం కొనసాగిస్తున్నారు. ఇటీవల, సెప్టెంబర్ 6-7, 2025 తేదీలలో జరగనున్న కేరళ ప్రీమియర్ చెస్ లీగ్లో సీఎస్ఈ విద్యార్థిని, కీర్తి గంటా వార్తలలో నిలిచింది. టోర్నమెంట్లోని అత్యంత పోటీతత్వంతో కూడిన వేలం విభాగంలో, ఆమెను అలువ్వా జట్టు 38,000కు విజయవంతంగా వేలంలో దక్కించుకుంది, దీనితో ఆమె లీగ్లో రెండవ అత్యధిక ధరకు అమ్ముడైన క్రీడాకారిణిగా నిలిచింది.

ప్రిన్సిపాల్, డాక్టర్ ఎల్. కోటేశ్వర రావు, అధ్యాపకులు మరియు శారీరక విద్య విభాగానికి చెందిన వారు, రోలర్ స్కేటింగ్లో విశేషమైన విజయం సాధించినందుకు పడిగ తేజేష్ను అభినందించారు. విద్యను క్రీడలతో సమన్వయం చేసుకోగల అతని సామర్థ్యాన్ని వారు ప్రశంసించారు, అతని విజయాన్ని మొత్తం కెఎల్ హెచ్ సమాజానికి గర్వకారణమైన మైలురాయిగా మరియు తోటి విద్యార్థులకు శాశ్వత స్ఫూర్తిదాయకంగా అభివర్ణించారు.

# నేడు ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ 2025 ఫైనల్స్

ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ 2025, ప్రీమియర్ బిడబ్ల్యూఎఫ్ -మంజూరు చేసిన జూనియర్ టోర్నమెంట్ హైదరాబాద్లోని కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీకి తిరిగి వచ్చింది, నగరాన్ని ప్రపంచ బ్యాడ్మింటన్ హబ్గా మళ్లీ స్థాపిస్తూ, ప్రపంచవ్యాప్తంగా 350 మందికి పైగా వర్ధమాన తారలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆగస్టు 20, ఉదయం 11:00 గంటలకు తాత్కాలికంగా తెలంగాణ రాష్ట్ర క్రీడలు మరియు యువజన సేవల మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో ప్రారంభమయ్యింది. ఫైనల్స్ ఆగస్టు 24, ఉదయం 9:00 గంటలకు ప్రారంభమవుతాయి, తదుపరి మధ్యాహ్నం 1:00 గంటలకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుంది.

ఈ సంవత్సరం ఎడిషన్లో ఇంగ్లాండ్, ఇరాన్, ఐర్లాండ్, ఇండియా, మలేషియా, థాయిలాండ్, యుఎస్ఏ మరియు యుఎఇలకు ప్రాతినిధ్యం వహిస్తున్న యువ షట్లర్లు బహుళ సింగిల్స్ మరియు డబుల్స్ విభాగాలలో తీవ్రమైన పోటీని ప్రదర్శించనున్నారు. బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్ ఈవెంట్గా, ఇక్కడి ప్రదర్శనలు అంతర్జాతీయ జూనియర్ ర్యాంకింగ్లపై నేరుగా ప్రభావం చూపుతాయి , ఇది ఆటగాళ్లకు ప్రపంచ జూనియర్ ఛాంపియన్షిప్ మరియు ఖండ స్థాయి ఛాంపియన్షిప్ల వంటి ప్రతిష్టాత్మక టోర్నమెంట్లకు దారితీసే మార్గాన్ని అందిస్తుంది.

ఈ సందర్భంగా హిమాన్షు నివ్వర్గల్, హెడ్-సిఎస్ఆర్ & ఇఎస్ జి మాట్లాడుతూ, "కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ తన ప్రపంచ స్థాయి శిక్షణ సదుపాయాలతో ప్రసిద్ధి చెందింది, ఇవి భారతదేశం నలుమూలల నుండి యువ అథ్లెట్లను పెద్ద కలలు కనడానికి ప్రేరేపిస్తున్నాయి. చిన్న వయసులోనే ప్రతిభను పెంపొందించేందుకు పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ ఫౌండేషన్కు మేము నిరంతర మద్దతు అందిస్తున్నాము. ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ సాధారణ టోర్నమెంట్ మాత్రమే కాదు ఇది ఒక అద్భుతమైన వేదిక. బిడబ్ల్యుఎఫ్ ఆమోదం పొందిన ఈ ప్రతిష్టాత్మక ఎడిషన్, భారత జూనియర్ అథ్లెట్లు విదేశీ ప్రయాణ సవాళ్లు ఎదుర్కోకుండా అమూల్యమైన అంతర్జాతీయ అనుభవాన్ని పొందగలరు. ప్రపంచ స్థాయి సహచరులతో పోటీ పడటం, వారి నైపుణ్యాలను బెంచ్మార్క్ చేయడమే కాకుండా, ఆట వ్యూహాలను మెరుగుపరచడానికి మరియు గ్లోబల్ కాంపిటీషన్ కఠినతలను లోతుగా అర్థం చేసుకోవడానికి దోహదం చేస్తుంది."

ఎనిమిది దేశాల ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఒకే వేదికపై పోటీపడటంతో, ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ కేవలం క్రీడా పోటీ మాత్రమే కాదు, ఇది అంతర్జాతీయ స్నేహం, సాంస్కృతిక మార్పిడి మరియు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించే వేదికగా నిలుస్తుంది. ఈ టోర్నమెంట్ క్రీడ యొక్క ఏకీకృత శక్తిని ప్రతిబింబిస్తుంది.

సమ్మిళిత వృద్ధి మరియు సమాజ అభివృద్ధిని నడిపించడానికి క్రీడ యొక్క శక్తిని విస్తరించాలన్న కోటక్ మహీంద్రా బ్యాంక్ యొక్క సమగ్ర సిఎస్ఆర్ దృష్టిని ఈ చొరవ ప్రతిబింబిస్తుంది. ఇండియా జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ వంటి వేదికలకు మద్దతు ఇవ్వడం ద్వారా, కోటక్ మహీంద్రా బ్యాంక్ యువ ప్రతిభను పెంపొందించడమే కాకుండా, క్రీడలు, విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక చేరిక మరియు పర్యావరణ సుస్థిరత వంటి కీలక రంగాల్లో వ్యూహాత్మక పెట్టుబడుల ద్వారా దేశ నిర్మాణానికి తన నిబద్ధతను మరింత బలపరుస్తోంది.

ఈ ప్రయత్నాలు శాశ్వత సామాజిక ప్రభావాన్ని సృష్టించడంలోనూ, భారతదేశానికి మరింత స్థిరమైన మరియు సమానమైన భవిష్యత్తును నిర్మించడంలోనూ బ్యాంక్ యొక్క కొనసాగుతున్న మిషన్లో భాగమవుతున్నాయి.



# 'ఘాటి' లో చేసిన క్యారెక్టర్ కెరీర్‌లో ఐకానిక్ రోల్ అవుతుంది - చైతన్య రావు



క్వీన్ అనుష్క శెట్టి మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఈ చిత్రంలో చైతన్య రావు కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో యాక్టర్ చైతన్య రావు విలేకరలు సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఘాటిలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది? ఈ ప్రాజెక్టులోకి ఎలా ఎంటరయ్యారు?**

ప్రొడ్యూసర్ రాజీవ్ కాల్ చేసి క్రిష్‌ని కలవమన్నారు. క్రిష్ గారు కథ చెప్పారు. అద్భుతంగా ఉంది. తర్వాత నా క్యారెక్టర్ గురించి చెప్పారు. అసలు ఆ క్యారెక్టర్‌లో నన్ను ఎలా ఊహించుకున్నారో అర్థం కాలేదు. చాలా సీరియస్ అండ్ వైలెంట్ రోల్. లుక్ కోసం చాలా టైం పట్టింది. దాదాపు రెండు రోజులపాటు రకరకాల లుక్స్ ట్రై చేసాము. ఫైనల్‌గా ఈ లుక్‌ని ఫైనల్ చేసాము.

**ఫస్ట్ టైం విలన్‌గా చేస్తున్నారు కదా ఎలా అనిపించింది?**

ఇది రెగ్యులర్ విలన్‌లాగా ఉండదు. డైరెక్టర్ క్రిష్ ఇందులో నేను విలన్‌లాగా చూడట్లేదు. ఒక మెయిన్ క్యారెక్టర్‌లాగే చూస్తున్నాను అని చెప్పారు. ఈ సినిమాలో నాది రోల్ చాలా కీలకంగా ఉంటుంది. గుర్తుండిపోయే క్యారెక్టర్. ఇదొక ఐకానిక్ క్యారెక్టర్ అవుతుందనే నమ్మకం ఉంది. క్రిష్ చాలా ఫ్రీడమ్ ఇచ్చారు. ఇందులో నాకు ఒక మ్యానరిజం ఉంటుంది. ఒక యాక్టర్‌గా నా వైపు నుంచి కొన్ని ఆలోచనలు చెప్పాను. అలాగే క్రిష్ గారు చాలా ఇన్‌పుట్స్ ఇచ్చారు. క్యారెక్టర్ చాలా అద్భుతంగా వచ్చింది.

**ఘాట్స్‌లో షూట్ చేయడం ఎలా అనిపించింది?**

ఈ సినిమాని ఈస్ట్రన్ ఘాట్స్‌లో షూట్ చేసాము. అక్కడ షూట్ చేయడం చాలా చాలెంజింగ్. ఇందులో ఒక జలపాతం సీన్ ఉంది. ఆ సీన్ చేయడం చాలా రిస్కీ. అదో ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. అనుష్క చాలా రిస్క్‌తో ఆ సీక్వెన్స్ చేశారు. అది మీరు చూసినప్పుడు చాలా థ్రిల్ అవుతారు.

**క్రిష్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

క్రిష్‌తో వర్క్ చేయాలని అందరికీ ఉంటుంది. నాకు ఈ సినిమాతో అవకాశం రావడం చాలా ఆనందంగా ఉంది. ఆయన ప్రతి ఒక్కరి సజెషన్స్‌ని వింటారు. చాలా ఫ్రీడమ్ ఇస్తారు. ఈ క్యారెక్టర్‌కి నేను పర్ఫెక్ట్‌గా యాప్ అవుతానని ఆయన బలంగా బిలీవ్ చేశారు. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకున్నానని భావిస్తున్నాను.

# 'సుందరకాండ' బ్యూటీఫుల్ లవ్ సాంగ్



హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, పాటలు స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. మేకర్స్ ఈ సినిమా నుండి డియర్ ఐరా సాంగ్ ని రిలీజ్ చేశారు. లియాన్ జేమ్స్ డియర్ ఐరా ని బ్యూటీఫుల్ లవ్ సాంగ్ గా కంపోజ్ చేశారు. శ్రీ హర్ష ఈమని రాసిన లిరిక్స్ లీడ్ పెయిర్ ఎమోషన్ ని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. లియోన్ జేమ్స్, కీర్తన వైద్యనాథన్ వోకల్స్ సాంగ్ ని మరింత లవ్లీగా మార్చాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చాలా ఫ్రెష్ గా వుంది. ఈ సాంగ్ ఇన్స్టంట్ గా కనెక్ట్ అయి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. ఆగస్ట్ 27న ఈ సినిమా గ్రాండ్ గా రిలీజ్ కానుంది.



# 'డ్యూడ్' ఫస్ట్ సింగిల్

వరుస విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్‌సేషన్ ప్రదీప్ రంగనాథన్ ప్రస్తుతం మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'డ్యూడ్'లో నటిస్తున్నారు. కీర్తిశ్వరన్ దర్శకత్వంలో ఈ చిత్రం యువతకు నచ్చే ఎంటర్టైనర్‌గా ఉండనుంది. ప్రదీప్‌కు జోడీగా "ప్రేమలు" ఫేమ్ మమిత బైజూ కథానాయికగా నటిస్తుండగా, సీనియర్ నటుడు శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రదీప్ రంగనాథన్, మమిత బైజూకు ఫస్ట్‌లుక్ పోస్టర్స్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు. 'డ్యూడ్' ఫస్ట్ సింగిల్ బూమ్ బూమ్ ఆగస్ట్ 28న రిలీజ్ కానుంది. సాంగ్ ఎనౌన్స్ మెంట్ పోస్టర్‌లో ప్రదీప్ రంగనాథన్, మమిత బైజూ ట్రెండీ అండ్ స్టయిలీష్ లుక్ లో ఆకట్టు కున్నారు. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. యంగ్ సెన్సేషన్ సాయి అభ్యాంకర్ మ్యూ జిక్ అందిస్తుండగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్‌గా, భరత్ విక్రమన్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. దీపావళికి ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో విడుదల కానుంది.

# యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మదరాసి'

శివకార్తికేయన్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మదరాసి' యాక్షన్ ప్యాక్డ్ టీజర్, చార్ట్ టాపింగ్ ఫస్ట్ సింగిల్ సెలవికాతో మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు టీం ఎక్సయిట్మెంట్ ని నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లడానికి రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్, ఆడియో లాంచ్ ఆగస్టు 24న జరగనుందని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఆయనకు క్రూషియల్ కమ్ బ్యాక్ ప్రాజెక్ట్‌గా నిలుస్తోంది. ఇందులో శివకార్తికేయన్‌ని ఫుల్ మాస్, ఫియర్స్ లుక్‌లో చూపించనున్నారు. ట్రైలర్ పోస్టర్‌లో శివకార్తికే యన్‌తో పాటు వి ద్యూత్ జ మ్వాల్, బిజు మె నన్, విక్రాంత్ లను కూ డా ఇం టె న్స్ లుక్‌లో ప్రజెంట్ చేశారు. ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ సెలవికా, లవ్ ఫెయిల్యూర్ ఆంథమ్‌గా మారి మంచి హిట్ సాధించింది. రుక్మిణి వసంత్ ఈ సినిమాలో



హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆమె ప్రెజెన్స్ కమర్షియల్ స్పేస్‌కి కొత్తదనం తీసుకురానుంది. శ్రీలక్ష్మీ మూవీస్ నిర్మిస్తున్న ఈ సినిమాను గ్రాండ్ స్కేల్‌లో నిర్మిస్తున్నారు. ఇందులో హై ఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు ఎమోషనల్ డెప్త్ కూడా ఉండబోతోంది. సినిమాటోగ్రఫీని సుదీప్ ఎలామోన్ హ్యాండిల్ చేస్తున్నారు. రెండు రోజుల్లో ట్రైలర్, ఆడియో రిలీజ్ అవుతున్న నేపథ్యంలో 'మదరాసి'పై అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ సినిమా సెప్టెంబర్ 5న థియేట్రికల్ రిలీజ్ కానుంది.

# 'మిరాయ్' తేజ సజ్జా బర్త్ డే పోస్టర్



హనుమాన్ సంచలన విజయంతో దేశవ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న సూపర్ హీరో తేజ సజ్జా, ఇప్పుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'మిరాయ్'లో సూపర్ యోధగా అలరించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న మిరాయ్ ఈ సంవత్సరం బిగ్గెస్ట్ సినిమాటిక్ ఈవెంట్‌లలో ఒకటిగా మారనుంది. తేజ సజ్జ బర్త్‌డే సందర్భంగా మిరాయ్ మూవీ మేకర్స్ ఓ కొత్త పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో తేజ సూపర్ యోధ అవతార్‌ని అదిరిపోయేలా చూపించారు. కూలిపోతున్న వంతెన మీద చేతిలో కేవలం ఒక స్టిక్‌తో నిలబడి పోరాడుతున్న తేజ లుక్ అదిరిపోయింది. ఆ పోస్టర్ ఆయన పాత్రలో ఉన్న పట్టుదల, ధైర్యం, మిరాయిలో ఉన్న హై వోల్టేజ్ డ్రామాని రిప్రజెంట్ చేస్తుంది. మిరాయ్ మైండ్‌బ్లోయింగ్ టీజర్ నేషనల్ వైడ్‌గా సెన్సేషన్ హిట్ అయ్యింది. ఫస్ట్ సాంగ్ వైబ్ ఉంది చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ చిత్రంలో రీతికా నాయక్ హీరోయిన్‌గా, మంచు మనోజ్ విలన్‌గా, శ్రీయా శరన్, జయరాం, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నార్త్ రిలీజ్ కి బూస్ట్ ఇస్తూ బాలీవుడ్ టాప్ ఫిల్మ్‌మేకర్ కరణ్ జోహార్ ఆయన ప్రెస్టీజియస్ బ్యానర్ ధర్మ ప్రొడక్షన్స్ మిరాయ్ హిందీ థియేట్రికల్ రైట్స్‌ని సొంతం చేస్తున్నారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. గౌర హరి సంగీతం, ఆర్ట్ డైరెక్టర్‌గా శ్రీ నాగేంద్ర తంగాల, ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా సుజిత్ కుమార్ కొల్లి పని చేస్తున్నారు.

# "నేను రెడీ" లో కావ్య థాపర్



నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్ వంటి చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్న యంగ్ టాలెం టెడ్ హీరో హవీష్, సినిమా చూపిస్త మావ, నేను లోకల్, ధమాకా, మజాక వంటి సూపర్ హిట్ చిత్రాల దర్శకుడు నక్కిన త్రినాథరావు కాంబోలో రూపొందుతున్న క్రేజీ మూవీ "నేను రెడీ". ఈ చిత్రాన్ని హార్నిక్స్ ఇండియా ఎల్. ఎల్. పి బ్యానర్‌పై నిఖిల కోనేరు నిర్మిస్తున్నారు. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. బ్రిలియంట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న "నేను రెడీ" మూవీ నుంచి ఇటీవల రిలీజ్ చేసిన హీరోయిన్ కావ్య థాపర్ బర్త్ డే పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రంలో ఆమె క్యారెక్టర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది. "నేను రెడీ" మూవీ తన కెరీర్‌లో ది బెస్ట్‌గా నిలుస్తుందని ఆశిస్తోంది కావ్య థాపర్. ప్రస్తుతం "నేను రెడీ" సినిమా శరవేగంగా షూటింగ్ జరుపు కుంటోంది. ఈ మూవీకి మంచి ఔట్ పుట్ వస్తోంది. ఇటీవల రిలీజ్ చేసిన "నేను రెడీ" టైటిల్ గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వచ్చింది. ఈ నేపథ్యంలో మరింత కాన్ఫిడెంట్‌గా చిత్రీకరణ జరుపుతున్నారు మూవీ టీమ్.



# భారతదేశంలో అత్యధిక వీక్షణలతో 'మయసభ'

'మయసభ రైజ్ ఆఫ్ టైటాన్స్' ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తోంది, ఆగస్టు 1117, 2025 వారానికిగానూ ఓర్మాక్స్ మీడియా ఓ సర్వేని వెల్లడించింది. భారతదేశంలో అత్యధికంగా వీక్షించబడిన స్ట్రీమింగ్ షోల జాబితాలో 'మయసభ' 3వ స్థానంలో ఉందని ఓర్మాక్స్ ప్రకటించింది. ఇప్పటికే ఈ సిరీస్ 2.8 మిలి యన్ల వీక్షణలతో పాన్-ఇండియా వైడ్‌గా సంచలనం సృష్టిం చింది. భాషా సరిహద్దుల్ని చెరిపేస్తూ అన్ని ప్రాంతాల ప్రేక్షకుల్ని 'మయసభ' మెప్పిస్తోంది. ఇలాంటి రికార్డులని సృష్టించిన ఫస్ట్ తెలుగు సిరీస్ గా 'మయసభ' నిలిచింది. దేవా కట్టా, కిరణ్ జే కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన మయసభ సిరీస్‌లో కాకర్ల కృష్ణమ నాయుడు (ఆది పినిశెట్టి పోషించారు), ఎంఎస్ రామి రెడ్డి (చైతన్య రావు) ప్రయాణాన్ని అందరూ చూసి ఆశ్చర్యపోయారు. వారిద్దరి మధ్య ఏర్పడిన బంధం, స్నేహంతో వేసిన అడుగులు, వారి గమ్యం, లక్ష్యం, రాజకీయ చదరంగం ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. హిట్‌మెన్ ఫ్రూడోస్ ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై దేవా కట్టా తీసిన ఈ సిరీస్‌లో దివ్య దత్తా, సాయికుమార్, నాజర్, శత్రు, రవీంద్ర విజయ్, తాన్య రవిచంద్రన్ వంటి స్టార్ తారాగణం నటించింది. ఉత్కంఠభరితమైన కథాంశం, డిఫరెంట్ పాత్రలు, ఇంటెన్స్ ఎమోషనల్ డ్రామాతో మయసభ దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సిరీస్ ఇప్పుడు సోనీ ఎల్ఐవిలో ప్రత్యేకంగా ప్రసారం అవుతోంది. అందరూ మెచ్చుకుంటున్న ఈ సిరీస్‌ను మిస్ అవ్వకండి.

# ఎమోషనల్‌గా కట్టి పడేసే 'బ్యూటీ' టీజర్

మంచి యూత్ ఫుల్ లవ్ స్టోరీకి, ఫాదర్ ఎమోషన్, మిడిల్ క్లాస్ టచ్ ఇస్తే ఎలా ఉంటుందో 'బ్యూటీ' సినిమా చూపించబోతోంది. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా వానరా సెల్యూలాయిడ్, మారుతీ టీం ప్రొడక్ట్, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'బ్యూటీ'. గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్, భలే ఉన్నాడే ఫేమ్ జె.ఎస్.ఎస్. వర్ధన్ మాటలు, దర్శకత్వం వహించిన 'బ్యూటీ' చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కుమార్ బన్సాల్ నిర్మిస్తు న్నారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లేని ఆర్.వి. సుబ్రహ్మణ్యం అందించారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట ర్లు, గ్లింప్స్, పాటలు ఇలా అన్నీ కూడా అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ మూవీకి సంబంధించిన టీజర్‌ను విడుదల చేశారు. 'కన్నా మన పేరెంట్స్‌కి మన మీద ప్రపంచాన్నే కొనిచ్చేయాలన్నంత ప్రేమ ఉంటుంది' అనే డైలాగ్‌తో ఆరంభిం చిన టీజర్ ఎంతో ఆహ్లాదకరంగా అనిపించింది. 'బ్యూటీని కన్నావ్ అమ్మా నువ్వు' అంటూ హీరోయిన్ పరిచయం, 'ఆ బైక్ ఎంత ఉంటుందంటావ్?.. మన కారు సంవత్సరం ఈఎంఐ ఎంత ఉంటుందో.. ఆ బైక్ అంత ఉంటుంది' అనే డైలాగ్‌తో మిడిల్ క్లాస్ కలల్ని, కష్టాల్ని చూపించారు.



'అలేఖ్య కనిపించడం లేదండి' అనే డైలాగ్, ఆ తరువాత వచ్చిన సీన్లతో కథలోని ఇంటెన్స్, సంఘర్షణను చూపించారు. 'కూతురు అడిగింది కొనిచ్చేప్పుడు వచ్చే కిక్కు ఓ మధ్య తరగతి తండ్రికే తెలుస్తుంది.. తన కోసం కొంచెం కష్టపడాలి.. పడతాను' అంటూ టీజర్ చివర్లో వచ్చిన ఎమోషనల్ డైలాగ్ ఈ మూవీ కథ ఏంటో చెప్పేస్తుంది. ఇక ఈ ఎమోషనల్ టీజర్ ఆడియెన్స్‌ను కదిలించేలా ఉంది. ఇక ఈ టీజర్‌లో విజయ్ బుల్గానిన్ ఆర్ఆర్ అందరినీ కదిలించేలా ఉంది. శ్రీ సాయి కుమార్ దారా ఇచ్చిన విజువల్స్ ఎంతో బ్యూటీఫుల్‌గా ఉన్నాయి.

# సెప్టెంబర్ 5న "లిటిల్ హార్ట్స్"




"90%ం% మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ మౌళి తనుజ్, "అంబాజీపేట మ్యారేజి బ్యాండు" మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. "90%ం% మిడిల్ క్లాస్ బయోపిక్" ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ "లిటిల్ హార్ట్స్" మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమా సెప్టెంబర్ 12న రిలీజ్ కావావాల్సి ఉండగా..ఒక వారం ముందుగానే 5వ తేదీనే థియేటర్స్ లోకి తీసుకొస్తున్నారు. "లిటిల్ హార్ట్స్" సినిమా కొత్త రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా మూవీ టీమ్ స్పందిస్తూ ప్రేక్షకులను నవ్వించేందుకు ముందుగానే వస్తున్నాం అని తెలిపారు. ఇటీవలే రిలీజ్ చేసిన ఈ సినిమా టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. థియేటర్స్ లోనూ ఇదే ఆదరణ దక్కుతుందని "లిటిల్ హార్ట్స్" టీమ్ నమ్మకంతో ఉంది.

# 'త్రిబాణధారి బార్బరిక్' అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా ఉంటుంది -మోహన్ శ్రీవత్స

స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. ఈ సినిమాకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించారు. ఈ మూవీలో సత్య రాజ్, ఉదయభాను, వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు ప్రముఖ పాత్రలను పోషించారు. ఈ మూవీ ఆగస్ట్ 29న ఆడియెన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు ఇప్పటికే అందరిలోనూ అంచనాలు పెంచేశాయి. ఈ మేరకు దర్శకుడు మోహన్ శ్రీవత్స చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన చెప్పిన సంగతులివే..



**ఇండస్ట్రీలోకి ఎలా వచ్చారు? ఇంతకు ముందు ఏం నేర్చుకున్నారు?**

నేను సంగీతాన్ని నేర్చుకున్నా కూడా.. నాకు సినిమాలోకి రావాలని, దర్శకుడు కావాలన్నదే నా కల. ఎన్నో ఈవెంట్లలో పాటలు కూడా పాడేవాడిని. అదే నాకు ఇన్ని రోజులు తిండి పెట్టింది.

**'బార్బరిక్' కథ ఎలా ఓకే అయింది?**

నేను కథల్ని బాగా చెప్పగలను. అద్భుతంగా నెరేషన్ ఇవ్వగలను. ఈ 'బార్బరిక్' కథను నిర్మాతకు చెప్పిన వెంటనే నచ్చింది. మారుతి గారు నా కథను విని ఆశ్చర్యపోయారు. నా నెరేషన్‌తోనే ఆయన నన్ను నమ్మేశారు.

**మారుతి సపోర్ట్ ఎలా ఉండేది?**

మారుతి జానర్‌లో ఉండే సినిమా కాదిది. కానీ ఈ కథను నేను పర్‌ఫెక్ట్‌గా నెరేట్ చేశాను. ఆ తరువాత యాభై శాతం షూటింగ్ చేశాను. 'మహారాజా' స్క్రీన్ ప్లే, టెంప్లెట్‌లో ఈ మూవీ ఉంటుంది. ఆ మూవీ తరువాత మారుతి గారు మా 'బార్బరిక్'ను ఎక్కువగా నమ్మారు.

**సత్య రాజ్ పాత్ర, ఆయన సహకారం ఎలా ఉండేది?**

బార్బరికుడుత్రిబాణంతో కురుక్షేత్రంను ఆపగలరు. అలాంటి బార్బరికుడిని కృష్ణుడు ఓ వరం అడిగి యుద్ధాన్ని జరిగేలా చేస్తారు. నార్త్‌లో బార్బరికుడు ఫాలోయింగ్ చాలా ఉంటుంది. సత్య రాజ్ గారు బార్బరికుడిలా కొన్ని చోట్ల కనిపిస్తారు. మేకప్ విషయంలో ఆయనను చాలా కష్టపెట్టాను.

# సుందరకాండ ఫ్యామిలీతో కలసి ఎంజాయ్ చేసే క్లీన్ ఎంటర్‌టైనర్: డైరెక్టర్ వెంకటేష్ నిమ్మలపూడి

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి.

ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**సుందరకాండ ఐడియా ఎలా జనరేట్ అయింది?**

నాకు ఫ్యామిలీ కథలు ఇష్టం. కలిసుందాం రానా ఫేవరెట్ సినిమా. అలాంటి ఒక క్యూట్ ఫ్యామిలీ స్టోరీ చేయాలని ఉండేది. రోహిత్‌గారితో నాకు ఎనిమిదేళ్ల జర్నీ వుంది. నా ఫస్ట్ సినిమాని క్యూట్ ఫ్యామిలీ లవ్ స్టోరీగా చేద్దాం అనుకున్నాను. అప్పుడు ఈ ఆలోచన వచ్చింది. రోహిత్ గారికి చెప్పాను. కథ రాసి పంపించాను. ఆయన చదివి ఇంప్రెస్ అయ్యారు. అలా ప్రాజెక్టు మొదలైంది.

**హీరో క్యారెక్టర్ రాయడానికి ఏదైనా ఇన్స్పిరేషన్ ఉందా?**

అందరి ఇన్స్పిరేషన్ ఉంది (నవ్వుతూ). 30 దాటాక పెళ్లి కాకపోవడమే పెద్ద పంచాయతీ అనుకుంటే, ప్రత్యేకమైన క్వాలిటీలు వెతుక్కొనే పర్సన్ ఉంటే ఎలా ఉంటుంది, వాళ్ళ ఇంట్లో పరిస్థితి ఎలా ఉంటుందనేదనే ఆలోచన నుంచి వచ్చింది.

**మీరు ఇండస్ట్రీలో ఎవరి దగ్గరైనా వర్క్ చేశారా?**

పవన్ సాధినేని దగ్గర ఒక వెబ్ సిరీస్ చేశాను. సాగర్ కే చంద్ర, పల్నాటి సూర్య ప్రతాప్ దగ్గర రైటింగ్ లో చేశాను. వీర భోగ వసంతరాయులు సినిమాకి అసిస్టెంట్ డైరెక్టర్ గాపని చేశాను. అలాగే నేల టికెట్ సినిమాకి అప్రెంటిస్ గా చేశాను.

**సుందరకాండ టైటిల్ గురించి చెప్పండి? దీనికి రామాయణంతో లింక్ ఉందా?**

రామాయణంలో హనుమంతుడు సీతమ్మ వారి దగ్గరికి వెళ్లి రాముల వారిచ్చిన ఉంగరాన్ని చూపించే ఘట్టం సుందరకాండ.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044